


నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
కరీంనగర్
పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల
బుధవారం 22 జనవరి 2025 14 పేజీలు




# ఆందోళనల మధ్య ప్రారంభమైన గ్రామ సభలు

- పలుచోట్ల గందరగోళం..
- అర్హత ఉన్న జాబితాలో పేర్లు లేవంటూ ఆందోళనలు..

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా మంగళవారం నుండి ప్రభుత్వ పథకాల లబ్ధిదారులకు ఎంపిక కోసం గ్రామసభలు ప్రారంభమయ్యాయి. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన పలు సంక్షేమ పథకాలను ఈనెల 26 నుండి ప్రారంభించనుంది. ఇందుకోసం అర్హులైన లబ్ధిదారులను ఇప్పటికే సర్వే చేసి జాబితాను రెడీ చేసింది. ఎంపిక చేసిన వారి జాబితాను విడుదల చేయడానికి మంగళవారం నుండి గ్రామసభలను ప్రారంభించింది. ఈ గ్రామ సభలు ఈనెల 24 వరకు కొనసాగనున్నాయి. ఈ సభల్లో సంబంధిత వార్డు, డివిజన్, పంచాయతీ లలో ప్రజల సమక్షంలో అర్హుల జాబితాను విడుదల చేస్తున్నారు 2లో..



ఈనెల 24న కరీంనగర్‌కు

## కేంద్ర మంత్రి ఖట్టర్ రాక

- పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించనున్న ఖట్టర్
- భారీ బహిరంగ సభలో పాల్గొనున్న కేంద్ర మంత్రి
- డంప్ యార్డ్‌ను పరిశీలించనున్న ఖట్టర్
- బహిరంగ సభాస్థలిని సందర్శించిన బండి సంజయ్
- ఖట్టర్ పర్యటనను విజయవంతం చేయాలని కోరిన సంజయ్



**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

కేంద్ర పట్టణాభివృద్ధి, గృహ నిర్మాణ శాఖ మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్ ఈనెల 24న కరీంనగర్ కు రానున్నారు. కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో చేపట్టిన పలు అభివృద్ధి కార్యక్ర మాలను ప్రారంభించనున్నారు. ప్రధానంగా మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని హౌజింగ్ బోర్డు కాలనీలో చేపట్టిన 24 గంటల పాటు నిరంత రాయంగా తాగు నీటి సరఫరా కార్యక్రమాన్ని మంత్రి ప్రారం భించనున్నారు.వీటితోపాటు అంబేద్కర్ స్టేడియంలో రూ.22 కోట్లతో నిర్మించిన స్పోర్ట్స్ కాంప్లెక్స్, అనుబంధ పనులను ప్రారంభిస్తారు. అట్లాగే రూ.8.2 కోట్లతో మల్టీపర్పస్ స్కూల్ లో చేపట్టిన పార్క్ పనులను ప్రారం భిస్తారు. అనంతరం రూ.1.10 కోట్ల వ్యయంతో నిర్మించిన రాజీవ్ పార్క్ (మిగతా 2లో)



సిరిసిల్ల నేతన్నల సంక్షేమానికి

## ప్రభుత్వం కట్టుబడి ఉంది

- రవాణా,బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్
- ఇచ్చిన మాట ప్రకారం సిరిసిల్ల నేతన్నలకు ఇందిరా మహిళా శక్తి చీరల ఆర్డర్
- ఇప్పటికే పెండింగ్‌లో ఉన్న 500 కోట్ల బకాయిలు విడుదల

**సూర్య రాజన్న సిరిసిల్ల**

సిరిసిల్ల చేనేత కార్మికులకు ప్రజా పాలన ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం స్వయం సహాయక సంఘాలకు అందించే యూనిఫాం చీరల ఆర్డర్ ఇచ్చి పెద్ద ఎత్తున పని కల్పించిందని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. ఈ మేరకు మంగళవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. రాష్ట్రంలోని స్వయం సహాయక సంఘాలకు అందించే ఇందిరా మహిళా శక్తి పథకంలో భాగంగా (మిగతా 2లో)



## అనుమతి నిల్.. కార్యదర్శి మద్దతు ఫుల్..

- అటవిశాఖ అడ్డుకునే
- పంచాయతీ అధికారి గ్రీన్ సిగ్నల్ ఇచ్చే
- ఎన్ఒసిపై అనుమానాలు అనేకం

**సూర్య మల్లాపూర్**

డీటిసిపి పరిధిలోకి వచ్చే ఓ కట్టడానికి అనుమతి రాకముందే గ్రామ పంచాయతి నుండి నొ అబ్జెక్షన్ సర్టిఫికేట్ ఇచ్చిన కార్యదర్శి తీరుపై సర్వత్రా విమర్శలు (మిగతా 2లో)

# ఆందోళనల మధ్య ప్రారంభమైన గ్రామసభలు..

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

. పెద్దపెల్లి జిల్లాలో మంగళవారం ప్రారంభమైన గ్రామసభ పలుచోట్ల గందరగోళానికి దారి తీసింది.జాబితాలో పేర్లు ఉన్నవాళ్లు ఆనందం వ్యక్తం చేస్తుంటే, మిగతావారు ఆందోళనలకు దిగుతున్నారు. దీంతో పలుచోట్ల గ్రామసభలు రసభాసగా మారాయి.అర్హులైన వారికి కాకుండా మిగతా వారిని పథకాలకు లబ్ధిదారులుగా ఎంపిక చేయడం పట్ల ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పథకాలు కేవలం కొంతమందికి మాత్రమే అందజేసి చాలామంది అసలైన అర్హులను పక్కన పెట్టారని గ్రామసభలో పాల్గొన్న అధికారులతో తీవ్రవాగ్వాదానికి దిగారు.అధికారులు సర్వేను సరైన విధంగా నిర్వహించలేదని ఉండడానికి ఇల్లు లేని వారిని అనర్హులుగా ఎంపిక చేసి భవనాలు భూములు ఉన్న వారిని ఎంపిక చేయడం ఏంటని ప్రశ్నించారు. అధికారులు సమగ్రంగా సర్వే చేసిన తరువాత లబ్ధిదారులను ఎంపిక చేయాలని డిమాండ్ చేశారు. అయితే అధికారులు మాత్రం క్షేత్రస్థాయిలో సర్వే చేసిన తరువాతనే లబ్ధిదారులను ఎంపిక చేసినట్లు తెలుపుతున్నారు. అర్హత ఉన్న జాబితాలో పేర్లు లేకపోతే నిరాశ చెందవద్దని మరోసారి దరఖాస్తు చేసుకోవాలని దరఖాస్తులను ఎప్పుడైనా స్వీకరిస్తామని అధికారులు గ్రామ సభలో పాల్గొన్న వారికి సూచించారు.పెద్దపెల్లి నియోజకవర్గంలో నిర్వహించిన గ్రామసభలలో ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు పాల్గొన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు అందేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అర్హత ఉన్న జాబితాలో పేర్లు రానివారు ఎలాంటి ఆందోళనలకు గురికావద్దని మరలా దరఖాస్తు చేసుకుంటే ఆ దరఖాస్తులపై సమగ్ర విచారణ జరిపి అర్హులను ఎంపిక చేయడం జరుగుతుందని తెలిపారు. ఇప్పుడు ప్రకటించిన జాబితాలో అభ్యంతరాలు ఉంటే తెలియజేయాలని అన్నారు.

# పథకాల అమలుపై అపోహాలొద్దు

## - అర్హులకే లబ్ధి చేకూరుస్తాం - ఎంపిక కాని అర్హుల అర్జీలు స్వీకరణ

**సూర్య - మానకొండూర్ :**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న నాలుగు కొత్త పథకాలపై ఎలాంటి సందేహాలు వద్దని, అర్హులకే పథకాల ద్వారా లబ్ధిచేకూరుస్తామని డి.ఆర్.డి.ఓ మండల ప్రత్యేక అధికారి శ్రీధర్ స్పష్టం చేశారు. మంగళ వారం మానకొండూరు మండలం అన్నారం గ్రామంలో ఇందిరమ్మ ఇళ్లు, రైతుభరోసా, కొత్త రేషన్‌కార్డుల పంపిణీ, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాల కోసం లబ్ధిదారు లను గుర్తించేందుకు నిర్వహించిన గ్రామసభకు ఆయన హాజరయ్యారు.కాగా ప్రజా పాలన గ్రామసభలో ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇంద్రమ్మ ఇండ్లపై నిరుపేద రైతులు, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు అధికారులు నిలదీశారు. జాబితాలో కొందరు పేర్లు రాలేదని, ముందుగా పూర్తిగా ఇల్లు లేని లబ్ధిదారులకు ఇల్లు మంజూరు చేస్తామని చెప్పి ఇప్పుడు రేకుల షెడ్డు,



గుణ పెంకల ఇండ్లు ఉన్నవారి పేర్లు ముందుగా ఇవ్వడం ఏమిటని ప్రజలు ప్రశ్నించారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టబోతున్న రేషన్ కార్డులు, ఇంద్రమ్మ ఇండ్లు, రైతు భరోసా,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాల పైన ప్రజల నుంచి అభ్యంతరాలను దరఖాస్తుల ద్వారా స్వీకరించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన మాటకు కట్టుబడి ఆరు గ్యారంటీ పథకాలను పూర్తిస్థాయిలో అమలు చేసేందుకు సమాయత్త మైందన్నారు.గ్రామసభల్లో వెల్లడించే జాబితాల్లో పేర్లు లేని అర్హులైన నిరుపేదలకు మళ్లీ దరఖాస్తు చేసుకునే అవకాశాన్ని ప్రభుత్వం కల్పించిందన్నారు. వారి అర్జీలను పున:పరిశీలించి తగు న్యాయం చేస్తామన్నారు. ఈ పథకంపై పేదలు పెట్టుకున్న ఆశలు వమ్ము చేయమన్నారు. అర్హులైన నిరుపేదలకు తప్పకుండా లబ్ధి చేకూరుస్తామని తెలిపారు.మండల పరిషత్ కార్యాలయంలో ప్రజా పాలన సేవా కేంద్రాన్ని ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. దరఖాస్తు దారులు నేరుగా మండల పరిషత్ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవచ్చని సూచించారు.ఈ కార్యక్రమంలో ఎం.పీ. ఓ.కిరణ్ కుమార్, ఆర్.ఐ. పాహిమోద్దీన్, ఏ.ఈ.ఓ. శ్రీనివాస్, ఈజీఎస్ టెక్నికల్ ఆఫీసర్ శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి మహితాబ్ తదితరులు పాల్గొన్నారు..

# వేగురుపల్లిలో రసభసగా గ్రామసభ

## - అధికారులతో వాగ్వాదానికి దిగిన ప్రజలు
## - తిరిగి మరోసారి సర్వే చేస్తామన్న అధికారులు
## - సద్దుమణిగిన ఉద్రిక్తత

**సూర్య - మానకొండూర్ :**

మానకొండూర్ మండలం వేగురుపల్లిలో నిర్వహించిన గ్రామ సభ తీవ్ర ఉద్రిక్తతకు దారితీసింది. అర్హులైన వారికి కాకుండా ఇష్టానుసారంగా ఇతరుల పేర్లు రాసినట్లు గ్రామస్తులు అధికారులతో వాగ్వాదానికి దిగారు. పేదలకు ఇవ్వకుండా భూములు ఉన్న వారికి పథకాలు ఎలా వరిస్తాయంటు ఆందోళన చేపట్టారు. గ్రామంలో మరోక సారి సర్వే చేసి కొత్త లిస్ట్ వచ్చేలా చేయాలని డిమాండ్ చేశారు. గ్రామానికి చెందిన లీడర్ల చెప్పినట్లుగా అధికారులు లిస్ట్ ను తయారు చేసినట్లు గ్రామస్థులు ఆగ్రహం వ్యక్తం చేశారు.దీంతో లిస్ట్ ను క్యాన్సల్ చేసి గ్రామంలో మరొక సారి సర్వే చేపడతామని అధికారులు చెప్పడం తో గొడవ సద్దుమణిగింది.



# సొసైటీ ఏర్పాటు కోసం తుంగూరు గ్రామ రైతుల వినతి

**సూర్య బీర్పూర్**



జగిత్యాల జిల్లా బీర్పూర్ మండలం లో తుంగూరు గ్రామాన్ని ప్రత్యేక సొసైటీగా ఏర్పాటు చేయాలని తుంగూరు గ్రామ రైతులంతా గ్రామ సభలో ఏకగ్రీవంగా తీర్మానం చేసుకొని స్పెషల్ ఆఫీసర్ దేవప్రసాద్ కి వినతిపత్రం అందించారు. మండలంలో ఇప్పటికే రెండు సొసైటీలు ఉండగా గతంలో తుంగూరు గ్రామం కూడా సొసైటీ గా ఉండేది తర్వాత రోజులలో మండలంలో కొల్వాయి, బీర్పూర్ లలో రెండు సొసైటీలు మాత్రమే ఏర్పాటు అయినాయి. జనాభా పెరుగుదలతో మండలంలోని మేజర్ గ్రామపంచ యతీ గా తుంగూరు గ్రామం ఉండగా అత్యధిక జనాభా కలిగి ఉన్న గ్రామం ఇప్పుడు రైతులంతా తమ దగ్గరలో ఉందా? మరో నాలుగు గ్రామాలను కలిపి ప్రత్యేక సొసైటీ ఏర్పాటు చేస్తే రైతులందరికీ గొప్ప మేలు చేసిన వారవుతారని ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం రైతులకు అన్ని రకాలుగా సౌకర్యంగా ఉంటుందని తుంగూరు గ్రామ రైతులు తెలుపుతున్నారు. ప్రభుత్వం జగిత్యాల జిల్లాలో నూతనంగా 10 సొసైటీల ఏర్పాటుకు ప్రతిపాదనలు ఇచ్చినరని ప్రతిపాదించిన ప్రకారం తుంగూరు గ్రామంలో చుట్టూ ఉన్న గ్రామాలను కలుపుకొని ప్రత్యేక సొసైటీగా ఏర్పటు చేయాలని మండల స్పెషల్ ఆఫీసర్ ద్వారా తమ గ్రామానికి ప్రతిపాదించిన సొసైటీని కచ్చితంగా ఏర్పాటు చేసేందుకు కలెక్టర్, ఎమ్మెల్యే , ఎమ్మెల్సీ దృష్టికి తీసుకెళ్లి సొసైటీ ఏర్పడకు ఖచ్చితమైన చర్యలు తీసుకొని కచ్చితంగా ఏర్పాటు చేయాలని గ్రామ రైతులు విజ్ఞప్తి చేశారు. తుంగూరు చుట్టూ ప్రక్క గ్రామాల రైతులు ఎన్నో రోజులుగా ఎదురు చూస్తున్న కళ సొసైటీ ఏర్పాటు అని అటువంటి సొసైటీ ఏర్పాటుకు ఇప్పుడు అవకాశం వచ్చిందని కచ్చితంగా తుంగూరులో సొసైటీ ఏర్పాటు చేయాల్సిందేనని రైతులు తెలుపుతున్నారు. సొసైటీ ఏర్పాటుకు సంబంధించి వినతిపత్రం అందించిన వారిలో తుంగూరు గ్రామ రైతులు మాజీ సర్పంచులు మాజీ ఎంపీటీసీలు, సొసైటీ డైరెక్టర్ లు తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 24న కరీంనగర్ కు కేంద్ర మంత్రి ఖట్టర్ రాక

(మొదటి పేజి తరువాయి)

అభివృద్ధి పనుల ప్రారంభిస్తారు. అట్లాగే నగరంలోని ఆంబోతు వీర్యం కేంద్రం వద్ద పద్మా నగర్ లో రూ.14 కోట్లతో నిర్మించిన 'ఇంటిగ్రేటెడ్ మార్కెట్' భవనాన్ని ప్రారంభిస్తారు. దీంతోపాటు రూ.10.2 కోట్లతో నిర్మించిన స్మార్ట్ క్లాస్ రూమ్ ల ను ప్రారంభిస్తారు. సుభాష్ నగర్ పాఠశాలలో రూ.10.2 కోట్లతో నిర్మించిన స్మార్ట్ డిజిటల్ క్లాస్ ను ప్రారంభిస్తారు .అనంతరం కరీంనగర్ బైపాస్ రోడ్డు వద్దనున్న డంప్ యార్డ్ ను సందరిృస్తారు. డంప్ యార్డ్ వల్ల ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకుంటారు. అక్కడి నుండి నేరుగా హౌజింగ్ బోర్డు కాలనీ విచ్చేసి బహిరంగ సభలో పాల్గొంటారు. కేంద్ర మంత్రి ఖట్టర్ రాకను పురస్కరించుకుని స్థానిక ఎంపీ, కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్, కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ సునీల్ రావు, కమిషనర్ చాహత్ బాజ్ పేయి అంబేద్కర్ స్టేడియం వద్ద నిర్మించిన స్పోర్ట్స్ కాంప్లెక్స్, మార్వాడీ గవర్నమెంట్ స్కూల్, హౌజింగ్ బోర్డులో నిర్వహించబోయే బహిరంగ సభా స్థలి, డంప్ యార్డ్ ప్రాంతాలను సందర్శించారు. అభివృద్ధి పనులను పరిశీలించారు. అట్లాగే హౌజింగ్ బోర్డు కాలనీలో ఏర్పాటు చేయనున్న బహిరంగ సభాస్థలి ప్రాంగణాన్ని సందర్శించారు. కేంద్ర మంత్రి ఖట్టర్ తొలిసారి కరీంనగర్ వస్తున్న నేపథ్యంలో ఆయన పర్యటనను విజయవంతం చేయాలని ఈ సందర్భంగా బండి సంజయ్ కోరారు.

# అనుమతి నిల్ .కార్యదర్శి మద్దతు ఫుల్

(మొదటి పేజి తరువాయి)

వెలువెత్తుతున్నాయి. మండల కేంద్ర శివారు లో చేపట్టిన ఓ నిర్మాణానికి డిటిసిపి అనుమతిని గుర్తించకముందే మల్లాపూర్ కార్యదర్శి నిర్మాణ పనులకు విద్యుత్ మీటర్ కల్పించుటకు ఎలాంటి అభ్యంతరం లేదని ధ్రువీకరణ పత్రాన్ని జారీ చేశారు. విడ్డూరం ఏంటంటే ఆ నిర్మాణంలో అటవీ భూమి కలిసిందన్న కారణంతో అటవీ శాఖ అధికారులు నిర్మాణాన్ని అడ్డుకోగా.. గ్రామ పంచాయతీ కార్యదర్శి నిర్మాణ భూ స్థలం సర్వే నంబర్ తో నో అబ్జెక్షన్ సర్టిఫికేట్ ఇవ్వడంతో పంచాయతి రాజ్ నియమనిబంధనలను యెద్దేవా చేసినట్లైంది. అయితే డీటిసిపి పర్మిషన్ వుందా లేదా అని పరిశీలించకుండానే ఎన్ వోసి ఇచ్చారా..? అన్నీ తెలిసి అమ్యామ్యాలతో కల్పించారా అనేది ప్రశ్నార్థకంగా మారింది. ఏదిఏమైనా మండల కేంద్రంలో ఈ తంతు చర్చనీయాంశంగా మారింది.

# సిరిసిల్ల నేతన్నల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది

(మొదటి పేజి తరువాయి)

అందరికీ ఒకే రంగు గల ఒక్కో చీరను అందజేసేందుకు 4.24 కోట్ల మీటర్ల చీరల ఆర్డర్స్ సిరిసిల్ల నేత కార్మికులకు అందజేసినట్లు పేర్కొన్నారు. ఏప్రిల్ 30 వ తేది లోపు ఈ చీరలు సిద్ధం కానున్నాయని ఆకాంక్షించారు. ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం సిరిసిల్లకి 50 కోట్లతో యార్న్ బ్యాంక్ ఏర్పాటు చేసిన విషయం ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. స్కూల్ పిల్లల యూనిఫాం కోసం మరమగ్గాల సంఘాలకు 65.67 లక్షల మీటర్ల ఆర్డర్ ఇచ్చామని గుర్తు చేశారు. ఇప్పటికే పెండింగ్ లో ఉన్న వివిధ శాఖలకు సంబంధించి 500 కోట్ల బకాయిలు విడుదల చేశామని తమ ప్రభుత్వం చేనేత కార్మికుల సంక్షేమానికి కట్టుబడి ఉందని వెల్లడించారు. గత ప్రభుత్వం చేనేత కార్మికుల సమస్యలను విస్మరించిందని బకాయిలు కూడా చెల్లించకుండా చేనేత కార్మికులను ఇబ్బందులకు గురి చేసిందని ఆరోపించారు.

# తాటిపల్లి గురుకుల బాలికల కళాశాలలో వ్యాస రచన పోటీలు

**సూర్య మల్యాల..**



మల్యాల మండలం తాటిపల్లి రెసిడెన్షియల్ కళాశాలలో మంగళవారం నెహ్రూ యువ కేంద్రం ఆధ్వర్యంలోజాతీయ యువజన వార్షికోత్సవాల్లో భాగంగా విద్యార్థులకు స్వామి వివేకానంద జీవిత చరిత్ర స్వామి వివేకానంద సూక్తులు వారి యొక్క గొప్పతనంపై వ్యాస రచన పోటీలు ఎకోలేషన్ పెయింటింగ్ కాంపిటేషన్ నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డిస్టిక్ చైల్డ్ మ్యారేజ్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ భూమేష్ హాజరయ్యారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వివేకానంద స్వామి గురించి వివరించారు అనంతరం వ్యాసరచన పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారుఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ మానస ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ భూమేష్ మారం గణేష్ టీమ్ మెంబర్ లహరి ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.



నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

రాజన్నసిరిసిల్ల

బుధవారం 22 జనవరి 2025




# నిస్సహాయులకు ప్రభుత్వ సహకారం

### - ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

**సూర్య, వేములవాడ**

నిస్సహాయులకు సహాయం అందించడమే ప్రభుత్వ లక్ష్యం అని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. మంగళవారం వేములవాడ పట్టణం లోని 22 వార్డుల్లో ప్రజా పాలన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వంలో ఏర్పడిన నాటి నుండి ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగ అమలు చేసుకుంటూ ముందుకు పోతున్నామని తెలిపారు. ఇప్పటికే ఆడ తల్లులకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, ఆరోగ్యశ్రీ పరిమితి 10 లక్షలకు పెంచడం జరిగిందని,200 వరకు ఉచిత విద్యుత్ అందజేయడం జరుగుతుందన్నారు. గత పది సంవత్సరాలుగా ప్రజలు ఎదురు చూస్తున్న రేషన్ కార్డులు మంజూరు చేయడం జరుగుతుందన్నారు. ప్రజా పాలనలో మీరూ ఇచ్చిన దరఖాస్తులను పరిశీలించి లబ్ధిదారులను ఎంపిక చేయడం జరుగుతుందన్నారు.గ్రామ, వార్డు సభల్లో నూతనంగా కూడా దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. లబ్ధిదారులను ఎంపిక చేసి ఈ నెల 26వ తేదీన పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. గతంలో లాగా నాలుగు గోడల మధ్య ఉండే ఎంపిక ప్రక్రియ కాదు ప్రజల మధ్య



చర్చించి నిజమైన అర్హులను ఎంపిక చేయడం జరుగుతుందన్నారు. వేములవాడ పట్టణంలోని మురుగునీరు గుడి చెరువు, మూల వాగులో కలవకుండా 9 కోట్లతో ప్రత్యేక ప్రణాళికను రూపొందిస్తున్నామని తెలిపారు. ఈ నెల 26 నుండీ రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇల్లు, రైతు భరోసా ఇవ్వడం జరుగుతుందని అన్నారు. రేషన్ కార్డుల్లో పేరు లేని వారు ఈ నెల 21 నుండీ 24 వరకు గ్రామ సభలో తమ తమ పేర్లు నమోదు చేసుకోవాలన్నారు. మన ప్రాంతంలో అదనంగా మరో 4696 ఇళ్లను మంజూరి చేయడం జరిగిందని పేర్కొన్నారు. రైతు భరోసా కింద ఏడాదికి ప్రతి ఎకరాకు 12 వేల ఆర్థిక సహాయం అందించడం జరుగుతుందని అన్నారు. వ్యవసాయ యోగ్యమైన ప్రతి ఎకరాకు రైతు భరోసా అందుతుందని స్పష్టం చేశారు.భూమి లేని వ్యవసాయ కూలీల కుటుంబాలకు ఏడాదికి 12,000 రూపాయలకు రెండు విడతలుగా అందించేందుకు ప్రభుత్వం ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాన్ని ప్రారంభించిందన్నారు. జనవరి 16 నుంచి జనవరి 20 వరకు క్షేత్రస్థాయి పరిశీలన చేసి జనవరి 21 నుంచి జనవరి 24 వరకు గ్రామసభలు నిర్వహించి ప్రభుత్వం చేపడుతున్న 4 కార్యక్రమాలను జనవరి 26 నుంచి అమలు చేయడం జరుగుతుందన్నారు. ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ బింగి శ్రీనివాస్, మార్కెట్ కమిటీ చైర్మన్ రొండి రాజు,కౌన్సిలర్ ఇప్పపుల అజయ్, ఎమ్మార్వో మహేష్, పట్టణ అధ్యక్షుడు చంద్రగిరి శ్రీనివాస్ గౌడ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, స్థానిక నాయకులు,అధికారులు పాల్గొన్నారు.



## నేడు మంత్రుల పర్యటన

**సూర్య, రుద్రంగి**



రుద్రంగి మండల కేంద్రంలో నేడు రాష్ట్ర భారీ నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి,బీసీ సంక్షేమ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పర్యటన సందర్భంగా ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ గ్రామసభ ప్రాంగణం, హెలిప్యాడ్, కలికోట సూరమ్మ రిజర్వాయర్ ను మంగళవారం జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, అదనపు ఎస్పీ శేషాద్రి రెడ్డి, అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న నూతన రేషన్ కార్డుల మంజూరు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు లబ్ధిదారుల ఎంపిక కోసం రాష్ట్ర ప్రభుత్వం ఈనెల 21 నుండి 24 వరకు ఆయా గ్రామాల్లో గ్రామ సభలు,పట్టణాల్లో వార్డు సభలు నిర్వహిస్తుందని ఇందులో భాగంగా నేడు రుద్రంగిలో నిర్వహించే గ్రామ సభకు తెలంగాణ రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల మంత్రివర్యులు, కరీంనగర్ ఇంచార్జ్ మంత్రివర్యులు ఉత్తం కుమార్ రెడ్డి, బీసీ సంక్షేమ శాఖ రవాణా శాఖ మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ పాల్గొనున్నారన్నారు. అనంతరం జగిత్యాల జిల్లా కథలాపూర్ మండలం కలిగోట సూరమ్మ రిజర్వాయర్ను సందర్శించిన ఉన్నారని దీనికి ఉమ్మడి జిల్లాలోని ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు వివిధ కార్పోరేషన్ల చైర్మన్లు, మార్కెట్ కమిటీ చైర్మన్ లు, అన్ని వర్గాల ప్రజలు, రైతు సోదరులు, మహిళా సోదరీమణులు,యువతి యువకులు,ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు,వివిధ హోదాల్లో ఉన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు,పెద్ద ఎత్తున పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

## అర్హులైన వారందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతాయి

### - ఎంపీడీవో జయశీల

**సూర్య, బోయినపల్లి**



మండలంలోని దేశాయిపల్లి,కొత్తపేట, రత్నంపేట,రామన్నపేట, గుండనపల్లి, మర్లపేటలో ఇందిరమ్మ గ్రామసభలు నిర్వహించారు. ఈరోజు నుండి నాలుగు రోజులపాటు మండలంలోని 23 గ్రామాల్లో ఇందిరమ్మ ఇల్లు రైతు భరోసా వ్యవసాయ కూలీలు ఉపాధి హామీ కార్డు కలిగిన వారు భూమిలేని వ్యవసాయ కూలీల భరోసా పథకం లబ్ధిదారుల ఎంపిక కోసం జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు గ్రామ సభలు నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో జయశీల తెలిపారు. మండలంలో నలుగురు స్పెషల్ ఆఫీసర్లను నియమించినట్లు అందులో తాసిల్దార్, ఎంపీడీవో, మండల పంచాయతీ అధికారి, వ్యవసాయ అధికారి ఉండగా పలువురు అధికారులు,ప్రజాప్రతినిధులు గ్రామాల్లో గ్రామ సభలో పాల్గొన్నారు. నాలుగు పథకాల లబ్ధిదారుల పేర్లను సభలో చదివి వినిపించగా పేర్లు రాని లబిదారులు గ్రామపంచాయతీ లో మళ్ళీ దరఖాస్తులు చేసుకున్నారు. ఈ సందర్భంగా ఎంపీడీవో జయశీల మాట్లాడుతూ ప్రభుత్వం ఈ నెల 26 న నూతనంగా అమలు చేయబోతున్న 4 సంక్షేమ పథకాల పై అర్హులైన లబ్ధిదారులను పారదర్శకంగా ఎంపిక చేయడం జరిగిందన్నారు. రేషన్ కార్డు, ఇందిరమ్మ ఇల్లు, రాని లబ్ధిదారులు మళ్లీ గ్రామపంచాయతీలో అప్లై చేసుకోవాలన్నారు. యోగ్యంకాని భూమిలకు రైతు భరోసా అందించడం లేదన్నారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా మార్గదర్శకల ప్రకారం లబ్ధిదారులను ఎంపిక చేసి గ్రామాల్లో లిస్టు విడుదల చేశామన్నారు. నాలుగు పథకాలపై జాబితాలో పేర్లు లేని అర్హులైన లబ్ధిదారులు గ్రామపంచాయతీలో మళ్లీ దరఖాస్తు చేసుకోవాలని వారు సూచించారు.

## ఎస్ఎఫ్ఐ 4వ మహాసభల కరపత్రం ఆవిష్కరణ

**సూర్య, సిరిసిల్ల టౌన్**



రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో ఫిబ్రవరి 5,6 తేదీల లో జరిగే భారత విద్యార్థి ఫెడరేషన్ నాల్గవ మహాసభ కరపత్రాలను స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మందా అనిల్, మల్లారపు ప్రశాంత్ ల ఆధ్వర్యంలో ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలోని విద్యార్థుల సమస్యలపై నిరంతరం ఉద్యమాలు, పోరాటాలు చేస్తున్న ఏకైక సంఘం ఎస్ఎఫ్ఐ అని అన్నారు.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న విద్యా వ్యతిరేక విధానాలను ఎప్పటికప్పుడు ఎండగడుతూ విద్యార్థుల పక్షాన నిలబడుతూ వారి సమస్యల పరిష్కారంలో ముందుండి పోరాడుతుందని అన్నారు.గత బిఆర్ఎస్ ప్రభుత్వం విద్యారంగాన్ని పూర్తిగా విస్మరించిందని, ఇప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సరం గడుస్తున్న విద్యార్థుల సమస్యలు పట్టించుకునే పరిస్థితి లేదన్నారు. వెంటనే పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్, ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయాలని, ప్రభుత్వ హాస్టల్లోని సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.భవిష్యత్తులో విద్యారంగ అభివృద్ధి కొరకు నూతన కర్తవ్యాలు తీర్మానాల రూపొందించుకొని జిల్లాలో విద్యారంగ అభివృద్ధికి నాలుగవ ఎస్ఎఫ్ఐ మహాసభలు దోహదపడతాయని ఇట్టి మహాసభలను జిల్లాలోనీ విద్యార్థులు, మేధావులు, ఉపాధ్యా యులు జయప్రదం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు జాలపల్లి మనోజ్ కుమార్, కుర్ర రాకేష్, జిల్లా నాయకులు పెండేల ఆదిత్య, దినకర్, మదన్, ముబారక్, రాము, సురేష్, అజయ్, అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

## రేషన్ కార్డుల జారి, ఇందిరమ్మ ఇండ్ల కేటాయింపు నిరంతర ప్రక్రియ

### - కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

**సూర్య, తంగళ్లపల్లి**



తంగళ్ళపల్లి మండలం గండి లచ్చపేట గ్రామంలో నిర్వహించిన గ్రామ సభకు హాజరైన కలెక్టర్ సందీప్ కుమార్ ఝా.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా,రైతు భరోసా పథకాలు,రేషన్ కార్డుల జారీ అర్హుల గుర్తింపు కోసం సభలు నిర్వహిస్తున్నామని తెలిపారు. రేషన్ కార్డుల జారీ,ఇందిరమ్మ ఇండ్లు అనేది నిరంతర ప్రక్రియ అని స్పష్టం చేశారు.వివిధ కారణాలతో దరఖాస్తు చేసుకొని వారు సంబంధిత అధికారులకు అందజేయాలని సూచించారు.రేషన్ కార్డులలో కుటుంబ సభ్యుల నమోదుకు అవకాశం రాష్ట్ర ప్రభుత్వం కల్పించిందని,ఆయా పథకాలు అర్హులైన వారికి అందుతాయని,ఎంపిక పారదర్శకంగా చేపడతామని తెలిపారు.ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ,మండల ప్రత్యేక అధికారి శేషాద్రి మండల తహసిల్దార్ జయంత్ కుమార్,ఎంపీడీవో లక్ష్మీనారాయణ,ఆర్ ఐ దినేష్, పంచాయతీ కార్యదర్శి వాణి, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడి సమస్యలను పరిష్కరించాలి

**సూర్య, సిరిసిల్ల టౌన్**



అంగన్వాడి సమస్యలపై ఏఐటీయూసీ కార్మిక భవన్లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి కదారి రాములు మాట్లాడుతూ రిటైర్ ఐన అంగన్వాడీ టీచర్, ఆయాకు రిటైర్మెంట్ బెనిఫిట్ అందించాలని, ఎన్నికల మేనిఫెస్టోలో చెప్పిన విధంగా టీచర్, ఆయాకు 18 వేలు,చనిపోయిన వారికి ఆర్థిక స్తోమతతో సంబంధం లేకుండా అంతిమ ఖర్చులకు ఇవ్వాలని అన్నారు.ఆయాలకు ప్రమోషన్లను,నూతన నియామకాలను ఏర్పాటు చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు అజ్జ వేణు పాల్గొన్నారు.

## సీతారాం నాయక్ తండ గ్రామసభలో వాగ్వివాదం

**సూర్య, వీర్నపల్లి**

వీర్నపల్లి మండలం సీతారాం నాయక తండా గ్రామంలో కాంగ్రెస్ నాయకుల అధికారుల తీరుపై గ్రామసభలో ఆందోళన చేస్తున్న ప్రజలు. ఈ సందర్భంగా ప్రజలు మాట్లాడుతూ అధికారులను దరఖాస్తుల గురించి లబ్ధిదారుల ఎంపిక వరకు అన్ని తప్పులే. పేదలను పక్కన పెట్టిన కాంగ్రెస్ కార్యకర్తలకే అరవులూగా లిస్ట్. గ్రామసభలో రాష్ట్రవ్యాప్తంగా ప్రజల ఆందోళన.ఇందిరమ్మ ఇల్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా, రేషన్ కార్డు లబ్ధిదారుల ఎంపిక కోసం నిర్వహిస్తున్న గ్రామసభల్లోని గందరగోళం పొంతన లేని స్టేట్మెంట్లు ఇస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు.గందరగోలంగా మారిన గ్రామసభ, స్థానిక పోలీసులు అక్కడికి చేరుకొని గొడవను సర్దుమణిగారు.ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఆత్మీయ భరోసాపై గ్రామసభల నిర్వహణ

**సూర్య, గంభీరావుపేట**



గంభీరావుపేట మండలం లక్ష్మీపూర్, పొన్నాలపల్లి, మల్లుపల్లి, జగదాంబ తండా, రాజుపేట, కోళ్ల మద్ది గ్రామాలలో మంగళవారం ప్రజా పాలన, గ్రామసభలు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకంపై అధికారులు గ్రామ సభలు నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టబోతున్న రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరోసా, ఆత్మీయ భరోసా పథకాల పైన ప్రజల నుంచి అభ్యంతరాలు దరఖాస్తులు స్వీకరించారు. ఈ కార్యక్ర మంలో తహసిల్దార్ భూపతి, ఎంపీడీవో రాజేందర్, మార్కెట్ కమిటీ చైర్మన్ కొమిరిశెట్టి విజయ-తిరుపతి, ఎంపీటీసి రాజేశ్వర్, ఏపీవో అరుణ, ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, పలు శాఖల అధికారులు, నాయకులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## బద్దం ఎల్లారెడ్డి వర్ధంతి వేడుకలు

**సూర్య, తంగళ్లపల్లి**

తంగళ్ళపల్లి మండలం రాళ్లపేట గ్రామంలో తెలంగాణ సాయుధ పోరాట సేన కామ్రేడ్ బద్దం ఎల్లారెడ్డి 46వ వర్ధంతిని సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి గుంటి వేణు, మండల కార్యదర్శి సోమ నాగరాజు,గ్రామ శాఖ అధ్యక్షుడు సోమ ఎల్లన్న, రాజేందర్,బాల నర్సు,శంకర్, బాలమల్లు,నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.


నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
జగిత్యాల
బుధవారం 22 జనవరి 2025



# జగిత్యాల అభివృద్ధే మా ఏకైక ఎజెండా

## - ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్

**సూర్య జగిత్యాల**

పట్టణ అభివృద్ధే ఏకైక మా ఎజెండాగా తాము పనిచేస్తున్నామని ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్, మున్సిపల్ చైర్ పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్ అన్నారు.మంగళవారం జిల్లా కేంద్రంలోని 11, 12, 29, 30 వార్డుల్లో టీయూఎఫ్ఐడిసి నిధులు 85 లక్షలతో పలు అభివృద్ధి కార్య క్రమాలకు భూమి పూజ చేశారు. ఈ సంద ర్భంగా మాట్లాడుతూ జగిత్యాలను అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే తమ ప్రధాన లక్ష్యమని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం విద్య, వైద్యంపట్ల ప్రత్యేక దృష్టిసారించిందని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో నియోజకవర్గాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుతానన్నారు. జగిత్యాల పట్టణం లోని 4500 మంది పేదలకు నిర్మించిన నూకపల్లి అర్బన్ హౌజింగ్ కాలనీని త్వరలో జగిత్యాల మున్సిపాలిటీలో విలీనం చేయనున్నట్లు ఎమ్మెల్యే



పేర్కొన్నారు. మున్సిపల్ చైర్ పర్సన్ మాట్లా డుతూ పెరుగుతున్న పట్టణీకరణకు అనుగు ణంగా పట్టణాల్లో మౌలిక వసతుల కల్పనకు ఎమ్మెల్యే సంజయ్ కుమార్ కృషి చేస్తున్నార న్నారు. మున్సిపల్ పరిధిలోని 48 వార్డుల అభివృద్ధికి ప్రణాళికాబద్ధంగా నిధులు కేటాయి స్తూ ప్రగతి పథంలో ముందుకెళ్తున్నామన్నారు. అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించేందుకు ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోందని చైర్ పర్సన్ అన్నారు.పలు వార్డుల్లో ప్రజలు రేషన్ కార్డులు లిస్ట్ లో పేరు రాలేదని ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ప్రజలు మళ్లీ ఫీల్డ్ సర్వేయర్ వార్డు ఆఫీసర్ వద్ద నమోదు చేసుకోవాలని తెలి పారు. అర్హత గల ప్రతి ఒక్కరికీ రేషన్ కార్డులు అందించే ప్రయత్నం చేస్తామని ప్రజా ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్,వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్, మాజీ మున్సిపల్ చైర్మన్ గిరి నాగభూషణం, కమిషనర్ చిరంజీవి, కౌన్సిలర్ లు బాలే లత శంకర్, నక్క జీవన్, పంబాల రాము, దుర్గయ్య, నాయకులు అబ్దుల్ ఖాదర్ ముజాహిద్, దుమాల రాజకు మార్, మేకపవన్, మేనేని ప్రవీణ్ రావు, ఏ ఈ శరన్, కౌన్సిలర్లు, నాయకులు, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

# పట్టణంలో సమస్యలు పరిష్కరించాలి

## - ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ - మున్సిపల్ సమావేశంలో అధికారులకు ఆదేశం

**సూర్య మెట్‌పల్లి**

పట్టణంలోని సమస్యలను త్వరగా పరిష్కరిం చాలని మున్సిపల్ అధికా రులను కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ ఆదే శించారు. పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం లో మున్సిపల్ చైర్ పర్సన్ రణవేణి సుజాత సత్యనారాయణ అధ్యక్షత చివరి మున్సిపల్ సాధారణ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో 40 ఎజెండా అంశాలను కౌన్సిల్ ముందు ప్రవేశపెట్టగా అన్నిటికీ సభ్యులు ఆమోదం తెలిపారు. పలువురు సభ్యులు కౌన్సిల్ ముందు పలు సమస్యలను ఉంచారు. ఈ మేరకు ఎమ్మెల్యే త్వరగా ఆయా వార్డులలోని సమస్యలను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. అనంతరం పాలకవర్గం చివరి సమావేశం కావడంతో ఆత్మీయ సన్మాన కార్యక్రమాన్ని ఏర్పాటు




చేశారు.మున్సిపల్ చైర్ పర్సన్, వైస్ చైర్మన్ తో పాటు పాలకవర్గ సభ్యులను ఎమ్మెల్యే సంజయ్ సన్మానించి మెమొంటోను అందజేశారు. బిఆర్ఎస్ ప్రభుత్వం హయంలో మెట్‌పల్లి మున్సిపల్ పాలకవర్గం పట్టణాన్ని అభివృద్ధి పథం లో నడిపిందని ముఖ్యమంత్రి కెసిఆర్ హయంలో పట్టణంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేప ట్టామని తెలిపారు. సంవత్సర కాలంలో కాంగ్రెస్ అధికారంలో పట్టణ అభివృద్ధికి ఒక్క రూపాయి కూడా నిధులు ఇవ్వలేదని ఇప్పుడు పాలన కుంటుపడిందని అన్నారు. రానున్న రోజుల్లో అధికారం చేపట్టి రాష్ట్రంలోని మున్సిపాలిటీలను అభివృద్ధి చేస్తామని ఆయన తెలిపారు. పట్టణ అభివృద్ధికి సహకరించిన పాలకవర్గాన్ని ఎమ్మెల్యే అభినందించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ బోయినపల్లి చంద్రశేఖర్ రావు, కమిషనర్ మోహన్, మేనేజర్ వెంకటలక్ష్మి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



# మహిళల సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ ప్రజా పాలన లక్ష్యం

## - ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి

**సూర్య జగిత్యాల**

మహిళల సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ ప్రజా పాలన లక్ష్యం అని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి అన్నారు. మంగళవారం జగిత్యాల జిల్లా కేంద్రంలోని 19వ వార్డులో ప్రజా పాలన వార్డు సభలో పాల్గొన్నారు. అప్లికేషన్ పెట్టుకోవడానికి వచ్చిన స్థానిక ప్రజలతో మాట్లాడారు. అనంతరం అధికారులతో మాట్లాడి దరఖాస్తు చేసుకోవడానికి వచ్చిన వారికి రిసీవ్డ్ కాపీ ఇవ్వాలని సూచించా రు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి మాట్లా డుతూ గత ప్రభుత్వం 10 సంవత్సరాలలో ఒక్క రేషన్ కార్డు కూడా లబ్ధిదారులకు చేకూర్చలేదని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రజాపాలన ప్రభుత్వం అర్హులైన వారిని గుర్తించి అందరికీ రేషన్ కార్డ్ కల్పిస్తామని అన్నారు. రేషన్ కార్డ్ జాబితాలో పేరు రానివారు ఎవరు ఆందోళన చెందవద్దని



అందరూ మళ్లీ దరఖాస్తు చేసుకోవాలని అందరికీ ఈ ప్రభుత్వంలో రేషన్ కార్డ్ కల్పిస్తామని అన్నా రు. నూతన కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తదు పరి సంవత్సర కాలం నుండి మహిళల అభివృద్ధి ధ్యేయంగా తెలంగాణ రాష్ట్రంలో మహిళా సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని అన్నారు. నూతన కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు రవాణా సౌకర్యం కల్పిస్తుంది ఇలాంటి కార్యక్రమం ఏ రాష్ట్రంలో లేదు కేవలం తెలంగాణ రాష్ట్రం మాత్రమే ఉచిత రవాణా సౌకర్యం కల్పిస్తుందని అన్నారు. 500 రూపాయలకు సబ్సిడీ గ్యాస్ మహిళా సంక్షే మానికి ప్రభుత్వం సబ్సిడీ ద్వారా గ్యాస్ సిలిండర్ గృహిణిలకు ప్రభుత్వం కలిపిస్తుంది అని అన్నా రు. జాబితాలో పేరు రానివారు ఎవరు ఆందో ళన చెందవద్దని మళ్లీ అందరూ దరఖాస్తు చేసు కోవాలని అధికారులు ఇచ్చే రిసీవ్డ్ కాపీ తీసుకో వాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పిసిసి సెక్రెటరీ బండ శంకర్, కాంగ్రెస్ పార్టీ రూరల్ మండల అధ్యక్షులు జున్ను రాజేందర్, కాంగ్రెస్ పార్టీ అర్బన్ మండల అధ్యక్షులు శ్రీరాముల గంగాధర్, కౌన్సిలర్ యూత్ కాంగ్రెస్ నాయ కులుతోట నరేష్, అద్నాన్ తదితర నాయకులు పాల్గొన్నారు.

### బాధిత కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే సంజయ్

**సూర్య కోరుట్ల రూరల్**



మండలంలోని పైడిమడుగు గ్రామంలో పార్టీ కార్యకర్త తూరాగా సంజీవ్ తండ్రి మరణించడంతో వారి కుటుంబ సభ్యు లను పరామర్శించి అనంతరం కల్లూరు గ్రామంలోని సిపెల్లి రవీందర్ తల్లి మృతి చెందగా ఆ కుటుంబ సభ్యులను పరామర్శించి రెండు కుటుంబాల దైర్యం చెప్పి ఓదార్చి శ్రద్ధాంజలి ఘటిం చారు. ఈ కార్యక్రమంలో పార్టీ అధ్యక్షులు దారిసెట్టి రాజేష్, స్థానిక మాజీ సర్పంచ్ వనతడుపుల అంజయ్య, జడ్పీ వైస్ చైర్మన్ హరి చరణ్ రావు, మాజీ ఉప సర్పంచ్. రాకేష్, నరసయ్య దశరథం, ఆంజనేయులు, సంజీవ్, సంఘం వెంకట్రావు, తదితరులు పాల్గొని బాధిత కుటుంబాలకి ధైర్యం చెప్పారు.

### ప్యాక్స్ ఏర్పాటు చేయాలనీ ప్రభుత్వ విప్‌కు వినతి

**సూర్య గొల్లపల్లి**



గొల్లపెల్లి మండలంలోని మల్లన్నపేట గ్రామంలో ప్యాక్స్ సోసైటీని ఏర్పాటు చేయాలని కాంగ్రెస్ నాయకులు, గ్రామ స్తులు మంగళవారం రోజున ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌ను కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. మల్లన్న పేట గ్రామంలో సొసైటీని ఏర్పాటు చేయడం వలన చుట్టూ ప్రక్కల గ్రామలైన వెంగళాపూర్,శంకర్ రావు పేట్, ఇస్రాజ్ పల్లి, రాపల్లి, నందిపల్లి, ఇబ్ర హీంనగర్, బి.బి.రాజ్ పల్లి గ్రామాల అన్నిటికి మధ్యలో రెండు కిలోమీ టర్ల దూరం పరిధిలో ఉండడం వలన ఈ గ్రామాల రైతులకు లబ్ధి చేకూరు తుందని కావున మలన్న పేట్ గ్రామంలో నూతన సహకార సంఘం ఏర్పా టు చేయగలరని వివరించారు. ఈ కార్యక్రమంలో గొల్లపల్లి ఏఎంసీ చైర్మ న్ భీమా సంతోష్, మాజీ ఉప సర్పంచ్ బేరా కిషోర్, గ్రామస్తులు దుర్గ చంద్రయ్య,లంబ లస్మయ్య,కళ్లెం బాలింగు,లక్కం మల్ల య్య, కొడుకల గంగరాజాం, కళ్లెం రాజన్న, మద్దెల గోవర్ధన్ పాల్గొన్నారు.

### దూమాల నర్సయ్యను పరామర్శించిన గోగూరి మహిపాల్ రెడ్డి, చిలివేరి నారాయణ గౌడ్

**సూర్య కొడిమ్యాల**



జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలం లోని కోనాపూర్ గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు దూమాల నర్సయ్యను మంగళవారం పీసీసీ కార్యవర్గ సభ్యులు గోగూరి మహిపాల్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిలివేరి నారాయణ గౌడ్‌లు పరామర్శించారు.గత కొన్ని రోజుల క్రితం ప్రమాదవశాత్తు దూమా ల నర్సయ్య పడటంతో నర్సయ్య కాలు విరిగింది.

### సెల్ టవర్ నిర్మాణాన్ని నిలిపివేయాలని వినతి

**సూర్య మెట్‌పల్లి**



పట్టణంలోని హనుమాన్ నగర్‌లో ఏర్పాటు చేస్తున్న సెల్ టవర్ నిర్మా ణాన్ని నిలిపివేయాలని కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్, మెట్‌పల్లి మున్సిపల్ చైర్ పర్సన్ రణవేణి సుజాత సత్యనారాయణలకు కాలని వాసు లు ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు. సెల్ టవర్ ఏర్పాటు ద్వారా చుట్టుప్రక్కల ప్రజలకు రేడియేషన్ ప్రభావంతో వివిధ రకాల వ్యాధులు వచ్చే అవకాశం ఉన్నదని టవర్ నిర్మాణాన్ని నిలి పివేయాలని వినతి పత్రంలో కోరారు. ఇల్లెందుల శ్రీనివాస్, గుంటుక గంగాధర్, రంపెల్లి నాగభూషణం, బొమ్మకంటి గోపి, గణేష్, రవి,సురేష్, విజయ్, శ్రీరాములు గౌడ్, పరంధాం తదితరులు పాల్గొన్నారు

### మృతుల కుటుంబాలకు మాజీ జెడ్పీ చైర్ పర్సన్ పరామర్శ

**సూర్య జగిత్యాల అర్బన్**



జగిత్యాల పట్టణంలోని 7వ వార్డులో శ్రీపాద హరీష్ గుండెపోటుతో మర ణించగా వారి కుటుంబ సభ్యులను మాజీ జడ్పీ చైర్ పర్సన్ దావ వసంత సురేష్ మంగళవారం పరామర్శించారు. జగిత్యాల రూరల్ మండలం వెలు ్దర్తి గ్రామానికి చెందిన పోతుగంటి లింగయ్య గౌడ్ అనారోగ్య కారణంతో మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించడం జరిగింది. వారి వెంట మాజీ జెడ్పీ వైస్ చైర్మన్ హరి చరణ్ రావు,పట్టణ అధ్యక్షుడు గట్టు సతీష్ ప్రధాన కార్యదర్శి ఆనందరావు, రూరల్ పార్టీ అధ్యక్షుడు ఆనంద్ రావు, మాజీ సర్పంచ్ బుర్ర ప్రవీణ్ గౌడ్, మాజీ జడ్పీటీసీ శోభ,నాయ కులు వెంకటేశ్వర్ రావు, రవీందర్ రావు, లక్ష్మీరాజం, రంగు గోపాల్, ప్రతాప్ గ్రామ శాఖ అధ్యక్షుడు రామ కిషన్ నాయకులు ఉన్నారు.

# అర్హులందరికీ సంక్షేమ పథకాలు అమలు

## - జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష - ఎమ్మెల్యేతో కలిసి చర్లపల్లి పాఠశాల భవన పరిశీలన

**సూర్య జూలపల్లి**

రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశ పెట్టిన నాలుగు సంక్షేమ పథకాలు అర్హులందరికీ అందుతాయని కలెక్టర్ కోయ శ్రీహర్ష అన్నారు. మంగళవారం మండలంలోని చీమలపేట గ్రామంలో నిర్వహిస్తున్న గ్రామ సభలో పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రజలను గ్రామ సభ వివరాలను అడిగి తెలుసు కున్నారు. ఈ నెల 26న అమలు చేయనున్న నాలుగు సంక్షేమ పథకాల లబ్ధిదారుల ఎంపిక కోసం మంగళవారం నుండి24 వరకు గ్రామ సభలను నిర్వహించనున్నట్లు తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందజేయడమే ప్రభుత్వ ధ్యేయమని ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలుకు అధికారులందరూ అంకితభావంతో పనిచేయాలన్నారు. ఎక్కడ కూడా నిర్లక్ష్యానికి తావు లేకుండా అధికారులందరూ అత్యంత జాగ్రత్తగా ఈ ప్రక్రియను సజావుగా నిర్వహించాలని సంక్షేమ పథకాల అమలు నిరంతర ప్రక్రియ అన్నారు. గ్రామంలోని చర్లపల్లి ప్రాథమికోన్నత పాఠశాల భవనాన్ని ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావుతో కలిసి కల క్టర్ పరిశీలించారు. పాఠశాల భవనం ఎప్పుడు కూలుతుందోనన్న భయం గుప్పిట్లో విద్యార్థులు చదువులు సాగిస్తున్నారని నూతన భవనం నిర్మించాలని ప్రజలు కలెక్టర్‌ను కోరారు. రైతు భరోసా పథకం కింద వ్యవసాయ యోగ్యమైన పూర్తి భూమి ఎకరానికి 12 వేల రూపాయల ఆర్థిక సహాయం అందించడం జరుగుతుందని అన్నారు. గ్రామంలో రైతు రుణమాఫీ జరిగిన రైతులు, సన్న రకం పంటకు బోనస్ వచ్చిన రైతుల వివరాలను సైతం పంచాయతీ కార్యాల యంలో ప్రదర్శించడం జరిగిందని చీమలపేట గ్రామంలో ఇందిరమ్మ ఆత్మీయ భరోసా మార్గ దర్శకాల ప్రకారం వ్యవసాయ భూమి లేని 24 రైతు కుటుంబాలను గుర్తించామని, వీరికి 12 వేల రూపాయలు రెండు విడతల్లో జమ



చేయడం జరుగుతుందని, దీనికి సంబంధించి జాబితా గ్రామంలో ప్రదర్శించామని, అభ్యంత రాలు ఉన్నా, ఇంకా అర్హులు ఎవరైనా ఉంటే దరఖాస్తు చేసుకోవచ్చని పరిశీలించి అమలు చేయడం జరుగుతుందని అన్నారు. ప్రజా పాలన దరఖాస్తులు, సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే వివరాలు, మీ సేవా దరఖాస్తులను క్రోడీకరించి గ్రామంలో 66 మంది రేషన్ కార్డుల కొత్తగా అందించేందుకు జాబితా సిద్ధం చేశామని, ఈ జాబితాను ప్రజలు పరిశీలించి అభ్యంతరాలు ఉంటే తెలియజేయాలని, రేషన్ కార్డులకు అర్హులు ఇంకా ఎవరైనా ఉంటే దరఖాస్తు చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ప్రజా పాలన లో వచ్చిన ఇందిరమ్మ ఇండ్లు దరఖాస్తులు, ఇందిరమ్మ ఇండ్ల సర్వే వివరాలను పరిశీలించి గ్రామంలో ఇండ్ల స్థలం ఉన్న 151, ఇండ్ల స్థలం లేని 13 మంది అర్హులను ఎంపిక చేశామని అన్నారు. వితంతువులు, దివ్యాంగులు, అత్యంత నిరుపేదలు ప్రాధాన్యతగా జాబితా సిద్ధం చేశామని తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయ రమణారావు మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చా రని గత పాలకుల తీరుపై ఎమ్మెల్యే మండిపడ్డా రు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఆరోగ్యశ్రీ 10 లక్షల కు పెంపు, గృహ జ్యోతి, 500 రూపాయల గ్యాస్ సిలిండర్ సరఫరా వంటి 4 కొత్త కార్యక్రమా లను విజయవంతంగా అమలు చేశామని, అదేవిధంగా రెండవ సంవత్సరం ప్రారంభంలోనే మరో నాలుగు నూతన కార్యక్రమాలు అమలుకు కార్యాచరణ చేపట్టామని అన్నారు. పేదలపై భారం వేయకుండా సంక్షేమ కార్యక్రమాలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రభు త్వం అమలు చేస్తుందని అన్నారు. గతంలో వడ్ల అమ్ముకునే సమయంలో రైస్ మిల్లర్ల వద్ద కటింగ్ సమస్యలు ఉండేవని, మన ప్రభుత్వంలో ఎక్కడ కటింగ్ లేకుండా వడ్లు కొనుగోలు చేసి 48 గంటలలో రైతుల ఖాతాలో నిధులు జమ చేసామని అన్నారు. వానాకాలం పంటలో సన్న రకం ధాన్యం క్వింటాల్ కు 500 రూపాయల బోనస్ అందజేశామని అన్నారు. గతంలో పాలకులు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు అంది స్తామని మోసం చేసినప్పటికీ, మన ప్రభుత్వం ఇచ్చిన మాట మేరకు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణా నికి కార్యాచరణ ప్రారంభించిందని అన్నారు. రైతు కూలీల గురించి ఆలోచించి ప్రభుత్వం రెండు విడత లలో 12 వేల రూపాయల ఆర్థిక సహాయం అందిస్తున్నామని అన్నారు. చీమల పేట గ్రామంలో ప్రభుత్వ ఉద్యోగులు ప్రజాప్రతి నిధులకు తప్ప మిగిలిన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు అందేలా చర్యలు చేపట్టామని అన్నారు. చీమల పేట గ్రామంలో 200 పై చిలుకు రైతుల కు 2 లక్షల రుణ మాఫీ పూర్తి చేశామని అన్నా రు. ఈ సమావేశంలో జూలపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గండు సంజీవ్, ధూళికట్ట సింగిల్ విండో చైర్మన్ పుల్లూరి వేణుగోపాల్ రావు, మండల ప్రత్యేక అధికారి శంకర్, తహ సిల్దార్ స్వర్ణ, ఎంపీడీవో పద్మజ, మండల పంచా యతీ అధికారి అనిల్ రెడ్డి, ఆయా శాఖల అధి కారులు, గ్రామ ప్రజలు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# లిస్టులో రుణమాఫీ పేర్లు... బ్యాంకులో జమా కాని డబ్బులు

## - బ్యాంకు ముందు ధర్నా చేసిన రైతులు

**సూర్య, సెంటినరీ కాలనీ**



పెద్దపల్లి జిల్లా రామగిరి మండలం రత్నాపూర్ గ్రామంలోని సెంటినరీ కాలనీ కేడిసీసీ కో-ఆపరేటివ్ బ్యాంకు ముందు మంగళవారం రైతులు ధర్నా చేశారు. ప్రభుత్వం రైతులకు రుణమాఫీ చేసింది. ఈ క్రమంలో సెంటినరీ కాలనీ కేడీసీసీ బ్యాంకులో రైతులు రుణాలు తీసుకున్నారు. ఈ క్రమంలో ప్రభుత్వం రుణ మాఫీ చేసి బ్యాంకులకు డబ్బులను జమ చేశారు. సెంటినరీ కాలనీ కేడీసీసీ బ్యాంకులో మాత్రం సుమారు 54 మంది రైతులకు రుణ మాఫీ చేతికి అందలేదు. లిస్టులో రుణమాఫీ జరిగినట్లు అధికా రులు సమాచారం ఇచ్చారు. దీంతో బ్యాంకుకు వెళ్లి తిరిగి రుణం తీసుకో వాలని రైతులు బ్యాంకుకు వెళితే మీకు రుణ మాఫీ కాలేదని అధికారులు నిక్కచ్చిగా పేర్కొ న్నారు. ప్రభుత్వం 50 మంది రైతులకు రుణమాఫీ ప్రకటించి ఎనిమిది నెలలు గడుస్తున్నా తమ చేతికి రుణమాఫీ అందలేదని రైతులు నిరసన వ్యక్తం చేశారు. రైతులకు సుమారు 50 లక్షల రుణాలు అందడం లేదు. బ్యాంకుల చుట్టూ రైతులు తిరుగుతూనే ఉన్నారు కలెక్టర్ కార్యాల యంలో ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. ఉన్నతా ధికారులందరికీ ఫిర్యాదు చేశారు ఎక్కడ నుండి సరైన రీతిలో సమాచారం రావడం లేదు ఇక రైతులు తిరిగి తిరిగి వేసవిల్లిపోయారు. ఆఖరికి కేడీసీసీ బ్యాంకు ముందు నిరసనకు దిగామని రైతులు తెలిపారు. బిజెపి, బీఎస్పీ, బి.ఆర్.ఎస్. కాంగ్రెస్ నాయకులు అఖిలపక్షంగా ఏర్పడి బ్యాంక్ ముందు బైఠాయించారు. గతం లో ఇక్కడ పనిచేసిన బ్యాంకు మేనేజర్ మూలంగా తమ రుణాలు మాఫీ కాలే దని ఆరోపించారు వెంటనే అతనిపై చర్య తీసుకో వాలని రైతులు డిమాండ్ చేశారు. బ్యాంకర్లకు వ్యతిరేకంగా నినా దాలు చేశారు. రామగిరి మహిళ ఎస్.ఐ పురుషోత్తమ దివ్య, ఏ.ఎస్.ఐ ఈదునూరి స్వామి, ఎస్.బి హేడ్ కానిస్టేబుల్ కంపల్లి మల్లేష్, కానిస్టేబుల్ ఎం.రమేష్‌లు రైతు లతో మాట్లాడారు. తదనంతరం రామగిరి పోలీస్ స్టేషన్ లో రైతులు ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్ర మంలో బీజేపీ సీనియర్ నాయకులు మొలు మురి శ్రీనివాస్, బీజేపీ మండల శాఖ అధ్యక్షుడు కొండు లక్ష్మణ్, తొట్ల రాజు, బీఆర్ఎస్ నాయ కులు మారగొని కుమారస్వామి, బొంకూరి పోచం, బీ.ఎస్.పి అధ్యక్షుడు జనగామ రవికు మార్, కాంగ్రెస్ నాయకుడు జీ.కే రైతు నాయ కుడు తోట శంకర్, రైతులు పాల్గొన్నారు.

## నేడు పెద్దపల్లిలో లక్ష డప్పుల సన్నాహక సదస్సు

### - హాజరుకానున్న మందకృష్ణ

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



లక్ష డబ్బులతో హైదరాబాదులో నిర్వహించే సమావేశం కోసం బుధవారం పెద్దపల్లి పట్టణంలోని అమర్చంద్ కళ్యాణ మండపంలో ఉదయం 10 గంటలకు సన్నాహక సమావేశాన్ని ఏర్పాటు చేసినట్లు కార్యక్రమ నిర్వహణ కమిటీ రాష్ట్ర కోఆర్డినేటర్, కరీంనగర్ జిల్లా ఇన్చార్జి రామంచ భరత్ తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ హాజరుకానున్నారని మాదిగ కులస్తులు ఉపకులాల ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఈ సందర్భంగా కోరారు. కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా కో ఆర్డినేటర్ రుద్రారం రాంచందర్, నాయకులు మంథని చందు, ఆంబాల రాజేందర్, మామిడిపల్లి బాపయ్య, పెద్దపల్లి ఎమ్మార్పీఎస్ మండల ఇంచార్జీ అంబాల నరేష్, పులి పాక బానేశ్, కాదాసి చంద్రమౌళి, ఎర్రోళ్ల ఆదిత్య, శంకర్ పాల్గొన్నారు.

## ఈద్గావద్ద బోర్వెల్ పనులు ప్రారంభించిన మాజీ జెడ్పిటిసి

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రం లోని ఈద్గా వద్ద మంగళవారం కాల్వ శ్రీరాంపూర్ మాజీ జెడ్పిటిసి వంగల తిరుపతిరెడ్డి నూతన బోర్వె ల్ పనులు ప్రారంభించారు. గతం లో జెడ్పిటిసి జెడ్పిటిసి నిధుల నుండి బోరువెల్ మంజూరి చేయించడం జరిగిందన్నారు. మంగళవారం ఈద్గా వద్ద ముస్లిం సోదరుల సౌకర్యార్థం బోర్వెల్ వేయించడం జరిగిందని తిరుపతిరెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎండి గోరేమియా, మండల మాజీ కోఆప్షన్ సభ్యులు ఎండి ఇబ్రహీం, రెహమాన్, రహీం, ఫకీర్, రాజ్ మహమ్మద్, నజీర్, తాజుద్దీన్, ఖదీర్, రాజులు పాల్గొని మాజీ జెడ్పిటిసి వంగల తిరుపతిరెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

## EVS NGOS ఆధ్వర్యంలో మాస్కులు పంపిణి

**సూర్య యైటింక్లైన్ కాలనీ**



హెచ్ ఎమ్ పి వి వైరస్ వ్యాప్తి చెందు తున్న సందర్భంగా అల్లూరు గ్రామంలో EVS NGOS ఇరికి మహేష్ ఆధ్వర్యంలో పాథమిక పాఠశాలలో విద్యార్థులకు వైరస్‌పై అవగాహన కల్పించారు అలాగే పిల్లలకు చేతులు 20 సెకన్ల పాటు శుభ్రం గా సబ్బుతో చేతులు కడుకోవాలని, ముఖ్యంగా 15 సంవత్సర లోపు పిల్ల లకు ఈ వైరస్ బారిన పడుతున్నారని ఈ సందర్భంగా మహేష్ షేక్ హ్యాం డ్ వద్దు నమస్కారం ముద్దు అని పిలుపునిచ్చారు విద్యార్థులకు మాస్కల పంపిణీ చేయడం ద్వారా ఈ వైరస్ వ్యాప్తి నిరోధిచవచ్చు అని పిల్లలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పౌండేషన్ సభ్యులు మాడిపెలి సాగర్, బాదె రాజలింగం, శేఖర్, ఆరేళి ప్రశాంత్, టీచర్లు వాణీ, రవీంద్ర, శ్రీను తదితరులు పాల్గొనారు.

## ఆర్ పి ఎఫ్ జిల్లా అధ్యక్షునిగా కుమార స్వామి

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



రాయల్ పీపుల్స్ ఫ్రంట్ జిల్లా అధ్యక్షునిగా, తెలంగాణ రాష్ట్ర జేఏసీ సభ్యునిగా రేండ్ల కుమార స్వామి పటేల్ ను నియామించినట్లు ఆ సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు తిరుమలశెట్టి రెడ్డి శేఖర్ తెలిపారు. ఈమేరకు నియా మక పత్రం అందజేశారు. రామగిరి మండలం కల్వచర్ల గ్రామానికి చెందిన చెందిన రేండ్ల కుమారస్వామి పటేల్ ను దక్షిణ భారతదేశంలోని ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాలలోని బలిజ, కాపు, తెలగ, ఒంటరి రైతుల సమస్యల పరిష్కారానికి, వారి వ్యాపార అభివృద్ధికి, యువత ఉపాధి అవకాశాలకు, వారి ఐక్యతకు పనిచేస్తున్న ఆర్ పి ఎఫ్ తెలంగాణలోని మున్నూరు కాపుల అభివృద్ధికి కృషి చేయాలని ఆయనకు సూచించారు. తన నియామకానికి సహకరించిన రాయల్ పీపుల్స్ ఫ్రంట్ వ్యవస్థాపక అధ్యక్షులు తిరుమలశెట్టి రెడ్డి శేఖర్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా కుమార స్వామి మాట్లాడుతూ తెలం గాణలోని మున్నూరు కాపులను రాజకీయంగా చైతన్యపరచడానికి ఈ సంస్థ పనిచేస్తుందని, సమాజంలోని పలువురి సహకారంతో రాజకీయ సేవలో ఉన్నవారిని ప్రోత్సహిస్తున్న ఈ సంస్థ ద్వారా సంస్థ నియమ నిబంధనలకు లోబడి తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని పేర్కొన్నారు.

# స్వాతంత్ర్యం వచ్చిన నాటి నుండి అన్యాయానికి గురైన మాదిగలకు మద్దతు పలకండి

**- మాదిగలను అంటరాని వారిగా చూసేది వారే**
**- పెద్దపల్లి పార్లమెంట్ సెగ్మెంట్‌లో ఎందుకు ఫ్యాక్టరీలను నెలకొల్పలేదో వివేక్ చెప్పాలి**
**- మాజీ ఎమ్మెల్యే గోనె ప్రకాష్ రావు**

**సూర్య-గోదావరిఖని**

భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చిన నాటి నుండి ఇప్పటివరకు వెనుకబాటుకు గురైన మాదిగలకు అన్ని వర్గాల ప్రజలు మద్దతు పలకాల్సిన సమయం ఆసన్నమైందని మాజీ ఎమ్మెల్యే గోనె ప్రకాశ్ రావు పిలుపునిచ్చారు. ఈ మేరకు మంగళవారం ఇక్కడి ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాజీ ఎమ్మెల్యే కాసిపేట లింగయ్య తో కలిసి ఆయన మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ వద్దు అని చెబుతున్న వారే ఇప్పటికీ మాదిగలను అంటరాని వారిగా చూస్తుండడం బాధాకరమని, మాదిగల ఎదుగుదలను అడ్డుకోవడం గర్హనీయమని అన్నారు. తమ గ్రామంలో తన వద్ద ఉండే ఒక పాలేరు మాల సామాజిక వర్గంలోని ఒక ఉప కులానికి చెందిన వాడని, తాను మాదిగ కులస్తులతో మాట్లాడి, వారితో కలివిడిగా ఉండి ఇంటికి వచ్చిన సమయంలో ముట్టుడు అయ్యింది స్నానం చెయ్యాలి అంటూ తనకు సలహాలు ఇచ్చేవాడని గుర్తు చేశారు. ఇప్పటికీ గ్రామాల్లో మాల, మాదిగల ఇండ్లు వేరువేరుగా ఉంటాయని, వారి మధ్య బంధుత్వం ఉండదని, మాదిగలు అంటరాని వారు అనే ముద్రను వేసింది బహుశా వారే అయి ఉండవచ్చునని అభిప్రాయపడ్డారు. దేశానికి



స్వాతంత్ర్యం వచ్చిన నాటి నుంచి ఎస్సీ కులస్తులకు సంబంధించిన ఉద్యోగాల విషయంలో మాదిగలకు ఎస్సీ వర్గీకరణ జరగకముందు 18 వేల ఉద్యోగాలు వస్తే, మాలలకు 72వేల ఉద్యోగాలు వచ్చాయని, వర్గీకరణ జరిగిన కేవలం నాలుగేళ్లలో మాదిగలకు 23 వేల ఉద్యోగాలు రావడం జీర్ణించుకోలేక కొంతమంది కుట్రలు చేసి ఆ వర్గీకరణను అడ్డుకున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ గతంలో జరిగిన ఎన్నికల మేనిఫెస్టోలో ఎస్సీలకు సంబంధించిన ఏబిసిడి వర్గీకరణకు తమ కట్టుబడి ఉన్నామని సాక్షాత్తు ఆ పార్టీ అగ్ర నేతలు ప్రకటించడమే కాకుండా, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా వర్గీకరణ చేస్తామని తెలిపినట్లు చెప్పారు. కానీ ఆ పార్టీకి చెందిన ఎమ్మెల్యే గడ్డం వివేక్ మాత్రం ఎస్సీ వర్గీకరణను అడ్డుకుంటామని బహిరంగంగా ప్రకటించడం పార్టీ లైను దాటి మాట్లాడడం చూస్తుంటే వారికున్న డబ్బు అహంకారం ప్రస్ఫుటంగా కనిపిస్తుందని అన్నారు. 8 రాష్ట్రాల్లో 12 ఫ్యాక్టరీలు పెట్టిన వివేక్ వెంకటస్వామి తన కుటుంబ నియోజకవర్గమైన పెద్దపల్లి పార్లమెంట్ సెగ్మెంట్ పరిధిలో ఎందుకు ఫ్యాక్టరీలను నెలకొల్పలేకపోయారని ప్రశ్నించారు. హైదరాబాదులో కాదు దమ్ముంటే పెద్దపల్లి పార్లమెంట్ సెగ్మెంట్‌లో వివేక్ మాదిగలకు వ్యతిరేకంగా బహిరంగ సభ పెట్టి, ఎస్సీ వర్గీకరణను ఎందుకు అడ్డుకుంటున్నాడో మాదిగ బిడ్డలకు సమాధానం చెప్పాలని సవాలు విసిరారు. వివేక్, అతని సోదరుడు వినోద్ కుటుంబంలో ని పిల్లలకు దళితులతో ఎందుకు వివాహం జరిపించలేదని ప్రశ్నించారు. పెద్దపల్లి పార్లమెంట్ సెగ్మెంట్‌ను కుటుంబ సెగ్మెంట్ గా మలుచుకున్న వివేక్ వెంకటస్వామి ఇక్కడ మాలలను కూడా రాజకీయంగా ఎదగకుండా అణగద్రొక్కారని, ఆ కుటుంబం కాళ్లు మొక్కుతూ, బ్యానర్లు కట్టడానికి మాత్రమే ఎస్సీ సామాజిక వర్గాన్ని వారు వాడుకున్నారని ఆరోపించారు. ఇప్పటికైనా గడ్డం వివేక్ తాను చేసిన తప్పులను ఒప్పుకొని ఎస్సీల ఏబిసిడి వర్గీకరణకు సహకరించాలని గోనె ప్రకాశ్ రావు హితవు పలికారు.

# సీపీఎం రాష్ట్ర మహాసభల వాల్ పోస్టర్ విడుదల

**- సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు అరుణ్ కుమార్**

**సూర్య వీర్నపల్లి**

వీర్నపల్లిలో సీపీఎం రాష్ట్ర మహాసభల వాల్ పోస్టర్ను సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు అరుణ్ కుమార్ మంగళవారం నాయకులతో కలిసి విడుదల చేశారు. ఈ ఆయన మాట్లాడుతూ సిపిఎం నాలుగవ మహాసభలు సంగారెడ్డి పట్టణంలో జనవరి 25 నుంచి 28 వరకు 4 రోజుల పాటు జరుగుతాయని తెలిపారు. ఈ మహాసభలలో గత మూడు సంవత్సరాలలో ప్రజా సమస్యలపై సిపిఎం చేసిన పోరాటాలను సాధించిన విజయాలను చర్చించి రాష్ట్ర సమగ్ర అభివృద్ధి కోసం చేయవలసిన పోరాటాలకు రూపకల్పన చేస్తామన్నారు. ప్రజల మధ్య విద్వేషాలు సృష్టించే మతోన్మాత భావజాలానికి వ్యతిరేకంగా ప్రజలను ఐక్యంగా ఉంచి సంఘటితం చేసేందుకు భవిష్యత్ కార్యాచరణను రూపొందించనున్నట్లు ఆయ





న చెప్పారు. ఈ మహాసభలకు రాష్ట్ర నలుమూలల నుండి ప్రజల అధిక సంఖ్యలో హాజరు అవుతారని తెలిపారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీలను పూర్తి స్థాయిలో అమలు చేయలేదని ఏడవ గ్యారెంటీగా హామీ ఇచ్చిన స్వేచ్ఛ స్వాతంత్ర్యం ప్రజాస్వామ్యం అమలులో బాధ్యతరాహితంగా వ్యవహరిస్తున్నదని విమర్శించారు. హామీల అమలు విస్మరించి ప్రజాస్వామిక హక్కులపై నిర్బంధాలు కొనసాగిస్తే గత బిఆర్ఎస్ పార్టీకి పట్టిన గతే కాంగ్రెస్‌కు పడుతుందన్నారు. ఈ మహాసభలలో రైతులు మహిళలు కార్మికులు విద్యార్థి యువజనులు సామాజిక తరగతులు ఎదుర్కొంటున్న సమస్యలను, చర్చించి వాటి పరిష్కార మార్గాలను, ప్రత్యామ్నాయ విధానాలను ప్రజల ముందు ఉంచుతామని చెప్పారు రాష్ట్ర సమగ్రాభివృద్ధి కోసం జరిగే ఈ మహాసభలకు సిపిఎం పోలిట్ బ్యూరో సభ్యులు బృందాకారత్, బీవీ రాఘవులు,విజయ రాఘవన్‌తో పాటు పార్టీ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం 25న జరిగే బహిరంగ సభలో ప్రసంగిస్తారని చెప్పారు. రాజన్న సిరిసిల్ల జిల్లా వీర్నపల్లి మండలం నుండి కూడా ప్రజలు అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల నాయకులు గుంటుకు నరేందర్, రాజేల్లయ్య, మనోజ్,సీపీఐ నాయకులు అంజయ్య, దేవయ్య కార్మిక సంఘం నాయకులు వెంకటి, రాజేశం తదితరులు పాల్గొన్నారు.

# టీబీ వ్యాధి నిర్మూలన పై అవగాహన

**సూర్య-పెద్దపల్లి రూరల్**



మండలంలోని రాగినేడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని తురకల మద్దికుంట గ్రామంలో జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులకు టీబీ వ్యాధిపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. మంగళవారం జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా టిబి యూనిట్ సీనియర్ చికిత్స పర్యవేక్షకులు దేవ తిరుపతి పాల్గొని విద్యార్థిని విద్యార్థులకు వ్యాధి యొక్క లక్షణాలను వ్యాధి తీవ్రత ముందుగా వచ్చే లక్షణాలను వివరించారు. దగ్గు ఆకలి లేకపోవడం, రాత్రి సమయంలో వచ్చే జ్వరం, బరువు తగ్గడం, తదితర లక్షణాలు కనిపిస్తే వెంటనే సంబంధిత ప్రభుత్వ ఆసుపత్రిలోని వైద్యులను సంప్రదించాలని తెలిపారు. ఇది అంటువ్యాధి కావడం వల్ల ఒకరి నుండి మరొకరికి సోకే ప్రమాదం ఉంటుందని తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. విద్యార్థులు బలమైన పౌష్టిక ఆహారాన్ని తీసుకోవాలని తెలిపినారు. ప్రభుత్వ ఆసుపత్రిలో ఉచిత వ్యాధి నిర్ధారణ పరీక్షలు అనంతరం వ్యాధి ఉన్నట్లయితే అవసరమైన మందులను ఉచితంగా అందిస్తారని తెలిపినారు. ఈ కార్యక్రమంలో ఎం.ఎల్.హెచ్.పి.సుస్మిత, జడ్పీహెచ్ఎస్ ప్రధాన ఉపాధ్యాయులు రామ్ రెడ్డి, మరియు ఉపాధ్యా బృందం,ఆశ అరుణ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# గణతంత్ర దినోత్సవ ఘనంగా నిర్వహిద్ధం

**- ఆర్జీ-3 జీఎం నరేంద్ర సుధాకరరావు**

**సూర్య, సెంటినరీ కాలనీ**



ఆర్జీ-3 జీఎం కార్యాలయంలో మంగళవారం జీ.ఎం నరేంద్ర సుధాకర్ రావు ఆధ్వర్యంలో సమీక్ష సమావేశాన్ని జరిగింది. జనవరి 26న నిర్వహించే 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలను స్థానిక రాణి రుద్రమ దేవి క్రీడా ప్రాంగణంనందు ఘనంగా నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. మొదట జాతీయ జెండా ఆవిష్కరణ, సెక్యూరిటీ సిబ్బంది, వివిధ పాఠశాల విద్యార్థులచే గౌరవ వందనం అనంతరం ఏరియా నుంచి ఎంపికైన ఉత్తమ ఉద్యోగులకు సన్మాన కార్యక్రమం అనంతరం పాఠశాల విద్యార్థిని, విద్యార్థులచే సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్వోటు జిఎం గుంజపడుగు రఘుపతి, ఏరియా ఇంజనీర్ వై.వి.శేఖరబాబు, ఫైనాన్స్ ఏజీఎం పోకూరి శ్రీనివాసులు, ప్రాజెక్ట్ ఆఫీసర్లు జంగేటి రాజశేఖర్, చిట్టా వెంకట రమణ, ఐఈడీ డీజీఎం కాలేపు చంద్రశేఖర్, ఏరియా సేఫ్టీ ఆఫీసర్ ఏం.రామ్మోహన్, పర్సనల్ విభాగాధిపతి బి.సుదర్శనం,అధికారులు పి.రాజారెడ్డి, డి.జనార్ధన రెడ్డి, బి.వి.సత్యనారాయణ, కలవేన ఐలయ్య, కళ్యాణ్, బి.రాజేంద్రప్రసాద్, వివిధ విభాగాల అధిపతులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రామగిరిలో సజావుగా గ్రామ సభలు

**సూర్య, సెంటినరీ కాలనీ**





రామగిరి మండలంలోని పన్నూరు, రత్నాపూర్, జల్లారం, సుందిళ్ళ, బుధవారం పేట,రాజాపూర్ గ్రామ పంచాయతీలలో గ్రామ సభలు జరిగాయి. మంథని డీ.ఎల్.పి.ఓ కొమ్మెర సతీష్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. గ్రామ సభలు ప్రశాంతంగా జరిగే విధంగా పంచాయతీ కార్యదర్శులకు తగు సూచనలు చేయడం జరిగింది. నాలుగు పథకాలకు సంబంధించిన లబ్ధిదారుల వివరాలను గ్రామ సభలో చదివిన పిదప ప్రత్యేక అధికారి సంతకంతో గ్రామ సభ మినిట్స్‌లో నమోదు చేసి, వాటిని ఎటువంటి తప్పులు లేకుండా ఆన్లైన్‌లో నమోదు చేయాల్సిందిగా ఆదేశాలు జారీ చేయడం జరిగింది. గ్రామ సభలలో మండల స్పెషల్ ఆఫీసర్, డీసీఎస్ఓ రాజేందర్ పన్నూరు గ్రామ సభలో పాల్గొన్నారు. కార్యక్రమంలో ఎంపీడీఓ బద్రి శైలజా రాణి, తహసీల్దార్ బోర్కరి రామచందర్ రావు, మండల వ్యవసాయ అధికారి చిందం శ్రీకాంత్, ఎంపీఓ దేవరకొండ ఉమేష్ తదితరులు పాల్గొన్నారు.

# పథకాల ఎంపికపై గ్రామసభలు

**- కొన్నిచోట్ల ఇందిరమ్మ ఇండ్ల ఎంపికపై రస బస**

**సూర్య-పెద్దపల్లి రూరల్**



నాలుగు కొత్త పథకాల లబ్ధిదారుల ఎంపికపై మండలంలోని అప్పన్నపేట, బ్రాహ్మణపల్లి, పాలితం, కాసులపల్లి, బొంపల్లి గోపయ్యపల్లి, కొత్తపల్లి, మూలసాల, చీకురాయి, రాంపల్లి, హనుమంతుని పేట, సబ్బితం, అందుగులపల్లి గ్రామాల్లో మంగళవారం ప్రజా పాలన గ్రామ సభలు నిర్వహించారు. రైతుభరోసా, ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలకు సంబంధించిన జాబితాల్లో తమ పేర్లు లేకపోవడంతో కొన్ని చోట్ల గ్రామస్థులు ఆందోళన వ్యక్తం చేశారు. పోలీసులు కల్పించుకుని గ్రామస్థులకు సర్ధిచెప్పే ప్రయత్నం చేశారు. జాబితాల్లో పేర్లు ఉన్న వారు ఆనందం వ్యక్తం చేస్తుంటే, పేర్లు రాని వాళ్లు అధికారులపై ఫైర్ అవుతున్నారు. అర్హులను పక్కన పెడుతున్నారని ఆరోపించారు. అర్హులందరికీ పథకాలు వస్తాయని, పేర్లు రానివాళ్లు మళ్లీ దంఖాస్తు చేసుకోవాలని అధికారులు సూచించారు. ఈ గ్రామ సభల్లో ఆర్డీవో గంగయ్య, ఎంపీడీవో శ్రీనివాస్, ఎంపీఓ ఫయాజ్ అలీలు, ఏపీవో రమేష్ బాబు ఆయా గ్రామాల్లో పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో సింగిల్విండో చైర్మన్ చింతపండు సంపత్,పంచాయతీ కార్యదర్శులు, మండల విస్తరణాధికారులు,మాజీ సర్పంచులు,ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ పహారా మధ్య...ప్రజా పాలన గ్రామ సభలు

**సూర్య, సెంటినరీ కాలనీ**





కమాన్ పూర్ మండలంలోని నాగారం, సిద్ధిపల్లె, పెంచికల్ పేట్ గ్రామాల్లో మంగళవారం ఆయా గ్రామ పంచాయతీ కార్యాలయం ఆవరణలో ప్రజా పాలన గ్రామసభలను మండల స్థాయి అధికారుల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ ప్రజాపాలన గ్రామసభల నిర్వహణలో ప్రతి గ్రామంలో పోలీసుల బందోబస్తు, పహారా మధ్య నిర్వహించడం జరిగింది. మండలంలోని మూడు గ్రామాల్లో జరిగిన ప్రజా పాలన గ్రామ సభల్లో అధికారులు నాలుగు అంశాలకు సంబం ధించిన రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు సంబంధించిన దరఖాస్తుల జాబితా గ్రామ సభల్లో ప్రజలకు చదివి వినిపించడం జరిగింది. ఇందులో అర్హులైన జాబితాను వెల్లడించకపోవడంపై ఆయా గ్రామాల్లోని ప్రజలు గ్రామ సభల్లో అస హనం వ్యక్తం చేయడంతో పాటు ఆగ్రహాన్ని వెలిబుచ్చారు. అర్హులైన పేర్లు కూడా ఈ జాబితాలో లేవంటూ ఆయా గ్రామ సభల్లో ప్రజలు ప్రశ్నించారు. దరఖాస్తుల జాబితాలో కూడా అరులైన పేర్లను ఎలా చేర్చకుండా నిర్లక్ష్యంగా తొలగించారని ప్రశ్నించారు. దీనిపై అధికారుల నుంచి స్పష్ట మైన వైఖరి వెల్లడి కాకపోవడంతో ప్రజలు తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేశారు. దరఖాస్తుదారుల జాబితాలో పేర్లు లేనివారు మళ్లీ దరఖాస్తులు చేయాలని అధికారులు కోరారు. కానీ ప్రజల్లో విశ్వాసం సన్నగిల్లినట్లు ప్రజల వైఖరితో స్పష్టమైంది. ఇప్పటికైనా ప్రభుత్వం అమలు చేస్తున్న నాలుగు ప్రజా సంక్షేమ పథకాల్లో అర్హులైన వారి పేర్లు చేర్చాలని లేని యెడల తీవ్ర ఎత్తున ఆందోళన కార్యక్రమం చేపడతామని హెచ్చరించారు.

# రోడ్డు భద్రత నియమాలు పాటించాలి

**- ఎస్సై పృథ్విధర్ గౌడ్**

**సూర్య బోయినపల్లి**



రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఆదేశానుసారం రోడ్డు భద్రత వారోత్సవాల్లో భాగంగా మంగళవారం బోయినపల్లి మండలం కొదురుపాక ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులకు రోడ్డుపై వెళ్లేటప్పుడు పాటించ వలసిన నియమాల గూర్చి పాఠశాల విద్యార్థు లకు అవగాహన కల్పించిన ఎస్సై పృథ్వీధర్ గౌడ్. ఈ కార్యక్రమంలో విద్యార్థి విద్యార్థినిలు, పోలీస్ సిబ్బంది, స్కూలు యాజమాన్యం పాల్గొన్నారు.

# ట్రాఫిక్ రూల్స్‌ను ప్రతి ఒక్కరూ పాటించాలి

## - ట్రాఫిక్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ రమేష్

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



మై భారత్ - నెహ్రూ యువ కేంద్ర కరీంనగర్ ఆధ్వర్యంలో మంగళవారం కరీంనగర్ ఎన్వైకే కార్యాలయంలో కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు రోడ్డు భద్రత మాసోత్సవాలను పురస్కరించుకొని ఒకరోజు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వచ్చినటువంటి ట్రాఫిక్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ రమేష్ మాటాడుతూ ఈరోజు ప్రతి ఇంట్లో ఒక బైక్ లేదా స్కూటర్ ఉంటుందని ఈ క్రమంలో మనం టూ వీలర్స్ మీద వెళ్లినప్పుడు ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించాలని, టూవీలర్ ప్రమాదాల్లో ఎక్కువ మంది యువకులు ప్రమాదాల బారిన పడుతున్నారని, యువత ట్రాఫిక్ నిబంధనలను దృష్టిలో ఉంచుకొని స్పీడు లిమిట్, హెల్మెట్ తప్పకుండా ధరించాలని అన్నారు. అలాగే మద్యము సేవించి వాహనాలు నడపవద్దని, ట్రిబుల్ రైడింగ్ చేయవద్దని, కారులో వెళ్తే తప్పకుండా సీటు బెల్టు పెట్టుకోవాలని, అన్నారు అలాగే ఫోన్లో మాట్లాడుతూ డ్రైవింగ్ చేయరాదని ట్రాఫిక్ రూల్స్ ను ప్రతి ఒక్కరూ పాటించినట్లయితే చాలావరకు ప్రమాదాలను యువత తగ్గించవచ్చునని అన్నారు. ఈ కార్యక్రమంలో శిక్షణ పొందుతున్న 25 మంది యువకులు ఒక్కొక్కరు 25 మందికి అవగాహన కల్పించాలని అన్నారు. కార్యక్రమానికి ప్రత్యేక ఆహ్వానితులుగా వచ్చినటువంటి భూపతి రెడ్డి, డిప్యూటీ రీజనల్ మేనేజర్ ఆర్టీసీ మాట్లాడుతూ యువత ట్రాఫిక్ రూల్స్ పట్ల సరియైన అవగాహనతో వెహికల్స్ నడపాలని తద్వారా ప్రమాదాలను చాలావరకు తగ్గించవచ్చని బ్లూటూత్ పెట్టుకుని వెహికల్స్ నడపడం వల్ల సరైన ఏకాగ్రత ఉండక ఎక్కువ ప్రమాదాలు జరుగుతున్నాయని డ్రైవింగ్లో బ్లూటూత్‌లు వాడవద్దని అన్నారు. అలాగే ప్రయాణాలలో తీసుకొనవలసిన వివిధ జాగ్రత్తల గురించి ఉదాహరణలతో వివరించడం జరిగింది. ఈ శిక్షణలో పాల్గొన్న యువత మిగతా వారి మిత్రులందరికీ అవగాహన కల్పించాలని ఇది మంచి కార్యక్రమం అని అన్నారు. ఈ కార్యక్రమంలో నెహ్రూ యువ కేంద్ర జిల్లా యువజన అధికారి ఎం వెంకట్ రాంబాబు, బసవపత్రి రవీందర్ ఎన్ వై కే ప్రోగ్రామ్ అధికారి, మలహర్రావు పబ్లిక్ రిలేషన్ అధికారి ఆర్టీసీ కరీంనగర్, ఈ కార్యక్రమంలో ప్రసంగి ంచడం జరిగింది. ఈ శిక్షణలో పాల్గొన్న 25 మంది యువకుల చేత భద్రత ప్రతిజ్ఞను చేయిం చడం జరిగింది. అలాగే నెహ్రూ యువ కేంద్ర కార్యాలయం నుండి బస్టాండ్ ట్రాఫిక్ సిగ్నల్స్ వరకు ర్యాలీ నిర్వహించి వాహనాలపై హెల్మెట్ లేకుండా వెళుతున్న ప్రయాణికులను ఆపి శిక్షణ పొందిన యువకులు అవగాహన కల్పించడం జరిగింది. పాల్గొన్న 25 మంది యువకులకు అతిథుల చేత ప్రశంసా పత్రం అందజేయడం జరిగింది.

# లబ్ధిదారులు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

## - సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి

**సూర్య కొత్తపల్లి**



ప్రజా సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో పని చేస్తుందని లబ్ధిదారులు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సుడా చైర్మన్ కోమటరెడ్డి నరేందర్ రెడ్డి పిలుపునిచ్చారు. కొత్తపల్లి మండలం బద్దిపల్లిలో ఏర్పాటు చేసిన గ్రామ సభకు సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ గతంలో ప్రజా పాలనలో ఇచ్చిన దరఖాస్తులతో పాటు ఇప్పుడు జరిగే గ్రామ సభలలో ఇచ్చిన దరఖాస్తులు మరియు ఈ గ్రామ సభలలో హాజరుకు వీలుకాకపోయినా సంభందిత అధికారులకు దరఖాస్తు చేసుకున్న దరఖాస్తులు అన్నిటినీ పరిశీలించి అర్హులందరికీ పథకాలు అందేలా ఈ ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తుందని నరేందర్ రెడ్డి పేర్కొన్నారు. గత ప్రభుత్వ హాయంలో వ్యవసాయానికి పనికి రాని భూములకు రాళ్ళు రప్పలకు కూడా రైతు భందు ఇచ్చారని రైతుభరోసా ఉద్దేశ్యమే సాగుకు పెట్టుబడి అని వ్యవసాయమే చేయనప్పుడు ఎందుకు ఇవ్వాలని అన్నారు. గత ప్రభుత్వంలో భూమిలేని నిరుపేదల గురించి ఏ ఒక్క రోజు వాళ్ళు ఆలోచన చేయలేదని ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ద్వారా భూమిలేని నిరుపేదలకు కూడా పన్నెండు వేల రూపాయలు ఇచ్చి ఈ ప్రభుత్వం ఆదుకుంటుందని ఉపాధి హామీ పనులలో కనీసం ఇరవై రోజులు పని చేసి ఉంటే సరిపోతుందని నరేందర్ రెడ్డి అన్నారు. గత పది సంవత్సరాలుగా ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వకుండా ఈ ప్రాంతం నుండి పౌర సరఫరాల మంత్రిగా గంగుల కమలాకర్ ఉండి విఫలమయ్యారని అర్హత ఉన్న అందరికీ కొత్త రేషన్ కార్డులు ఇస్తామని నరేందర్ రెడ్డి పేర్కొన్నారు. కేసీఆర్ మాటల గారడీతో అల్లుడు వస్తే ఎక్కడ పడుకుంటాడు మేకలు ఎక్కడ కట్టేస్తారు అని గతంలో కాంగ్రెసోళ్ల డబ్బా ఇల్లు కట్టించారు మేము డబుల్ బెడ్రూం ఇండ్లు కట్టిస్తామని ఒట్లేయించుకొని రెండు సార్లు మోసం చేశారనీ కానీ ఈ ప్రభుత్వం మాటల ప్రభుత్వం కాదని చేతల ప్రభుత్వమని అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇండ్లు కట్టిస్తామని నరేందర్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపివో నర్సింహ రెడ్డి, గ్రామ స్పెషల్ ఆఫీసర్ అనూష, డిప్యూటీ తహశీల్దార్ సుమలత, ఆర్ఐ రజినీ కుమార్, ఏఈవో రాజేంద్ర ప్రసాద్, కార్యదర్శి కన్యాకుమారి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు స్వామి గౌడ్, మాజీ ఎంపిటిసి శ్రీనివాస్, గ్రామ శాఖ అధ్యక్షుడు శ్రీనివాస్, పర్శరాములు, శేఖర్, రవి, మాజీ సర్పంచ్ లక్ష్మయ్య అధిక సంఖ్యలో గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## కేంద్ర మంత్రి బండిని కలిసిన టీఎన్జీవో నాయకులు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



టీఎన్జీవోల సంఘం కరీంనగర్ జిల్లా నాయకులు మంగళవారం కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్‌ని మర్యాదపూర్వక కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపి టిఎన్జీవోల సంఘం 2025 డైరీని అందించారు. అదేవిధంగా స్థానిక కరీంనగర్‌లోని వివిధ కార్యాలయంలో టీఎన్జీవోల సంఘం అధ్యక్షులు దారం శ్రీనివాస్ రెడ్డి కార్యదర్శి సంగేం లక్ష్మణ్ రావు ఆధ్వర్యంలో డిపార్ట్మెంట్ యొక్క జిల్లా అధికారి ద్వారా ప్రతి ప్రాథమిక ఉద్యోగికి 2025 డైరీని అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా టిఎన్జీవోల సంఘం నాయకులు దారం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ఉద్యోగులందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపి రాబోయే రోజుల్లో టీఎన్జీవోల సంఘాన్ని మరింత బలోపేతం చేసి ఉద్యోగుల హక్కుల సాధనలో ముందుండి పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిఎన్జీవోల జిల్లా సంఘం అధ్యక్షులు దారం శ్రీనివాస్ రెడ్డి, కార్యదర్శి సంఘం లక్ష్మణరావు రెవెన్యూ డివిషనల్ అధికారి కె మహేశ్వర్, కలెక్టరేట్ ఏవో గడ్డం సుధాకర్, జిల్లా విద్యాశాఖ అధికారి జనార్ధన్ రావు, డిఆర్వో పవన్ కుమార్, కేంద్ర సంఘం ఉపాధ్యక్షులు నాగుల నరసింహ స్వామి, జిల్లా కోశాధికారి కిరణ్ కుమార్ రెడ్డి, టౌన్ అధ్యక్షులు మారుపాక రాజేష్ భరద్వాజ్, 4వ తరగతి ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు కోట రామస్వామి, కార్యదర్శి శంకర్, జిల్లా నాయకులు సబిత, మల్కా రాజేశ్వరరావు, విజయ్ కుమార్, మన్మీత్ సింగ్, కరుణాకర్, అజేయ్, మహేష్, బోనాల రవి, సత్యం తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాపాలన గ్రామసభలు

**సూర్య గంగాధర**






గంగాధర మండలంలోని గ్రామాలలో ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా ఎంపీడీఓ జనార్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రత్యేక అధికారులతో కలిసి మంగళవారం గ్రామ చరపల్లి (ఆర్), గంగాధర, కొండయ్య మధురానగర్ నరసింహులపల్లి, బూరుగుపల్లి, లింగంపల్లి గ్రామాలలో గ్రామ సభలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డు, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు వివరాలు చదివి వినిపించి, చర్చించి వివరాలు నమోదు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామాల ప్రత్యేక అధికారులు, పంచాయతీ సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు పంపిణీ

**సూర్య, వీణవంక**



వీణవంక మండలం బొంతుపల్లి గ్రామానికి చెందిన కీ.శే. జున్నూతుల కౌసల్య స్మారకార్థం వారి 4 వర్ధంతిని పురస్కరించుకొని వారి భర్త జున్నూతుల నారాయణ రెడ్డి, వారి కుమారుడు జున్నూతుల రాఘవరెడ్డి(పిఎంసిఎస్ఓ) ప్రధానమంత్రి ముఖ్య భద్రత అధికారి, ఘన్ముకుల మోడల్ స్కూల్, హైస్కూల్‌లోని పదవ తరగతి చదువుతున్న 100 మంది విద్యార్థిని, విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు, పెన్నులు అమ్మ ఫౌండేషన్ మల్లారెడ్డిపల్లి వారి ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జున్నూతుల నారాయణ రెడ్డి, మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ మోహిజ్ బేగ్, ఉపాధ్యాయులు కిషన్ దాస్, బాలయ్య, అరుణ, కిరణ్, హైస్కూల్ ఉపాధ్యాయులు శ్రీకాంత్, తిరుపతి, విజేందర్ రాజ్, చంద్రశేఖర్, అమ్మ ఫౌండేషన్ మల్లారెడ్డిపల్లి వ్యవస్థాపక అధ్యక్షులు గోనెల సమ్మన్న ముదిరాజ్, ప్రధాన కార్యదర్శి ముద్ధసాని శ్రీనివాస్, సభ్యులు బండారి అనిల్, విద్యార్థులు పాల్గొన్నారు.

## అర్హులైన లబ్ధిదారులకు న్యాయం జరగాలి

### - మున్సిపల్ చైర్ పర్సన్ గందె రాధిక

**సూర్య, హుజురాబాద్**




ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డులు, రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్ల పథకాలకు వార్డుల్లో నిర్వహిస్తున్న లబ్దిదారుల ఎంపిక, కొత్త దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియను అధికారులు పకడ్బందీగా నిర్వహించాలని, అర్హులైన లబ్ధిదా రులకు న్యాయం జరగాలని మున్సిపల్ చైర్ పర్సన్ గందె రాధిక అన్నారు. మంగళవారం పలు వార్డు సభల్లో ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ఆరు గ్యారంటీలను తప్పకుండా అమలు చేయాలని అన్నారు. అర్హులైన ప్రతి లబ్దిదారునికి పథకాలు అందేలా అవస రమైన చర్యలు తీసుకోవాలని కోరారు. ఇప్పటికే అన్ని వార్డుల్లో చాలా మంది లబ్ధిదారులు దరఖాస్తులు చేసుకొని ఉన్నారని, అయితే కొంత మంది పేర్లు మాత్రమే అర్హుల జాబితాలో వచ్చాయని, అర్హులైన వారందరికి లబ్ది జరిగేలా ప్రభుత్వం న్యాయం చేయాలన్నారు. అర్హుల జాబితాలో పేర్లు లేని వారు తిరిగి దరఖాస్తులు చేసుకోవడానికి ప్రభుత్వం అవకాశం కల్పించిం దని, లబ్దిదారులు వార్డుసభలను సద్వినియోగం చేసుకొని అర్హుల జాబితాల్లో పేర్లు లేని వారు తిరిగి దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు. లబ్ధిదారులను దరఖాస్తులు పెట్టుకోవాలని ప్రతిసారి కార్యాలయాల చుట్టూ ప్రభుత్వం తిప్పరాదని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ సమ్మయ్య, కౌన్సిర్లు, వార్డు అధికారులు, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

## రాహుల్ గాంధీపై అక్రమ కేసులు నిరసిస్తూ బీజేపీ దిష్టిబొమ్మ దహనం

**సూర్య కరీంనగర్ టౌన్**



రాహుల్ గాంధీ ప్రజాదరణ ఓర్వలేకే అక్రమ కేసుల గౌహతిలో కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీపై పెట్టిన అక్రమ కేసులను నిరసిస్తూ ఈరోజు యువజన కాంగ్రెస్ జిల్లా వైస్ ప్రెసిడెంట్ గుర్రం వాసు ఆధ్వర్యంలో నగరంలోని తెలంగాణ చౌక్ లో బీజేపీ దిష్టిబొమ్మ దగ్ధం చేశారు. ఈ సందర్భంగా గుర్రం వాసు మాట్లాడుతూ రాహుల్ గాంధీ మీద పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. రాహుల్ గాంధీకి దేశ వ్యాప్తంగా రోజురోజుకి పెరుగుతున్న ఆదరణ చూసి ఓర్వలేకే బీజేపీ అక్రమ చర్యలకు పాల్పడుతుందని దుయ్యబట్టారు. చరిత్రలోనే నిలిచిపోయే విధంగా భారత్ జోడో యాత్ర చేపట్టిన గొప్ప నాయకుడు రాహుల్ గాంధీని అన్నారు. బీజేపీ పాలిత రాష్ట్రాల్లో కాంగ్రెస్ నాయకులపై అక్రమ కేసులు ఆపకపోతే యువజన కాంగ్రెస్ పక్షాన పోరాటం మరింత తీవ్ర స్థాయిలో చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి శ్యామ్ సుందర్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు బోయిని కృష్ణ, ఫహాద్, జిల్లా ప్రధాన కార్యదర్శులు బత్తిని విష్ణు, తాళ్ళపెల్లి శ్రీకాంత్, కరీంనగర్ అసెంబ్లి ఉపాధ్యక్షులు జక్కుల అఖిలేష్, ఓరుగంటి కిషోర్, కుతాడి సాయి, కరీంనగర్ మండల అధ్యక్షుడు గట్టు ప్రశాంత్, మానకొండూర్ ఉపాధ్యక్షులు తొర్థి అరవింద్, టౌన్ వైస్ ప్రెసిడెంట్ బుర్ర రాహుల్, మానకొండూరు ఉపాధ్యక్షులు ముక్కెర సతీష్, మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శులు పురుషోత్తం ఆశిష్, వుమ్మేతుల ఆశిష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా పాలనలో... ప్రజల ప్రశ్నలు - నిలదీతలు

## - పథకాల లిస్ట్ లపై అభ్యంతరాలు

**సూర్య, హుజురాబాద్:**

ాష్ట్ర ప్రభుత్వం నాలుగు సంక్షేమ పథకాల కోసం ఏర్పాటు చేసిన ప్రజా పాలన కార్యక్రమంలో అధికారులకు ప్రజల నుండి ప్రశ్నలు, నిలదీతలు ఎదురయ్యాయి. మంగళవారం హుజురాబాద్ మున్సిపల్ పరిధిలో మండలంలో ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా గ్రామసభలు, వార్డు సభలు జరిగాయి. ఈ సందర్భంగా వార్డు సభల్లో, గ్రామ సభల్లో అధికారులకు ప్రజల నుండి సంక్షేమ పథకాల లిస్ట్ లపై వార్డుల్లో, గ్రామాల్లో ప్రజల నుండి అభ్యంతరాలు వ్యక్తం చేయడమే కాకుండా అధికారుల తీరుపై ప్రశ్నించారు, పలుచోట్ల నిలదీశారు.

**13వ వార్డులో అధికారులను నిలదీసిన ప్రజలు...**

హుజురాబాద్ మున్సిపల్ పరిధిలో 15 వార్డుల్లో మంగళవారం వార్డు సభలు మున్సిపల్ చైర్ పర్సన్ గందె రాధిక, కమిషనర్ సల్వాది సమ్మయ్య, మేనేజర్ భూపాల్ రెడ్డి, ఆయా వార్డుల కౌన్సిలర్లు పాల్గొనగా వార్డు సభలు నిర్వహించారు. ఈ సందర్భంగా 13వ వార్డులో రేషన్ కార్డుల లిస్టులపై కాంగ్రెస్ కార్యకర్తలతో పాటు సామాన్య ప్రజలు కూడా అధికారులను నిలదీశారు. ఎంతో మంది రేషన్ కార్డుల కోసం దరఖాస్తు చేస్తే ఎందుకు కొద్ది మంది పేర్లను ప్రకటిస్తున్నారని వారు తీవ్రంగా ప్రశ్నించారు. లిస్టుల తయారీలో ఎవరి ప్రమేయం ఉంది.....? డబ్బులు తీసుకొని తయారు చేశారా......? అని ఆగ్రహం వ్యక్తం చేశారు. మున్సిపల్ చైర్ పర్సన్ గ%శీ%దే రాధిక సైతం ప్రజల అభ్యంతరాలకు



మద్దతు పలికారు. లిస్టుల గందరగోళం వల్ల ప్రజలకు కౌన్సిలర్లు ఏం సమాధానం చెప్పాలో తెలియడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ప్రస్తుతం వచ్చిన లిస్టులను ప్రకటించకుండా మొత్తం కలిపి కొత్త లిస్టులు తయారు చేయాలని ప్రజలు డిమాండ్ చేశారు. అధికారులు, ప్రజలకు, నాయకులకు నచ్చ చెప్పడానికి తీవ్రంగా ప్రయత్నించారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారమే చేస్తామని చెప్పి మీ డిమాండ్లను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని చెప్పి వారిని శాంతింప చేశారు. వార్డు సభలు జరిగిన 15 వార్డుల్లో కూడా ప్రజల నుండి అధికారులకు సంక్షేమ పథకాల లిస్ట్ ల తయారీ పైనే అభ్యంతరాలు, ప్రశ్నలు వచ్చాయి. ప్రజలకు మేలు చేయడానికి అధికారులు ప్రయత్నించాలి తప్ప నష్టం చేయరాదని పలువురు అధికారులను కోరారు. ప్రజల ప్రశ్నలకు అధికారులు జవాబు చెప్పాలని, వారి సందేహాలను తీర్చకపోతే ప్రజలు మమ్మల్ని తప్పుగా అర్థం చేసుకుంటారని, పలువురు కౌన్సిలర్లు అధికారులతో అన్నారు.

**గ్రామాల గ్రామసభల్లో అధికారుల పై ప్రశ్నల వర్షం**

హుజురాబాద్ మండలంలోని చెల్పూర్, సింగాపూర్, పెద్ద పాపయ్యపల్లి, పోతిరెడ్డి పేట, వెంకట్రావుపల్లి, అంబేద్కర్ నగర్, శాలపల్లి - ఇందిరానగర్ గ్రామాలలో మంగళవారం గ్రామసభలు అధికారుల ఆధ్వర్యంలో జరిగాయి. ఈ సందర్భంగా చెల్పూర్, సింగాపూర్ గ్రామాలలో అధికారులను పలువురు గ్రామస్తులు ఇందిరమ్మ ఇండ్ల కోసం రేషన్ కార్డుల కోస%శీ% నిలదీశారు. పలు గ్రామాల్లో రేషన్ కార్డుల లిస్టు ఏ ప్రాతిపదికన తయారు చేశారనే విషయంపై అధికారులపై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేశారు. అనర్హులకు రేషన్ కార్డుల లిస్టులో పేర్లు ఉన్నాయని, రిటైర్డ్ ఉద్యోగుల పేర్లు ఉండడం పట్ల వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. చెల్పూర్, సింగాపూర్ లో ప్రజలు తీవ్రంగా అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆగ్రహించిన ప్రజలను శాంతింప చేయడానికి అధికారులు తీవ్రంగా శ్రమించాల్సి వచ్చింది. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ఇచ్చే విషయంలో పలు అభ్యంతరాలు ప్రజలు వ్యక్తం చేశారు. కేవలం సభకు వచ్చినప్పుడు చెప్పడమే కాకుండా తర్వాత సమస్యలను పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక అధికారి హుజురాబాద్ ఆర్డిఓ రమేష్ బాబు, తహశీల్దార్ కనకయ్య, ఎంపీడీవో తూర్పాటి సునీత, మండల వ్యవసాయ అధికారి భూమి రెడ్డి, ఎంపిఓ సాగి సంతోష్ కుమార్, రంజిత్ రెడ్డి, శేఖర్, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# అర్హులకు ప్రభుత్వ పథకాలు

## - కలెక్టర్ కోయ శ్రీ హర్ష




**సూర్య మంథని**

ప్రభుత్వం చేపట్టబోయే నాలుగు నూతన పథకాలకు అర్హులను పారదర్శకంగా ఎంపిక చేసి లబ్ధి చేకూరుస్తామని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. మంగళవారం మంథని మున్సిపల్ కార్యాలయంలో నూతన ప్రభుత్వ కార్యక్రమాల అమలు పై నిర్వహించిన వార్డు సభలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వం జారీ చేసిన మార్గదర్శకాలు ప్రకారం అర్హులందరినీ ఎంపిక చేసి పారదర్శకంగా ప్రభుత్వ పథకాల అమలు చేయడం జరుగుతుందని, ప్రాథమికంగా ప్రకటించిన జాబితాలో ఒకటి రెండు మిస్ అయినా ఎటువంటి ఆందోళన అవసరం లేదని, దరఖాస్తు అందిస్తే వారం పది రోజులలో వాటిని విచారించి పథకాల లబ్ధి చేకూరుస్తామని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల జాబితాలో ఎవరికైనా సొంత ఇండ్లు ఉండి ఉంటే సమాచారం అందిస్తే విచారణ చేస్తామని, ఇండ్లు ఉన్న వారి పేర్లు తొలగించడం జరుగుతుందని కలెక్టర్ పేర్కొన్నారు. 2023 లో వచ్చిన ప్రజా పాలన దరఖాస్తులు, సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే వివరాలు, మీ సేవా దరఖాస్తులను క్రోడీకరించి రేషన్ కార్డుల కొత్తగా అందించేందుకు జాబితా సిద్ధం చేశామని, ఈ జాబితాను ప్రజలు పరిశీలించే అభ్యంతరాలు ఉంటే తెలియజేయాలని, రేషన్ కార్డులకు అర్హులు ఇంకా ఎవరైనా ఉంటే దరఖాస్తు చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ప్రజా పాలన లో వచ్చిన ఇందిరమ్మ ఇండ్లు దరఖాస్తులు, ఇందిరమ్మ ఇండ్ల సర్వే వివరాలను పరిశీలించి అర్హులను ఎంపిక చేశామని అన్నారు. వితంతువులు, దివ్యాంగులు, అత్యంత నిరుపేదలు ప్రాధాన్యతగా జాబితా సిద్ధం చేశామని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల అర్హులైన ప్రతి ఒక్కరికి అందించడం జరుగుతుందని ఇంకా ఎవరైనా దరఖాస్తు చేసుకోకపోతే దరఖాస్తు అందించాలని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో మంథని రెవెన్యూ డివిజన్ అధికారి సురేష్, మంథని మున్సిపల్ చైర్ పర్సన్, బంతిని మున్సిపల్ కమిషనర్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# కేపీఎల్ సీజన్ 5 క్రికెట్ పోటీలనుప్రారంభించిన జిల్లా కలెక్టర్

**సూర్య- కోరుట్ల**

కోరుట్ల పట్టణంలోని కాలేజీ గ్రౌండ్ మైదానంలో ఐపీఎల్ తరహాలో కేపీఎల్ సీజన్ 5 క్రికెట్ పోటీలు మంగళవారం జిల్లా కలెక్టర్ సత్యం ప్రసాద్ ప్రారంబించారు. ఈ ఐపీఎల్ సీజన్ 5 టైటిల్ స్పాన్సర్ గా కోరుట్ల కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ జువ్వా డి నర్సింగారావు వ్యవహరిస్తున్నారు ఆయనతండ్రి కీర్తిశేషులు మాజీ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మంత్రిజువ్వాడి రత్నాకర్ రావు జ్ఞాపకార్థం ఈ టోర్నమెంట్ నిర్వహించడం జరుగుతుంది. దీనిలో భాగంగా ఈ కార్యక్రమాన్ని ప్రారంభించడానికి జగిత్యాల జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ , కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ జువ్వాడి నరసింహారావు, మెట్పల్లి డి.ఎస్.పి రాములు ప్రారంభించారు. ఈ సందర్భంగా క్రీడాకారులు చూపే శక్తిసామర్థ్యాలు, ఆరోగ్య సూచికలు అభివృద్ధికి నిదర్శనాలని జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ అన్నారు. అదేవిధంగా కోరుట్ల కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ జువ్వడి నర్సింగరావు మాట్లాడుతూ యువత మంచి మార్గంలో నడవాలని మంచి నడవడిక నేర్చుకోవాలని క్రీడల పట్ల ఆసక్తి పెంచుకోవాలని , జిల్లాస్థాయి రాష్ట్ర స్థాయికి ఎంపిక కావాలని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ అన్నం లావణ్య అనిల్, వైస్ చైర్మన్ గడ్డమీది పవన్ , కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు తిరుమల గంగాధర్ ,వార్డు కౌన్సిలర్ జిందం లక్ష్మీనారాయణ, ఆర్గనైజర్ మార్త బాలరాజు, ఎండి మోఈజ్ పాల్గొన్నారు.





# అర్హులందరికీ పథకాలు అందించేందుకే గ్రామసభలు

## - జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

అర్హులైన లబ్ధిదారులందరికీ ప్రభుత్వ పథకాలు అందించాలన్న ఉద్దేశంతోనే ప్రభుత్వం గ్రామ సభలు నిర్వహిస్తోందని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు.ప్రభుత్వ పథకాల అమల్లో భాగంగా జిల్లాలోని చొప్పదండి మండలం భూపాలపట్నం, రామడుగు మండలం మోతే గ్రామాల్లో, కొత్తపల్లి మున్సిపల్ పరిధిలోని ఆరవ వార్డులో నిర్వహించిన గ్రామ, వార్డు సభలకు కలెక్టర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా కొత్తపల్లి ఏర్పాటుచేసిన వార్డు సభలో మాట్లాడుతూ అర్హులై ఉండి జాబితాలో పేరు లేని వారు దరఖాస్తులను గ్రామ వార్డు సభల్లో సమర్పిం చాలని సూచించారు. అధికారులు దరఖాస్తుల రిజిస్టర్ చేసి క్షేత్రస్థాయిలో పరిశీలిస్తారని తెలిపారు. ప్రస్తుతం గ్రామసభలో ప్రకటించిన జాబితాలో ఏమైనా అభ్యంతరాలు ఉంటే తెలియజేయవచ్చని అన్నారు. ప్రజలు ఏ పథకం కోసం అయినా తెల్లగాగితంపై దరఖాస్తు సమర్పించాలని సూచించారు. ప్రజా పాలన సేవా కేంద్రాల్లో కూడా దరఖాస్తు సమర్పించవచ్చని అన్నారు. ఈ సమావేశంలో అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయి, ట్రైనీ కలెక్టర్ అజయ్ యాదవ్, కొత్తపెల్లి మున్సిపల్ చైర్మన్ రుద్రరాజు, మండల ప్రత్యేక అధికారులు, ఎంపీడీవోలు, తహసిల్దార్లు, ఏఈఓలు పాల్గొన్నారు.

# బదిర విద్యార్థిని ఉన్నత చదువుకు ప్రభుత్వం అండ

## -లక్ష 40 వేల చెక్కును అందించిన జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

## -కృతజ్ఞతలు తెలిపిన విద్యార్థిని కుటుంబ సభ్యులు

**సూర్య రాజన్న సిరిసిల్ల.**



బదిర విద్యార్థిని ఉన్నత విద్యాభ్యాసానికి రాష్ట్ర ప్రభుత్వం అండగా నిలిచింది. ఆర్థిక సాయం అందించి భరోసా కల్పించింది. వీర్నపల్లి మండలం గర్జన పల్లి గ్రామానికి చెందిన దోమకొండ పోచయ్య కూతురు లహరి కరీంనగర్ జిల్లాలోని బధిరుల పాఠశాలలో 10వ తరగతి వరకు చదివారు. ఉన్నత విద్యాభ్యాసం చేసేందుకు ఆర్థిక స్థోమత లేక ఇంటి వద్దే ఉంటున్నారు. ఈ విషయం జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా దృష్టిలోకి వచ్చింది.దీంతో ఆయన ప్రత్యేక చొరవ తీసుకుని విద్యార్థి వివరాలు సేకరించి రాష్ట్ర ప్రభుత్వానికి పంపించగా, రాష్ట్ర ప్రభుత్వం లక్ష 40 వేల ఆర్థిక సహాయాన్ని సీఎం ఆర్ఎఫ్ సహాయం కింద పంపింది. మంగళవారం దోమకొండ లహరికి జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో కలెక్టర్ సందీప్ కుమార్ ఝా చెక్కు అందజేశారు. తమ కూతురు చదువుకు ఆర్థిక సహాయం అందించిన రాష్ట్ర ప్రభుత్వం, సహకరించిన కలెక్టర్ సందీప్ కుమార్ ఝాకు దోమకొండ లహరి తల్లితండ్రులు కృతజ్ఞతలు తెలియజేశారు.

# గల్ఫ్ ఏజెంట్ కి మూడు సంవత్సరాల జైలు శిక్ష

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



గల్ఫ్ కు పంపిస్తానని డబ్బులు తీసుకొని నకిలీ వీసా ఇచ్చి మోసం చేసిన కేసులో నిందితుడికి 3 సంవత్సరాలు జైలు శిక్ష 1000 రూపాయల జరిమాన విధిస్తూ కోరుట్ల జుడీష్యల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ పావని తీర్పు ఇచ్చినట్లు జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ తెలిపారు. ఎస్పీ తెలిపిన వివరాల ప్రకారం మేడిపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని రాగోజిపేట గ్రామానికి చెందిన రాపల్లి నాగేష్ కు నిజామాబాద్ జిల్లా పిప్పరి మండలం, భీమ్ గల్ గ్రామానికి చెందిన ఎగోలము మనోజ్ కుమార్ తో దుబాయ్ లో పరిచయం ఏర్పడింది. మనోజ్ తన దగ్గర దుబాయి దేశానికి చెందిన అలికో కంపెనీకి చెందిన వీసాలు ఉన్నాయనీ నమ్మించి రాపిల్లి నాగేష్, అదే గ్రామానికి చెందిన మరో ఆరుగురు దగ్గర ఒక్కొక్కరి దగ్గర 40,000 రూపాయల చొప్పున మొత్తం 2,40,000/- రూపాయలు తీసుకొని నకిలీ వీసాలు ఇవ్వడం జరిగింది. తమకు ఇచ్చిన వీసాలు నకిలీవని గమనించిన రాపల్లి నాగేష్ మేడిపల్లి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా నిందితుడు ఎగోలము మనోజ్ పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేసిన పోలీసులు కేసు విచారణలో భాగంగా జడ్జి పావని జుడీష్యల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ కోరుట్ల సాక్షులను విచారించిన అనంతరం నిందితుడు మనోజ్ కుమార్ కు 3 సంవత్సరాలు జైలు శిక్ష 1000 రూపాయల జరిమానా విధించడం జరిగింది. ఈ కేస్ లో ఏపీపీ గా ప్రణయ్ కుమార్, ఇన్వెస్టిగేషన్ ఆఫీసర్ గా ఎస్సైలు శ్యామ్ రాజ్, %ఎ%.వెంకటేశ్వర్ రావు , సి.ఎం.ఎస్ ఎస్.ఐ శ్రీకాంత్ ,కోర్ట్ కానిస్టేబుల్ మహేశ్వర్, నిందితుని కి శిక్ష పడడం లో కోర్టుకు సాక్షాధారాలు అందించడం లో ప్రముఖ పాత్ర వహించడం జరిగింది. పై కేస్ లో నిందితుడు కి జైలు శిక్ష పడటం లో కృషి చేసిన పోలీసు అధికారుల ను జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ అభినందించారు.

# రైతు కూలీల సంక్షేమానికి ప్రజా పాలన

## - లబ్ధిదారుల కు అర్హులైన వారికీ సంక్షేమ పథకాలు
## - హుస్నాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతి రెడ్డి

**సూర్య చిగురు మామిడి.**



చిగురుమామిడి మండలంలోని మంగళవారం హుస్నాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి రేకొండ, చిగురుమామిడి, సుందరగిరి గ్రామాల్లో నిర్వహించిన ప్రజాపాల గ్రామ సభలో మాట్లాడుతూ పేదలు, రైతులు, కూలీల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను ఆయన వివరించారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా పాలనలో పేదలకు న్యాయం జరుగుతుందన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన వాగ్దానము కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేయడం జరిగిందని. అలాగే రైతుల కోసం అమలు చేస్తున్న రైతు భరోసా పథకంలో ప్రతి రైతుకు ఎకరానికి రూ. 12 వేల సాయం అందించబడుతోందని తెలిపారు. భూమిలేని వ్యవసాయ కూలీలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకంలో రెండు విడతల్లో రూ. 12 వేలు అందజేస్తున్నట్లు వివరించారు. అర్హులైన వారందరికీ సంక్షేమ పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తుందని, ఇది నిరంతర ప్రక్రియని తెలిపారు. సుందరగిరి గ్రామ సభలో పాల్గొన్న తహసీల్దారు రమేష్, చిగురుమామిడి గ్రామ సభలో పాల్గొన్న ఎంపీడీవో మధుసూదన్ మాట్లాడుతూ... కొత్త రేషన్ కార్డుల కోసం వచ్చిన దరఖాస్తుల పరిశీలన కొనసాగుతుందని, అర్హులైన వారికి కార్డులు మంజూరు చేస్తామని చెప్పారు. ఇళ్ల నిర్మాణం కోసం దరఖాస్తు చేసిన వారికి క్షేత్రస్థాయిలో పరిశీలన నిర్వహించి, అర్హులను గుర్తించి... ఇళ్లను మంజూరు చేస్తామని తెలిపారు.గ్రామ సభల ద్వారా వచ్చిన దరఖాస్తులను సమీక్షించడంతో పాటు అదనపు కుటుంబ సభ్యుల చేర్పుకు సంబంధించి అవసరమైన ఆమోదాలు పొందడం జరుగుతుందని అన్నారు. గత గ్రామ సభలో ఇళ్ల కోసం దరఖాస్తు చేసిన వారిని క్షేత్రస్థాయిలో పరిశీలించి నిర్ణయాలు తీసుకున్నట్లు తెలిపారు.ప్రజల వద్ద నుంచి వచ్చిన ప్రతి దరఖాస్తును పరిశీలించి, అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు అందజేస్తామని అధికారులు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎం ఏ ఓ ఎన్ రాజుల నాయుడు, ఎంపీ ఓ రాజశేఖర్ రెడ్డి, వ్యవసాయ అధికారులు రెవెన్యూ ఇన్స్పెక్టర్లు గ్రామ కార్యదర్శులు ఇతర అధికారులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు,

**- చిగురు మామిడి గ్రామ సభలో ప్రజా ఆగ్రహం**

చిగురుమామిడి మండల కేంద్రంలోని రైతు వేదిక ప్రాంగణంలో ప్రజా పాలన గ్రామసభలో ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేశారు లబ్ధిదారుల ఎంపికలు అవకతవకలు జరుగుతున్నాయని ఆందోళన చేశారు, అధికారులు పారదర్శకత పాటించలేదని ప్రజలు అభ్యంతరాలు చెప్పారు. తెలంగాణ ప్రభుత్వము ప్రవేశపెట్టిన ఆరు సంక్షేమ పథకాలలో పేద ప్రజలకు అన్యాయం జరుగుతుందని, చిగురుమామిడి మండల కేంద్రం నుండి ఇందిరమ్మ ఇల్లు రేషన్ కార్డులు రైతు భరోసా ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలపై గతంలో దరఖాస్తు చేసుకున్న వారి వివరాలను ప్రకటించారు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద 16 మంది లబ్ధిదారులు ఎంపిక కాగా అలాగే రైతు భరోసా కింద 14 మంది ఎంపీగా చేయగా కొత్త రేషన్ కార్డులు 117 మంది కాగా ఇందిరమ్మ ఇండ్లు 433 మంది లబ్ధిదారుల జాబితాలను చదవటం ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత ఏర్పడింది, పథకాల వారీగా పేర్లు చదువుతున్న క్రమంలో ప్రజల నుండి అభ్యంతరాలు తీవ్ర స్థాయిలో పెరిగాయి బిజెపి బీఆర్ఎస్ కార్యకర్తలు కాంగ్రెస్ కార్యకర్తలపై మాటలతో విరుచుకుపడ్డారు, ఈ ఎంపిక కాంగ్రెస్ వారు చేసిన (వా) లేక అధికారులు సర్వే చేసి ఎంపిక చేసిన లబ్ధిదారుల జాబితానా అని ప్రశ్నించారు, దీనితో ఒక్కసారిగా వివిధ పార్టీల నాయకుల మధ్య మాటల యుద్ధం పెరిగిపోయింది ఈ క్రమంలో నోడల్ ఆఫీసర్ కలుసుకొని ప్రజలకు నచ్చేపి ప్రకటించిన జాబితాలో ఇందిరమ్మ ఇల్లు రేషన్ కార్డులు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా రైతు భరోసా పథకాలపై మరోమారు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు, ఇందిరమ్మ ఇండ్లు ప్రకటించిన లబ్ధిదారులలో ఎక్కువ మంది ఆర్థికంగా బలపడిన వారే ఉన్నారని, పూర్తిగా ఇల్లు లేని లబ్ధిదారులను ఎంపిక చేయలేదని అలాగే పూరి గుడిసెలలో ఉన్న వారికి ఇందిరమ్మ పథకంలో ఇల్లు రాలేదని ప్రజలు భారీ ఎత్తున ఆందోళన కార్యక్రమం నిర్వహించారు, పలువురు ప్రజలు వివిధ పార్టీ నాయకులు కాంగ్రెస్ వర్గీయులకు ఎక్కువ ఇండ్లు కేటాయించడం జరిగిందని ఆరోపించారు, అధికారులు ప్రకటించిన జాబితాలు రద్దుచేసి సమగ్ర సర్వేలు నిర్వహించి అసలు సిసలైన లబ్ధిదారులను ఎంపిక చేసి న్యాయం చేయాలని సంబంధిత అధికారులను కోరారు,ఈ కార్యక్రమంలో ఎంపీడీవో బి మధుసూదన్, ఆర్ఐ తారా దేవి, ఏఈఓ ఎండి ఫరీదోద్దీన్ , పంచాయతీ కార్యదర్శి రమేష్, కారోబార్ గొల్లపల్లి సత్యనారాయణ చారి, ఫీల్డ్ అసిస్టెంట్ రమేష్, గ్రామస్తులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. ఎంఏవో ఎన్ రాజుల నాయుడు, ఎంపీఓ రాజశేఖర్ రెడ్డి, వ్యవసాయ అధికారులు, రెవెన్యూ ఇన్స్పెక్టర్లు, గ్రామ కార్యదర్శులు, ఇతర అధికారులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఖాళీ ఉన్నవి 969 క్వార్టర్‌లు...తీసుకున్నవి 44 క్వార్టర్‌లు

**సూర్య, సెంటినరీ కాలనీ**



సింగరేణి సంస్థ ఆర్జీ-2 డివిజన్ 8వ కాలనీ లో 969 క్వార్టర్ లు ఖాళీ ఉండగా ఉద్యోగులు 44 క్వార్టర్ లు మాత్రమే తీసుకున్నారు. 8వ కాలనీ లోని సిఇఆర్ క్లబ్ నందు ఏఎల్పి, ఓసీపీ-2 ప్రాజెక్ట్, ఆర్జీ-3 జీఎం ఆఫీస్ ఉద్యోగులలో ఇంతవరకు క్వార్టర్ లేని ఉద్యోగులకు, చేంజ్ ఆఫ్ క్వార్టర్స్ దరఖాస్తు చేసుకున్న ఉద్యోగులకు ఎస్ఓటు జీఎం ఏం.రాముడు కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ క్వార్టర్ కౌన్సిలింగ్ లో 969 క్వార్టర్స్ కు గాను 136 మంది ఉద్యోగులు దరఖాస్తు చేసుకోగా ఇందులో 56 మంది హాజరై 44 మంది ఉద్యోగులు క్వార్టర్లను తీసుకున్నారు. ఈ క్వార్టర్ కౌన్సిలింగ్ లో ఏఐటియుసి బ్రాంచ్ సెక్రెటరీ జిగురు రవీందర్, డిజిఎం (పర్సనల్) అధికార ప్రతినిధి ఎస్.అనిల్ కుమార్, సివిల్ ఇఇ ప్రతాపగిరి రాజు, డివైపిఎం వేణుగోపాల్, తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ సభల్లో పాల్గొన్న కాంగ్రెస్ నేతలు

**సూర్య, వీణవంక**



వీణవంక మండల కేంద్రం లోని గ్రామాల్లో జరిగిన గ్రామ సభల్లో కాంగ్రెస్ నేతలు, ప్రజాప్రతినిధులు చురుగ్గా పాల్గొని లబ్ధిదారుల సందేహాలను తీర్చారు. ఈ గ్రామ సభలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎక్కటి రఘుపాల్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎండి. సాహెబ్ హుస్సేన్, పత్తి సమ్మిరెడ్డి, దేవేందర్ రెడ్డి, పర్లపల్లి రమేష్, శ్రీపాల్ రెడ్డి, ప్రసాద్, వివిధ గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజా ప్రతినిధులు, ప్రజలు పాల్గొన్నారు.

## ప్రమాదవశాస్తు యువతికి గాయాలు

**సూర్య గన్నేరువరం**




మండలంలోని కూనవాని పల్లె వద్ద మంగళవారం జరిగిన ప్రమాదంలో యువతికి గాయాలయ్యాయి. ఇల్లంత కుంట మండలం వల్లంపట్ల గ్రామానికి చెందిన ఎర్రవెల్లి పరుశురాం తన కూతురు ప్రసున్నతో కలిసి ద్విచక్ర వాహనంపై మాదాపూర్ గ్రామానికి వచ్చి తిరిగి వెళుతుండగా ద్విచక్ర వాహన వెనకటైర్ వద్ద చైనులు చున్ని ఇరుకపోవడంతో ఆ యువతీ కిందపడిపోయింది. దీంతో అటు నుంచి వెళ్తున్న సాయి ప్రేమ్ అనే కానిస్టేబుల్ గమనించి వెంటనే పెట్రోలింగ్ చేస్తున్న హెడ్ కానిస్టేబుల్ భాస్కర్ రెడ్డి కానిస్టేబుల్ సాయి అరవింద్ లకు సమాచారం అందించారు. దీంతో వారు పోలీసు వాహనంలో అక్కడికి చేరుకొని వెంటనే మండల కేంద్రం గన్నేరువరంలోని ఒక ఆస్పత్రికి తరలించారు. ఇక్కడ ప్రతమ చికిత్స చేయించిన అనంతరం వారిని స్వగ్రామానికి పంపించారు. ఈ సందర్భంగా వారిని తిమ్మాపూర్ సర్కిల్ సీఐ కర్నే స్వామి ఎస్ఐ తాంద్ర నరేష్లు అభినందించారు

## నాలుగు పథకాలపై గ్రామసభల నిర్వహణ

**సూర్య, ఇల్లందకుంట**



కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు ఈ నాలుగు పథకాలపై గ్రామ సభలు నిర్వహించి అర్హుల జాబితాను సంబంధిత అధికారులు సభలో చదివి వినిపించారు. అర్హత కలిగి ఉండి కూడా లిస్టు జాబితాలో పేర్లు లేని వారి వద్ద నుండి గ్రామ సభలో దరఖాస్తులను తీసుకున్నారు. గ్రామ సభలో ప్రదర్శించి గ్రామ సభ ఆమోదం పొందిన తర్వాత తుది జాబితాను ఈనెల 26న విడుదల చేయడం జరుగుతుందని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ , రెవెన్యూ,, అగ్రికల్చర్ అధికారులు పాల్గొన్నారు.

## పట్టణ ప్రజలు వార్డు సభలు సద్వినియోగం చేసుకోవాలి

**సూర్య, రాయికల్**



తెలంగాణ ప్రభుత్వం ప్రజా పాలన వార్డు సభలలో భాగంగా రాయికల్ పట్టణము లోని 1,2,3 లలో వార్డు సభలు నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణ గ్రామసభల ప్రత్యేక అధికారి,జిల్లా విద్యాశాఖ అధికారి రాము మాట్లాడుతూ వార్డు సభలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ప్రభుత్వ సంక్షేమ పథకాలను వినియోగించుకోవాలని పేర్కొన్నారు.ఇట్టి వార్డు సభలకు ప్రజలు అధిక శాతంలో పాల్గొన్నారు.ఇట్టి వార్డు సభలలో రేషన్ కార్డులకు 90 మంది,ఇందిరమ్మ ఇండ్లకు 57 దరఖాస్తులు స్వీకరించారు.ఈ కార్యక్రమంలో చైర్ పర్సన్ మోర హన్మండ్లు,వైస్ చైర్ పర్సన్ గండ్ర రమాదేవి,కమిషనర్ జగదీశ్వర్ గౌడ్, వార్డు కౌన్సిలర్స్ మారంపెల్లి సాయికుమార్, కన్నాక మహేందర్,క్లస్టర్ ఆఫీసర్ వెంకటి, రెవెన్యూ ఆర్.ఐ,వార్డు అధికారులు,ఆర్.పి లు,కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు

## డిప్యూటీ ఫైనాన్స్ మేనేజర్ సరితకు సన్మానం

**సూర్య సెంటినరీ కాలనీ**



సింగరేణి సంస్థ ఆర్జీ-2 పరిధిలోని జిఎం కార్యాలయంలో పనిచేస్తున్న డిప్యూటీ ఫైనాన్స్ మేనేజర్ కొలిపాక సరిత-శ్రీనివాసులను ఘనంగా సన్మానించడం జరిగింది. పట్టణ ఆర్యవైశ్య మహాసభ ఆధ్వర్యంలో గజమాలతో సన్మానించి శాలువాతో సత్కరించి మెమొంటోను బహూకరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు అనంతుల రాజు, జిల్లా మహాసభ అధ్యక్షుడు నల మాచు ప్రభాకర్, అనంతుల హేమలత, సంకీస వేదవతి, తాటిపల్లి దీపిక, గుండ స్వరూప, దొంతుల వాణి, అల్లంకి లచ్చయ్య, నూక రమేష్, సంకీస సతీష్, తాటిపల్లి దేవయ్య, చందు జయరాజు, రాజేందర్, సత్యనారాయణ, నవీన్, సంపత్, అశోక్, సత్తయ్య, సందీప్, సాంబమూర్తి, పాల్గొన్నారు.

## లబ్ధిదారుల ఎంపిక కోసం గ్రామ సభలు

**సూర్య పెగడపల్లి**



ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల లబ్ధిదారుల ఎంపిక కోసం మండలంలోని శాలపల్లి ఆరవెల్లి, ఐతు పల్లి, కీచులాటపల్లి, రామభద్రుని పల్లి గ్రామాల్లో మంగళవారం గ్రామ సభలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామపంచాయతీ ఆవరణలో గ్రామ ప్రత్యేక అధికరులు సమావేశాలు నిర్వహించి, ఇందిరమ్మ ఇండ్లు, ఆత్మీయ భరోసా ఆహార భద్రత, పథకాలకు అర్హులైన లబ్ధిదారుల జాబితాను విడుదల చేసి అభ్యంతరాలు ఉంటే తెలపాలని ప్రజలను కోరారు. జాబితాలో పేరు లేని నుండి దరఖాస్తులు అధికారులు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి ఎస్ ఎల్ మనోహర్, తాసిల్దార్ బి రవీందర్, ఎంపీడీవో ఏ శ్రీనివాస్ రెడ్డి, పి ఆర్ ఏ ఈ షంషేర్ ఆలీ, ఆర్ డబ్ల్యు ఎస్ ఏఈ శ్రీమాన్ నాయబ్ తహసీల్దార్ లాస్య శ్రీ, ఎంపీ ఓ మహేందర్, సీనియర్ అసిస్టెంట్ తాటి ఆంజనేయులు, ఆర్ ఐ లు శ్రీనివాస్, జమున, మాజీ సర్పంచులు ఎంపిటిసిలు తదితరులు పాల్గొన్నారు.

## అర్హులందరికీ పథకాలు అందించేందుకే గ్రామసభలు

**- జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**

**సూర్య, చొప్పదండి**



అర్హులైన లబ్ధిదారులందరికీ ప్రభుత్వ పథకాలు అందించాలన్న ఉద్దేశంతోనే ప్రభుత్వం గ్రామ సభలు నిర్వహిస్తోందని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు.ప్రభుత్వ పథకాల అమల్లో భాగంగా జిల్లాలోని చొప్పదండి మండలం భూపాలపట్నం, రామడుగు మండలం మోతే గ్రామాల్లో, కొత్తపల్లి మున్సిపల్ పరిధిలోని ఆరవ వార్డులో నిర్వహించిన గ్రామ, వార్డు సభలకు కలెక్టర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అర్హులై ఉండి జాబితాలో పేరు లేని వారు దరఖాస్తులను గ్రామ వార్డు సభల్లో సమర్పించాలని సూచించారు. అధికారులు దరఖాస్తుల రిజిస్టర్ చేసి క్షేత్రస్థాయిలో పరిశీలిస్తారని తెలిపారు. ప్రస్తుతం గ్రామసభలో ప్రకటించిన జాబితాలో ఏమైనా అభ్యంతరాలు ఉంటే తెలియజేయవచ్చని అన్నారు.ప్రజలు ఏ పథకం కోసం అయినా తెల్లగాగితంపై దరఖాస్తు సమర్పించాలని సూచించారు. ప్రజా పాలన సేవా కేంద్రాల్లో కూడా దరఖాస్తు సమర్పించవచ్చని అన్నారు. రేషన్ కార్డులో కుటుంబ సభ్యుల పేరు చేర్చేందుకు కూడా గ్రామసభలో దరఖాస్తు చేయవచ్చని అన్నారు. సమావేశంలో అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయి, ట్రైనీ కలెక్టర్ అజయ్ యాదవ్,మార్కెట్ చైర్మన్ కొత్తూరి మహేష్, తహసీల్దార్ నవీన్ కుమార్, మండల ప్రత్యేక అధికారులు,ఎంపీడీవోలు, తహసిల్దార్లు, ఏఈఓలు పాల్గొన్నారు.

# అర్హులైన వారందరికీ సంక్షేమ పథకాలు

**- ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్**

**సూర్య ధర్మారం**

తెలంగాణ ప్రభుత్వంలో అర్హులైన పేద ప్రజలం దరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతయాని ధర్మపురి ఎం ఎల్ ఏ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. మంగళవారం నాడు జరిగిన గ్రామ సభలో భాగంగా మేడారం రైతు వేదికలో నిర్వహిచిన గ్రామ సభ లో అయన ముఖ్య అతిథిగా పాల్గొని అయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్ట త్మాకంగా ప్రవేశపెట్టిన పథకాలు పేద ప్రజలకు అందెందుకు ప్రతి కార్యకర్త పని చేయాలనీ అయన అన్నారు. ఈ సంధర్బంగా ప్రజాపాలన లో భాగంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ట త్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్లు,కొత్త రేషన్ కార్డులు,రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాల అమలు కోసం గ్రామ సభ



నిర్వహించి అభ్యంతరాలు,దరఖాస్తులను స్వీకరించడం జరుగుతుందని,లిస్టులో పేర్లు రాని వారు ఎవ్వరూ అధైర్య పడాల్సిన అవసరం లేదని అర్థులైన ప్రతి ఒక్కరికీ రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాల ఫలాలను అందింపజేస్తమని,ధర్మపురి నియోజకవర్గంలో అర్హులైన ప్రతి ఒక్కరికీ రేషన్ కార్డులు,మరియు ఇందిరమ్మ ఇండ్లను అందిస్తామని ఈ సందర్భంగా తెలిపారు. కమ్మరికాన్ పేట గ్రామసభలో ఆర్థికంగా ఉన్న వారికే సంక్షమపథకాలు ఇచ్చారని కాసేపు గ్రామస్తులు గొడవకు దిగారు.అలాగే పత్తిపాక గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లు జాబితాలో పేర్లు రాలేదు అని అధికారుల తీరు పై కాంగ్రెస్ కార్యకర్తలు మండి పడ్డారు. అనంతరం నంది మేడారం రిజర్వాయర్ను అధికారులు మండల నాయకులతో పరిశీలించారు.రిజర్వాయర్ నీటి నిల్వను సక్రమంగా మెయింటెయిన్ చేయాలని, రిజర్వాయర్లో సరిపడ నీటి నిల్వ ఉంచుకొని విడుదల చేసే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రసాభాసగా సాగిన గ్రామ సభ

**సూర్య వీర్నపల్లి**



వీర్నపల్లి మండల కేంద్రంలో ప్రజాపాలన గ్రామసభ మంగళ వారం రోజున ఉదయం 9 గంటల నుంచి ప్రారంభమైంది కానీ ప్రజలు ప్రజాప్రతినిధులు అధికారులు లేని తీరు ఉదయం 9 గంటల నుంచి ప్రారంభమైన సభ ఈ సభకు జిల్లా అదనపు కలెక్టర్ భీమ్యానాయక్ నాయక్ హాజరయ్యారు. ప్రజలు అధికారులు నిలదీశారు అర్హులైన ప్రజా పాలనలో అప్లికేషన్ పెట్టుకున్నా గానీ మై లిస్టులో ఎందుకు పేరు రాలేదని అధికారు లను ప్రశ్నించారు అలాగే రోడ్డు విస్తరణ పనుల్లో భాగంగా రోడ్డు పక్కన ఉన్న ఇల్లు కూలగొట్టిన వారికి ఫస్ట్ ప్రియారిటి ఇస్తా అన్నారు కానీ ఒక్కరికైనా డబుల్ బెడ్ రూమ్ గాని ఇందిరమ్మ ఇల్లు గాని వచ్చిందా అని ప్రశ్నించారు. దీనితో రసాభాసగా సాగిన గ్రామసభ సాగడంతో స్థానిక ఎస్సై ఎల్లా గౌడ్ సిబ్బందితో కలిసి గ్రామ సభకు చేరుకుని గొడవను సర్దుమణిగారు. ప్రజలు నిజమైన అర్హులు ఒకరు ఒకరు పూరి గుడిసెల్లో నివసిస్తున్నారు. సార్ ఇవన్నీ ఎంక్వయిరీ చేసి రాశారా లేదా ఎవరైనా చెప్పితే అని ప్రశ్నించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ భీమ్యానాయక్ మాట్లాడుతూ.. నిజమైన అర్హులకే సంక్షేమ పథకాలు వస్తాయి అని అన్నారు. ఇందిరమ్మ ఇల్లు రేషన్ కార్డులు రైతు భరోసా ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలకు నీటి నుంచి ప్రభుత్వం మరోసారి దరఖాస్తులను స్వీకరిస్తుంది రేషన్ కార్డులు ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించిన ఇప్పటికే అరువుల జాబితా అధికారులకు చేరవేసింది తమ పేర్లు రాలేదని కొందరు ఆందోళన వ్యక్తం చేయడంతో వారికి మరో అవకాశం ఇవ్వాలని గ్రామసభలో దరఖాస్తులు చేసుకోవచ్చని దరఖాస్తులను పరిశీలించి అడవులను అధికారులు ఎంపిక చేయనున్నారు లబ్ధి చేకూరని వ్యక్తులు ఎవరైనా ఉంటే దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో మండల తాసిల్దార్ మారుతి రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు భూత శ్రీనివాస్, మాజీ సర్పంచ్ దినకర్, మాజీ ఎంపిటిసి అరుణ్ కుమార్, మాజీ ఉపసర్పంచ్ రవి, సిపిఐ పార్టీ జంగం అంజయ్య, గ్రామస్తులు మండల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## కళాకారులను సన్మానించిన జీఎం

**సూర్య, సెంటినరీ కాలనీ**



మందమర్రి జనరల్ మేనేజర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాలులో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కళాకారులను జిఎం జి.దేవేందర్ సన్మానించారు. కలకత్తాలోని అస్సాం సోల్‌లో 13.01 .2025, 15.01.2025 న జరిగిన కోల్ ఇండియా సాంస్కృతిక పోటీల్లో సింగరేణి లో మొదటి సారి ఆర్కెస్ట్రా విభాగంలో సింగరేణి కళాకారులు ప్రథమ స్థానం సాధించి బంగారు పతకం కైవసం చేసుకున్న సందర్భంగా వారిని సన్మానించి అభినందించారు. ఈ కార్యక్రమంలో పర్సనల్ మేనేజర్ ఎస్ శ్యాంసుందర్, ఏఐటీయూసీ మందమర్రి బ్రాంచ్ సెక్రటరీ సలేంద్ర సత్యనారాయణ, డివైపిఎం ఆసిఫ్, ఏఐటీయూసీ రామకృష్ణాపూర్ బ్రాంచ్ సెక్రటరీ అక్బర్ అలీ, బెల్లంపల్లి బ్రాంచ్ సెక్రటరీ దాగం మల్లేష్, ఆర్కెస్ట్రా టీం కెప్టెన్ డేవిడ్ సన్, హేమంత్, ప్రభాకర్, సుదర్శన్, రాజేశ్వరరావు, అనిల్, సురేష్, యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

## నేరాల నియంత్రణకు ఆటోలకు క్యూఆర్ కోడ్

**- సిరిసిల్ల సీఐ కృష్ణ**

**సూర్య రాజన్న సిరిసిల్ల.**



సిరిసిల్ల నియోజకవర్గ పరిధిలో నేరాలు నియంత్రించేందుకు పోలీసు శాఖ తరపున అన్ని చర్యలు తీసుకుంటున్నామని సిరిసిల్ల టౌన్ సీఐ కృష్ణ తెలిపారు. మంగళవారం సిరిసిల్ల పట్టణంలోని ఆటో డ్రైవర్లకు నేరాల నియంత్రణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆటో డ్రైవర్లు రోడ్డు భద్రత నియమాలు పాటించాలని సూచించారు తప్పనిసరిగా వేసుకోవాలని మద్యం తాగి ఆటోలు నడపకూడదని హెచ్చరించారు పట్టణంలో నేరాల నియంత్రణకు ఆటోలకు క్యూఆర్ కోడ్లు ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన తెలిపారు ప్రతి ఆటో పై పోలీస్ శాఖ అందించే క్యూఆర్ కోడ్లను డిస్ప్లే చేయాలని ఆటో డ్రైవర్లకు సూచించారు ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఎస్ఐ రమేష్ తో పాటు ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.

## నిరుపేదలకే ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలి

**సూర్య, హుజురాబాద్**



మండలంలో ఇందిరమ్మ ఇళ్ళు, రేషన్ కార్డులు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసాలో ఎంపిక పారదర్శకంగా ఎలాంటి పైరవీలకు తావు లేకుండా నిరుపేదలకి ఇళ్ళు కేటాయించాలని హుజురాబాద్ తహశీల్దార్ కనకయ్య కు పలువురు నాయకులు మంగళవారం వినతి పత్రం అందించారు. ప్రస్తుతం మండలంలో ఇందిరమ్మ ఇళ్ళు, రేషన్ కార్డ్స్ 20 శాతం మాత్రమే ఇస్తున్నారని, మిగిలిన 80 శాతం అందరికి ఇవ్వాలని ఆ వినతి పత్రంలో కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు మండల సాయిబాబా, రేవంత్, ప్రవీణ్ రెడ్డి, ప్రశాంత్, లక్ష్మి, కొంకటి రమేష్, లావణ్య, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు భద్రతపై విద్యార్థులకు అవగాహన

**- వేములవాడ రూరల్ ఎస్ ఐ మారుతి**

**సూర్య వేములవాడ**



వేములవాడ రూరల్ పోలీస్ ఆధ్వర్యంలో చెక్కపల్లి హై స్కూల్ విద్యార్థులకు రహదారి భద్రత అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని వేములవాడ రూరల్ ఎస్.ఐ మారుతీ తెలిపారు. ఈ కార్యక్రమంను ఉద్దేశించి సీఐ శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యార్థుల కు ట్రాఫిక్ నియమాలు, రహదారి భద్రత అవగాహన ఇప్పటి నుండి కలిగి ఉండాలనే ఉద్దేశ్యంతో కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు. మద్యం తాగి వాహనాలు నడపవద్దు అని, రాంగ్ రూట్ లో వాహనం నడపటం, ట్రిపుల్ రైడింగ్ చేయరాదని సూచించారు. రహదారి ప్రమాదాలతో చాలా మంది ప్రాణాలు కోల్పోతున్నారని, మైనర్ విద్యార్థులు ఎట్టి పరిస్థితి లో వాహనాలు నడపవద్దన్నారు. వాహనాలు నడిపి ఏదైనా ప్రమాదం జరిగితే వారి తల్లి తండ్రులు కూడా చట్ట రీత్యా శిక్షార్హులు అవుతారు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో వేములవాడ రూరల్ మండల ఎంఈవో కిషన్, ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు, పాల్గొన్నారు.

## జిల్లా ఆర్యవైశ్య అధ్యక్షుడుకి సన్మానం

**సూర్య సెంటినరీ కాలనీ**



8వ కాలనీలోని సత్యసాయి సేవా మందిరంలో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఆర్యవైశ్య మహాసభ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులుగా ఇటీవల ఏకగ్రీవంగా ఎన్నికైన నలమాచు ప్రభాకర్ ను గజమాలతో సన్మానించి శాలువాతో సత్కరించడం జరిగింది. అనంతరం ఆయన మాట్లాడుతూ సంఘ బలోపేతానికి ప్రతి ఒక్కరు సహకరించాలన్నారు. సంఘ సభ్యులకు ఎలాంటి ఇబ్బంది ఉన్న తన దృష్టికి తీసుకురావాలన్నారు. పట్టణ మహాసభ అధ్యక్షుడు అనంతుల రాజు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో సంఘం నాయకులు వెనిశెట్టి నటరాజు, బళ్ళు చంద్ర ప్రకాష్ గుప్తా, అల్లంకి లచ్చయ్య, చిటుమల్ల కిషోర్ యాదవ్, గుండ వెంకటరమణ, రమేష్, మోదీ శ్రీనివాస్, కేశెట్టి శ్రీరాములు, కోలేటి బాపన్న, రావికంటి గుండయ్య, గుండ శ్రీనివాస్, దొంతుల సురేష్, గజవాడ అశోక్, వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

## పథకాలను పారదర్శకంగా ఇవ్వాలి

**- సింగిల్ విండో అధ్యక్షులు కొండాల్ రెడ్డి**

**సూర్య హుజురాబాద్**



రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పథకాలను నిరుపేదలకు పారదర్శకంగా ఉండే విధంగా ఇవ్వాలని హుజురాబాద్ సింగిల్ విండో అధ్యక్షులు ఎడవెల్లి కొండల్ రెడ్డి అన్నారు. మంగళవారం ఆయన హుజురాబాద్ లో విలేకరులతో మాట్లాడుతూ ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వం రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరోసా, ఇందిరా ఆత్మీయ భరోసా పథకాలకు అర్హులైన వారిని ప్రస్తుతం మండలంలో ఇందిరమ్మ ఇళ్ళు, రేషన్ కార్డ్స్ 10 శాతం మాత్రమే ఇస్తున్నారని, మిగిలిన 90 శాతం అర్హులైన నిరుపేదలకు ఇవ్వాలని అన్నారు. ఈ సమావేశంలో టిఆర్ఎస్ మండల అధ్యక్షులు సంఘం ఐలయ్య, ఇరుమల్ల సురేందర్ రెడ్డి, కాసనగొట్టు కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## సహకార సంఘాలతో రైతుల అభివృద్ధి

**- మానకొండూర్ ఎమ్మెల్యే: డా.కవ్వంపల్లి సత్యనారాయణ**

**సూర్య మానకొండూర్**



ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు రైతుల అభివృద్ధికి ఎంతగానో ఉపయోగపడతాయని మానకొండూర్ ఎమ్మెల్యే డా.కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. మానకొండూరు మండలంలోని దేవంపల్లి గ్రామంలో సహకార సంఘం నూతన భవనంతో పాటు గోదామును ఆయన ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ శంకుస్థాపన చేసిన ఆరు నెలల్లోనే ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం నూతన సంఘ భవనంతో పాటు గోదామును నిర్మించడం సంతోషదాయకమన్నారు. వేగవంతంగా పనులు పూర్తి చేసినందుకు సహకార సంఘం చైర్మన్ కసిరెడ్డి లతా - ప్రభాకర్ రెడ్డిని ఎమ్మెల్యే అభినందించారు. లోన్ రికవరీ లేటు వందకు వంద శాతం ఉండడం సంఘం యొక్క పనితీరుకు నిదర్శనం అన్నారు. పచ్చి నూరు గ్రామంలో సొసైటీ గోదాం నిర్మాణానికి కృషి చేస్తా నని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మానకొండూరు వ్యవసాయ కమిటీ చైర్మన్ వైస్ చైర్మన్ మర్రి ఓదెలు, రామిడి తిరుమల్ రెడ్డి, సొసైటీ చైర్మన్ కసిరెడ్డి లతా- ప్రభాకర్ రెడ్డి, ఉపాధ్యక్షులు పాకాల రాజేందర్ రెడ్డి, డైరె క్టర్లు మాధవరం వెంకటేశ్వరరావు, జనగాం దేవేందర్ రావు, కనకం అశో క్, మర్రి కొమురయ్య యాదవ్,కలవేని సదయ్య, రేవల్లి ఎల్లయ్య, పిన్నింటి మల్లారెడ్డి, పిట్టల సంపత్, కసిరెడ్డి శ్రీనివాసరెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నందగిరి రవీంద్ర చారి,నాయకులు తదితరులు పాల్గొన్నారు..

## గ్రామ సభల్లో అధికారులపై ప్రశ్నల వర్షం

**సూర్య, వీణవంక**



గ్రామ సభల్లో సంక్షేమ పథకాలు అర్హులకు రాకుండా అనర్హులకు ఎలా వచ్చాయని అధికారులపై ప్రజలు ప్రశ్నల వర్షం కురిపించారు. మొదటి రోజు మంగళవారం మండలంలోని మల్లన్న పల్లి, హిమ్మత్ నగర్, బ్రాహ్మణ పల్లి, కనపర్తి, రామకృష్ణా పూర్, రెడ్డి పల్లి, మల్లారెడ్డి పల్లి, ఎలబాక గ్రామాల్లో రైతు భరోసా, ఆత్మీయ ఇందిరమ్మ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డుల పై ఆయా గ్రామాలకు కేటాయించిన అధికారుల సమక్షంలో జరిగింది. సభ ప్రారంభంలో అధికారులు పథకాల నిబంధనలు, గుర్తించిన లబ్దిదారుల జాబితాను చదివి వినిపించారు. అంతే కాకుండా అర్హులైన వారుంటే దరఖాస్తులు చేసుకోవాలని కోరారు. ఉపాధి హామీ పనులు వెళ్ళిన ఎలాంటి నిరుపేదలకు ఆత్మీయ ఇందిరమ్మ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు అనర్హులకు అర్హులు గా ఎందుకు గుర్తించారని నిలదీశారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ శ్రీధర్, తహశీల్దార్ శ్రీనివాస్, ఉప తహశీల్దార్ నిజమొద్దిన్, పంచాయితీ సెక్రటరీ లతో పాటు గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

# గుండె నిండా దుఃఖం ఉన్న ప్రజా సేవ చేస్తున్న ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

**సూర్య కొడిమ్యాల**

చొప్పదండి శాసన సభ్యులు మేడిపల్లి సత్యం సతీమణి రూపాదేవి గత సంవత్సరం జూన్ మాసం లో అకాల మరణం చెందారు. దీంతో ఒక్కసారిగా కుంగి పోయిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం జీవితంలో ఎన్నడూ లేని విధంగా బాధను దిగమింగుకుంటూ ఉంటున్నారు.ఇంత పెద్ద బాదను మనస్సులోనే దాచుకుంటూ ఇకా ఈ జీవితం చొప్పదండి నియోజక వర్గం ప్రజలకు అంకితం చేయాలని పట్టుదలతో ముందుకు సాగుతున్నారు.ప్రజలకు పూర్తి స్థాయిలో అందు బాటులొ ఉంటూ ప్రజా సేవకు అంకితం అవుతున్నారు. ఎప్పటికప్పుడు ప్రజా సమస్యలను తెలుసుకుంటూ సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తున్నారు. నియోజక వర్గం లోని రైతులకు సాగు నీరు సరియైన సమయంలో తొందరగా అందిచాలని పట్టుదలతో సంబంధిత అధికారుల తో సమీక్ష సమావేశాలు నిర్వహించి వ్యవసాయ రంగానికి రైతులకు సాగు నీరును అందిస్తు న్నారు. నియోజక వర్గంలోని రోడ్డు లేని గ్రామాలకు రోడ్డు వేపిస్తున్నారు గ్రామాలలో పెద్ద ఎత్తున సీసీ రోడ్ల నిర్మాణాలను చేపడుతున్నారు.



పేద ప్రజలు అనారో గ్యానికి గురి అయితే వారికి ఎల్వోసిలు ఇస్తూ పేద ప్రజలను ఆదుకుం టున్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో మంత్రు లతో అనేక సందర్భాలలో స్వయంగా కలుస్తూ నియోజక వర్గంలో పెండింగ్ లో ఉన్న ప్రధాన సమస్యలను, అభివృద్ధి కార్యక్ర మాలను మంజూరు చెపిస్తూ అభివృద్ధి కార్యక్ర మాలు పెద్ద ఎత్తున చేస్తున్నారు.నియోజక వర్గం లోని అన్ని మండలాల్లో 108 అంబులెన్స్ వాహనాలను పూర్తి స్థాయిలో అందుబాటులో ఉండే విధంగా ఏర్పాటు చేశారు. బ్రిడ్జీల నిర్మా ణాల కోసం పెద్ద ఎత్తున ప్రభుత్వం నుండి మంజూరు చెపించారు.ప్రజలకు కార్యకర్తలకు నాయకులకు పూర్తి స్థాయిలో అందుబాటులో ఉండి నియోజక వర్గం అభివృద్ధి కి తనదైన శైలి లో కృషి చేస్తూ అభివృద్ధి నీ చేస్తున్నారు.పార్టీలకు రాజకీయాలకు అతీతంగా అభివృద్ధి చేస్తున్నారు. ఊపిరి ఉన్నంత కాలం చొప్పదండి నియోజక వర్గం అభివృద్ధి కోసమే పని చేస్తా అని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ముందుకు సాగుతున్నారు. ఆపదలో ఉన్న పేద ప్రజలకు ఆర్థిక సహాయాలు చేస్తున్నారు. నియోజక వర్గం లో పార్టీలకు రాజకీయాలకు అతీతంగా తన దృష్టికి వచ్చిన మరణించిన వారి కుటుంబ సభ్యులను పరామ ర్శిస్తున్నారు. తన కుటుంబంలో పెను విషాదం చోటు చేసుకున్న గుండె నిండా దుఃఖం ఉన్నా దాన్ని బయటకు కనపడకుండా లోలోపల కుమిలి పోతూ ఉన్నా కూడా చొప్పదండి నియోజ క వర్గం అభివృద్ధి కోసమే పూర్తి స్థాయిలో అందు బాటులో ఉండి అహర్నిశలు కష్టపడి పని చేస్తూ ఉన్నారు అని నియోజక వర్గంలో పార్టీలకు రాజ కీయాలకు అతీతంగా స్థానిక ప్రజలు చర్చించు కుంటున్నారు. ఇలాంటి నాయకులు నియోజక వర్గం శాసన సభ్యులు గా ఉండటం చొప్పదండి నియోజక వర్గానికి ఎంతో మేలు జరుగుతుంది అని భవిష్యత్తు లో కూడా మరింత అందుబాటు లొ ఉండి నియోజక వర్గాన్ని మరింత అభివృద్ధి చేయాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

## మృతుడి కుటుంబానికి బియ్యం అందజేత

**సూర్య, వీణవంక**



వీణవంక మండలం శ్రీరాముల పేట గ్రామానికి చెందిన ఏరుకొండ సదయ్య సగర గత పది రోజు ల క్రితం అనారోగ్యం తో మరణించారు. ఈ విషయాన్ని కరీంనగర్ జిల్లా సగర సంఘం ప్రధాన కార్యదర్శి కట్ట రాజు, అమ్మ ఫౌండేషన్ మల్లారెడ్డిపల్లి వ్యవస్థాపక అధ్యక్షులు గోనెల సమ్మన్న ముదిరాజుకు ఫోన్ ద్వారా తెలియజేయగా తక్షణమే స్పందించిన సమ్మన్న తమ ఫౌండేషన్ సభ్యులతో కలిసి మంగళవారం మృతుడి కుటుం బానికి 50 కిలోల బియ్యం అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సగర సంఘం అధ్యక్షుడు దేవునూరి శ్రీనివాస్ సగర, శ్రీరాములపేట గ్రామ అధ్య క్షుడు దేవునూరి రాజేందర్ సగర, మల్లారెడ్డిపల్లి గ్రామ మాజీ సర్పంచ్ మేకల ఎల్లారెడ్డి, అమ్మ ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి ముద్దసాని శ్రీనివాస్, వీణవంక మండల ఆర్యవైశ్య మహాసభ ఉపాధ్యక్షుడు పల్లెర్ల కిరణ్ గుప్తా, సభ్యులు గంధం లక్ష్మణ్, వేణు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## శ్రీ రామాంజనేయ దేవాలయానికి ఉత్సవ విగ్రహాలు అందజేత

**సూర్య, వీణవంక**



వీణవంక మండలం మల్లారెడ్డిపల్లి గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ రామాంజనేయ దేవాలయంలో ప్రతి యేటా శ్రీరామనవమికి కళ్యాణ మహొత్సవం జరుపుటకు గాను శ్రీరాముడు, సీత, లక్ష్మణ, ఆంజనేయ ఉత్సవ విగ్రహాలను మల్లారెడ్డిపల్లి గ్రామానికి చెందిన కళ్లెపు వీరారెడ్డి - కాంతమ్మ దంపతులు వారి కుమారుడు, కోడలు కళ్లెపు సంపత్ రెడ్డి - స్వర్ణలత (ఆంధ్రజ్యోతి దినపత్రిక కరీంనగర్ బ్రాంచ్ మేనేజర్) మల్లారెడ్డిపల్లి గ్రామ మాజీ సర్పంచ్ మేకల ఎల్లారెడ్డి కి మంగళవారం అందజేశారు. ఈ సందర్భంగా కరీంనగర్ జిల్లా ఆంధ్ర జ్యోతి దినపత్రిక బ్రాంచ్ మేనేజర్ సంపత్ రెడ్డి మాట్లాడుతూ భగవంతుడు మాకు ఈ అవకాశాన్ని కల్పించడం మా పూర్వజన్మ సుకృతంగా భావిస్తూ ఈ మహత్తర కార్యక్రమానికి ప్రతి ఒక్కరూ వారి సహాయ, సహకారాలు అందించాలని కోరారు. ఈ కార్యక్ర మంలో మల్లారెడ్డిపల్లి గ్రామ మాజీ సర్పంచులు మేకల శ్రీనివాస్ రెడ్డి, మేకల ఎల్లారెడ్డి, అమ్మ ఫౌండేషన్ మల్లారెడ్డిపల్లి వ్యవస్థాపక అధ్యక్షులు గోనెల సమ్మన్న ముదిరాజ్, ప్రధాన కార్యదర్శి ముద్దసాని శ్రీనివాస్, వీణ వంక మండల ఆర్యవైశ్య మహాసభ ఉపాధ్యక్షులు పల్లెర్ల కిరణ్ గుప్తా, గుమ్మడి సంపత్, కాంగ్రెస్ పార్టీ మల్లారెడ్డిపల్లి గ్రామ శాఖ అధ్యక్షులు నిమ్మల సమ్మయ్య ముదిరాజ్, గంధం సుమన్, బండారి అనిల్, గ్రామస్తులు పాల్గొన్నారు.

## క్రమశిక్షణతో చదివి ఉన్నత స్థానాల్లో ఉండాలి

**- సీఐ నిరంజన్ రెడ్డి**

**సూర్య మెట్‌పల్లి**



విద్యార్థులు క్రమశిక్షణతో చదివి ఉన్నత స్థానాల్లో ఉండాలని మెట్‌పల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ నిరంజన్ రెడ్డి అన్నారు. సోమవారం పట్టణంలోని అక్షర హైస్కూల్ లో భారత్ స్కౌట్స్ గైడెన్స్ ప్రారంభోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించా రు. ఈ కార్యక్రమానికి సీ ఐ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి సమాజంలో విద్యార్థులు నీతి నిజాయితీ తో విలువలతో కూడిన విద్యను అభ్యసించి ఉన్నత స్థానాల్లో ఉండాలని అన్నారు. తల్లిదండ్రులను గురువులను గౌరవించాలని బాల్యం నుండి మంచి అలవాట్లను అలవార్చుకోవాలని సూచించారు. ఎంఈఓ చంద్రశేఖర్ రావు మాట్లాడుతూ భారత్ స్కౌట్స్ గైడెన్స్ ప్రారంభించడం సంతోషదా యకం అని విద్యార్థులు అవకాశాన్ని ఉపయోగించుకొని దేశ సేవలో భాగస్వాములు కావాలని ఆకాంక్షించారు. డివిజన్ స్థాయిలో మొదటి సారిగా అక్షర హైస్కూల్ లో స్కౌట్స్ అండ్ గైడెన్స్ ప్రారంభించడం సంతో షంగా ఉందని ఈ అవకాశాన్ని ప్రతి విద్యార్థి ఉపయోగించుకోవాలని స్కౌట్స్ లో సభ్యులుగా చేరాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై కిరణ్ కుమార్, జిల్లా స్కౌట్ అధికారులు మధుసూదన్, వినోద్ తల్లిదం డ్రులు, విద్యార్థిని విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## నిందితునికి శిక్ష పడడం సంతోషదాయకం

**- ఐఎంఏ అధ్యక్షుడు డాక్టర్ గంగాసాగర్**

**సూర్య మెట్‌పల్లి**



కలకత్తాలో వైద్యురాలిపై అత్యా చారం చేసి హత్య చేసిన నింది తునికి న్యాయస్థానం జీవిత ఖైదు శిక్ష విధించడం హర్షించదగ్గ విషయమని ఐఎంఏ అధ్యక్షుడు డాక్టర్ గంగాసాగర్ అన్నారు. సోమవారం పట్టణంలో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కేసులో మరి కొంతమంది నిందితులుగా ఉన్నారని వారికి కూడా శిక్షపడేలా చర్యలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో జనరల్ సెక్రెటరీ డాక్టర్ పి రవి, ట్రెజరర్ నిర్మల్ రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ అమరేశ్వర్,సంయుక్త కార్యదర్శి రమేష్ రెడ్డి, ఐఎంఏ మహిళ ప్రతినిధి డాక్టర్ రాజ్యలక్ష్మి, స్టేట్ కౌన్సిల్ మెంబర్ జాకబ్ కిరణ్ కుమార్, సెంట్రల్ కౌన్సిల్ నెంబర్ డాక్టర్ త్రిలోక్ కుమార్, ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ డాక్టర్ రాజేశ్వర్, డాక్టర్ సాయి కృష్ణ,డాక్టర్ సాగర్ పటేల్, డాక్టర్ సదానందం,ఇండియన్ మెడికల్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## అర్హులందరికీ కొత్త రేషన్ కార్డులు

**- జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్**

**సూర్య-కోరుట్ల**



అర్హులందరికీ రేషన్ కార్డులను ప్రభుత్వం అందజేయనున్నదని జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ తెలిపారు మంగళవారం పట్టణంలో జరుగు తున్న ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా అయవార్డులను సందర్శిం చారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రజ పాలన కార్యక్రమములో భాగముగా ఇందిరమ్మ ఇళ్లు, కొత్త రేషన్ కార్డులు,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా,రైతు భరోసా కార్య క్రమాలపై వార్డు సభలు నిర్వహించుటకు అదేశించగ పట్టములో షెడ్యూల్ ప్రకారం వార్డు సభలు నిర్వహించడం జరిగినవి సభలలో ఇందిరమ్మ ఇళ్ల జాబితా,ప్రజాపాలన కొత్త రేషన్ కార్డుల జాబితాలు వార్డు ప్రజలకు చదివి వినిపించారు. ఇట్టి వార్డు సభలకు ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ పాల్గొ న్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ దరఖాస్తు చేసుకొనివారు ఆందోళన చెందకుండా ఇంకా ఎవరైన అర్హులు ఉన్నట్లయితే వారు వార్డు సభలలో పైన తెలిపిన పథకాల క్రింద దరఖాస్తులు చేసుకోవాలనీ తెలి పారు. పట్టణ ప్రజలు ఇట్టి అవకాశాన్ని వినియోగించుకోవలని తెలిపారు. ఇట్టి కార్యక్రమములో ఆర్డిఓ జీవాకర్, మున్సిపల్ కమిషనర్ బట్టు తిరుపతి, కౌన్సిలర్లు, మున్సిపల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## క్రీడలతో మానసిక ఉల్లాసం

**సూర్య, కోరుట్ల టౌన్**






క్రీడలతో శారీరక పట్టుత్వంతో పాటు మానసిక ఉల్లాసము కూడా కలుగుతుందని శ్రీ నారాయణ స్కూల్ ప్రిన్సిపాల్ జ్యోతిర్మయి అన్నారు. నారాయణ పాఠశాలలో స్పోర్ట్స్,గేమ్స్ మంగళవారం నిర్వహిం చారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులు విద్యతో పాటు ఆటల్లో కూడా రాణించాలని,ఆటలలో గెలుపోటములు సహజమని,క్రీడలతో ఆత్మ స్థైర్యం పెరుగుతుందన్నారు.

## ఎమ్మెల్సీకి రాయికల్ మండల యువకుల వినతి పత్రం

**సూర్య,రాయికల్**



రాయికల్ మండలం దావనపల్లి, కట్కాపూర్ గ్రామాల రైతులం దాదాపు 3,000 ఎకరాలలో వరి పంట సాగుతూ రైతులం జీవనాధారం పొందుతున్నామని మా పంటలకు సరిపడా నీటి విడుదల చేయుటకు తమ చొరవ తీసుకొని మా పంటలను రక్షించి రైతులను ఆదుకోవాలని కట్కాపూర్ ధావన్ పల్లి రైతులు ఎమ్మెల్సీ జీవన్ రెడ్డిని కోరారు.దీంతో సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి అధికారులతో ఫోన్‌లో మాట్లాడి సమస్య పరిష్కరించాలని సూచించారు.

## అర్హులందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు

**సూర్య,రాయికల్**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతి ష్టాత్మకంగా ప్రవేశపెట్టిన రైతు భరోసా,ఇందిరమ్మ ఇండ్లు,నూతన రేషన్ కార్డులు,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలలో గుర్తించిన లబ్ధిదారులకు సంక్షేమ పథకాల అమలు చేయడం జరుగుతుందని అధికారులు పేర్కొన్నారు. ఈ కార్యక్ర మంలో భాగంగా షెడ్యూలు ప్రకారం గ్రామాలలో గ్రామ ప్రత్యేక అధికారి అధ్యక్షతన గ్రామసభలను నిర్వహించి ఆమోదం తీసుకోవడం జరిగిం ది.రాయికల్ మండలం లో చేర్ల కొండాపూర్, ఉప్పుమడుగు, వస్తాపుర్, ఒడ్డెర కాలనీ,మంత్యనాయక్ తండా, తట్లవాయి,కైరిగుడెం,శ్రీరామ్ నగర్ గ్రామాలలో గ్రామ సభలు నిర్వహించడం జరిగింది.ఇట్టి గ్రామ సభలకు మండల ప్రత్యేక అధికారి డి.సి.ఓ మనోజ్ కుమార్, తహసిల్దర్ అబ్దుల్ కయ్యుం, మండల పరిషత్ అధికారి సుష్మా, వివిధ శాఖల మండల అధికారులు,పంచాయితీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## రఘుపాల్ రెడ్డికి ఘన సన్మానం

**సూర్య, వీణవంక**



వీణవంక మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా ఎన్నికైనా ఎక్కటి రఘు పాల్ రెడ్డిని వీణవంక మండల చల్లూరు గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు మంగళవారం మర్యాద పూర్వకంగా కలిసి శాలువా కప్పి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమం లో చల్లూరు కాంగ్రెస్ పార్టీ నాయకులు, అభిమానులు పాల్గొన్నారు.

# అప్రమత్తతోనే సైబర్ మోసాలకు అడ్డుకట్ట వేయవచ్చు

**- కరీంనగర్ సైబర్ క్రైమ్ డి.ఎస్.పి నరసింహారెడ్డి**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

తక్కువ పెట్టుబడితో అధిక లాభాలు పొందవచ్చని, విలాసవంతమైన వస్తువులు ఇస్తామని, ఫ్లాట్లు రిజిస్ట్రేషన్ చేస్తామని,విదేశీ యాత్రలకు పంపుతామని ఆశ పెడుతూ నిలువున ముంచే గొలుసు కట్టు మోసాల విషయంలో జాగ్రత్తగా ఉండాలని సైబర్ క్రైమ్ పోలీస్ అధికారులు సూచనలు జారీ చేశారు..దేశవ్యాప్తంగా జరుగుతున్న పిరమిడ్ మోసాలతో పాటు, మల్టీ లెవెల్ మార్కెటింగ్ పథకాల విషయంలో ప్రజలు నిరంతరం జాగ్రత్తగా ఉండాలని, తక్కువ పెట్టుబడి తో అధిక లాభాలు పొందవచ్చని చెబుతున్న కంపెనీలను నమ్మడంతోపాటు సభ్యత్వాలను స్వీకరించి వారు మరికొంతమందిని సభ్యులుగా చేర్పిస్తే బోనస్ పాయింట్లు వస్తాయని ఆశ చూపిస్తూ, అధిక మొత్తంలో డబ్బులు తిరిగి వస్తాయని నమ్మించి ప్రజలను మభ్యపెడుతూ క్రొత్త కొత్త ఆలోచనలతో సైబర్ నేరగాళ్లు మార్కెట్లోకి వస్తున్నారు. ప్రజలను మోసం చేయాలనే ఆలోచనతో వస్తున్నటువంటి ఇలాంటి మార్కెటింగ్ ఆలోచనల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి. క్రిప్టో కరెన్సీ అమ్మడం ద్వారా లాభాలు పొందవచ్చని, వ్యవసాయ ఉత్పత్తులు,దుస్తులు, వాహనాల అమ్మకాలు చేయడం వల్ల లాభాలు రావడంతో పాటు రివార్డ్ పాయింట్స్ వస్తాయని ఆన్లైన్ గేమ్స్ అప్లికేషన్ లింక్ మరొకరికి పంపివ్వడం వల్ల రివార్డ్ పాయింట్స్ వస్తాయని, గిఫ్ట్ స్కాం, గృహోపకరణాలు, ఔషధాల తదితరాలకు సంబంధించిన అమ్మకాలలో సభ్యులుగా చేరితే ప్రతిరోజు కమిషన్ రావడంతో పాటు కొత్తవారు మీ తరఫున చేరితే రెట్టింపు లాభాలు వస్తాయంటూ ప్రచారం చేస్తున్న భోగస్ సంస్థలు ప్రచారం చేస్తున్నాయని,అలాంటి ప్రచారాలను నమ్మవద్దని పోలీసువారి సూచన.. మల్టీ లెవెల్ మార్కెటింగ్ పేరుతో ఒకరిని చేరితే మరొకరికి రివార్డ్ పాయింట్స్ వస్తాయని,మీటింగ్లకు రండి - సమావేశాలు పెట్టండి రివార్డ్ పాయింట్స్ గెలుచుకోండి అని చేస్తున్న అసత్య ప్రకటనలను నమ్మకండి.ఆ తర్వాత బాధపడకండి.చివరికి కొన్ని సందర్భాల్లో మీకు తెలియకుండానే మీరే నేరస్తులు కావలసి వస్తుంది. మీ ప్రాంతంలో మీకు తెలిసిన ప్రదేశాల్లో ఎవరైనా ఇలాంటి మల్టీ లెవెల్ మార్కెటింగ్ బిజినెస్ లు చేస్తున్న లేదంటే అలాంటి ప్రకటనలు వచ్చిన మీ దగ్గరలో ఉన్నటువంటి పోలీస్ స్టేషన్ లో లేదా సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్ నెంబర్ 1930 లో ఫిర్యాదు చేయాలి.

**అప్రమత్తంగా ఎలా ఉండాలి**

- మీయొక్క వ్యక్తిగత సమాచారాన్ని బ్యాంకు ఖాతాల వివరాలను ఎవరితోనూ పంచుకోవద్దు.
- మొబైల్ ఫోన్ లోకి వస్తున్నటువంటి అనుమానాస్పద లింక్ లను క్లిక్ చేయకండి.
- మీకు తెలియనటువంటి, గుర్తించినటువంటి వాట్సాప్ లేదా టెలిగ్రామ్ లాంటి సోషల్ మీడియా గ్రూపులలో ఎట్టి పరిస్థితుల్లో కూడా చేరకండి.
- మీ పేరుపై ఉన్నటువంటి బ్యాంక్ అకౌంట్ లను ఇతరులకు ఇవ్వకండి.
- పూర్తి వివరాలు తెలవకుండానే ఎవరికి డబ్బులు పంపివ్వద్దు. ఇలా పంపిన సొమ్మును అవతలి వ్యక్తి దేశద్రోహ పనులకు వాడే ప్రమాదం ఉంది.
- సైబర్ నేరాల పట్ల కుటుంబ సభ్యులకు స్నేహితులకు బంధువులను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తూ ఉండండి.
- మల్టీ లెవల్ మార్కెటింగ్ లో ఒకరి ద్వారా మరొకరు చేరుతుంటారు రివార్డ్ పాయింట్లు వస్తాయని, అధిక లాభాలు వస్తాయని చెప్పే బోగస్ కంపెనీల మాటలు నమ్మవద్దు.
- మల్టీ లెవెల్ మార్కెటింగ్ వారు నిర్వహించే సభలో సమావేశాలకు వెళ్ళవద్దు.
- బోగస్ కంపెనీలు చేస్తున్నటువంటి ప్రకటనలకు ఆకర్షితులై గుడ్డిగా నమ్మి వివరాల సమర్పించకండి.
- కష్టపడకుండా ఏదీ సాధించలేమని కష్టపడకుండానే లగ్జరీకార్లు, భూములు, ఫ్లాట్లు, టూర్లు అత్యధిక లాభాలు అధిక డబ్బు సంపాదించవచ్చని చేస్తున్న ప్రకటనలు మిమ్మల్ని మోసం చేయడానికి అని గుర్తించుకోండి.
- మల్టీ లెవెలింగ్ మార్కెటింగ్ చేస్తున్నటువంటి ముఖ్య సూత్రధారులు విదేశాలలో ఉంటూ ఇలాంటి మోసాలకు పాల్పడుతున్నారని ఆ తర్వాత మీరు నేరస్తులుగా జైలుకు వెళ్లాల్సి వస్తుందని సైబర్ నేరాల పట్ల ప్రతి ఒక్కరు అవగాహనతో ఉండాలని కరీంనగర్ సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్ డి.ఎస్.పి నరసింహారెడ్డి తెలిపారు.

# అర్హులైన వారందరికీ సంక్షేమ పథకాలు

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**

అర్హులైన వారందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతాయని,నాలుగు నూతన పథకాల లబ్ధిదారుల జాబితా పై అభ్యంతరాలు ఉంటే తెలియజేయాలని కాల్వ శ్రీరాంపూర్ మండల స్పెషల్ ఆఫీసర్ జిల్లా సహకార సంఘ అధికారి శ్రీ మాల అన్నారు. మంగళవారం కాల్వ శ్రీరాంపుర్ మండలంలోని ఆరెపల్లి, తారుపల్లి, పెగడపల్లి, పందిళ్ళ, ఆశన్న పల్లి ,కిష్టంపేట, ఇదిలాపూర్,కూనారం, గ్రామాల్లో ఈనెల 26న ప్రభుత్వం ప్రవేశపెట్టబోయే నాలుగు పథకాలపై గ్రామాల్లో ప్రజాపాలన గ్రామసభలు నిర్వహించారు. ఈ గ్రామ సభల్లో మండల స్పెషల్ ఆఫీసర్ శ్రీ మాల, ఇరిగేషన్ డిఈ రవి, తాహసిల్దార్ ఎండి వకీల్, ఎంపీడీవో కలకోటి రామ్మోహన్ చారి, మాజీ ఎంపీపీ గోపాగోని సారయ్య గౌడ్‌తో పాటు పలువురు అధికా



రులు,ప్రజాప్రతినిధులు గ్రామాల్లో గ్రామ సభల్లో పాల్గొన్నారు. నాలుగు పథకాల లబ్ధిదారుల పేర్లను సభలో చదివి వినిపించగా అర్హులైన వారు కాకుండా అనర్హుల పేర్లు ఉండడంతో అధికారులను నిలదీశారు. పేర్లు రాని లబ్ధిదారులు గ్రామపంచాయతీ లో మళ్ళీ దరఖాస్తులు చేసుకున్నారు.ఈ సందర్భంగా శ్రీరాంపూర్ మండల స్పెషల్ ఆఫీసర్ శ్రీ మాల మాట్లాడుతూ ప్రభుత్వం ఈ నెల 26 న నూతనంగా అమలు చేయబోతున్న నాలుగు సంక్షేమ పథకాలపై అర్హులైన లబ్ధిదారులను పారదర్శకంగా ఎంపిక చేయడం జరిగిందన్నారు. రేషన్ కార్డు, ఇందిరమ్మ ఇల్లు, రాని లబ్ధిదారులు మళ్లీ గ్రామపంచాయతీలో అప్లై చేసుకోవాలన్నారు. వ్యవసాయానికి యోగ్యంకానీ భూములకు రైతు భరోసా అందించడం లేదన్నారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా మార్గదర్శకల ప్రకారం లబ్ధిదారులను ఎంపిక చేసి గ్రామాల్లో లిస్టు విడుదల చేశామన్నారు. నాలుగు పథకాలపై జాబితాలో పేర్లు లేని అర్హులైన లబ్ధిదారులు గ్రామపంచాయతీలో మళ్లీ దరఖాస్తు చేసుకోవాలని వారు సూచించారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి నాగార్జున. ఎస్సై వెంకటేష్, ఎంపీఓ కిరణ్ యాదవ్. డిప్యూటీ తాహసిల్దార్ గర్రెపల్లి శంకర్, ఏపీవో మంజుల, ఏపీఎం కనకయ్య,ఆయా శాఖల అధికారులు, నాయకులు, మహిళలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయస్థాయి క్రీడాకారులను అభినందించిన ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ అడ్లూరి

**సూర్య ధర్మారం**

ధర్మారం మండల కేంద్రంలోని తెలంగాణ ఆదర్శ పాఠశాల.కళాశాలకు చెందిన పలువురు విద్యా ర్థులు జాతీయ రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన సందర్భంగా మంగళవారం రోజున ధర్మపురి ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పాఠశాలను సందర్శించి జాతీయస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులను సన్మానించి అభినందిం చారు.ఈ సందర్భంగా అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైన టీ. మనోజ్ఞ ఫుట్ బాల్ క్రీడలో జమ్ము కాశ్మీర్లో జరిగిన జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొనడం జరిగిందని,బి.సింధు ప్రియా వాలీబాల్ క్రీడలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం విజయవాడలో జరిగిన జాతీయ స్థాయిలో పాల్గొనడం జరిగిందని, భీ.వైష్ణవి సాఫ్ట్ బాల్ SGF అండర్ 19 మహా రాష్ట్ర



ఔరంగాబాద్ లో జరిగే జాతీయస్థాయి పోటీల్లో పాల్గొంనడం జరుగుతుందని అదేవిధం గా ఓ. సౌజ్ఞ శ్రీ గుజరాత్ రాష్ట్రంలో జరిగిన జాతీయ అథ్లెటిక్స్ పోటీల్లో పాల్గొనడం జరిగిం దని,ఏ రంజిత్ కుమార్ బీహార్ రాష్ట్రంలో జరిగి న జాతీయస్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో పాల్గొనడం జరిగిందని,బి.అశ్రిత గుజరాత్ రాష్ట్రంలో జరిగిన జాతీయస్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో పాల్గొనడం జరిగిందని ఇంకా పాఠశాలలో రాష్ట్రస్థాయి పోటీ ల్లో పాల్గొన్న విద్యార్థులందరిని అభినందిస్తున్నా మని, ఈ సందర్భంగా 24 నుంచి 27 వరకు మహారాష్ట్రలో జరిగే జాతీయస్థాయి అండర్ 19 SGF పోటీల్లో పాల్గొననున్న బి.వైష్ణవికి ప్రయా ణ ఖర్చుల నిమిత్తం పదివేల రూపాయలు ఇవ్వ డం జరుగుతుందని,అదేవిధంగా పాఠశాలకు సంబంధించిన కంప్యూటర్ ల్యాబ్ కోసము నా ఒక నెల జీతాన్ని చెక్కు రూపంలో ప్రిన్సిపాల్‌కి అందజేస్తామని,అదే విధంగా పాఠశాలకు క్రీడా ప్రాంగణాన్ని,పాఠశాల ఆవరణలో జిమ్ము,ఏర్పాటు చేసి,ఇంకా ఏమైనా సమస్యలు ఉన్న వాటిని పరిష్కరిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సి పాల్ ఈరవేణి రాజ్ కుమార్, ఉపాధ్యాయునీ, ఉపాధ్యాయులు,వ్యాయామ ఉపాధ్యాయులు బైకని కొమురయ్య మేకల సంజీవరావు,తల్లిదండ్రులు, విద్యార్థులు, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# యంత్రాలను పూర్తి స్థాయిలో వినియోగించుకొని ఉత్పత్తి చేయాలి

**- డైరెక్టర్ (ఈఅండ్ఎం) డి.సత్యనారాయణ రావు**

**సూర్య, సెంటినరీ కాలనీ**



యంత్రాలను పూర్తి స్థాయిలో వినియోగించు కొని బొగ్గు ఉత్పత్తి చేయాలని డైరెక్టర్ (ఈఅండ్ఎం) డి.సత్యనారాయణ రావు అన్నారు. ఆర్జీ-3 డివిజన్ ఓసీపీ-1,2 ప్రాజెక్ట్ లో డైరెక్టర్ డి.సత్యనారాయణ రావు పర్యటించారు. డైరెక్టర్ డి.సత్యనారాయణ రావును జీఎం నరేంద్ర సుధాకరరావు సాదరంగా ఆహ్వానించి మొక్కను బహుకరించి శాలువాతో సత్కరించారు. వ్యూ పాయింట్‌ల నుండి ప్రాజెక్ట్ లను సందర్శించారు. అనంతరం కొత్తగా ప్రారంభం కానున్న రామగుండం కోల్ మైన్, ఓసీపీ-1 ఎక్స్ ప్యాన్షన్ కొరకు ప్రతిపాదనలు, సర్వే చేసిన ఏరియాని మ్యాప్ ద్వారా పరిశీలించారు. ఓసీపీ-1 ప్రాజెక్ట్ ప్రొడక్షన్ స్థితి గతులను, నిర్దేశించిన లక్ష్యాలను సాధించడంలో తీసుకోవలసిన చర్యలు, యంత్రాల వినియోగం మరియు వాటి పనితీరు మొదలగు అంశాలపై చర్చించి తగు సూచనలు, సలహాలు ఇచ్చారు. గనికి నిర్దేశించిన ఉత్పత్తి మరియు రవాణా లక్ష్యాలను సాధించడానికి తగిన చర్యలను చేపట్టాలని సూచించారు. నిర్దేశించిన ఉత్పత్తి లక్ష్య సాధనలో భాగంగా యంత్రాల వినియోగంతో పాటు రూపొందించిన ఇతర ప్రణాళికలు, తీసుకుంటున్న భద్రతా చర్యల గురించి రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు డైరెక్టర్ కు వివరించారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఇంజనీర్ వైవి శేఖర బాబు, ఎస్వోటు జిఎం గుంజపడుగు రఘుపతి, ప్రాజెక్ట్ ఇంజనీర్ ఉదయ్ భాస్కర్, ప్రాజెక్ట్ ఆఫీసర్ సి.హెచ్. వెంకటరమణ, సిహెచ్‌పి డిజిఎం(ఈ & ఎం) కాశీ విశ్వేశ్వర రావు, ప్రాజెక్ట్ ఇంజనీర్ చంద్ర శేఖర్, ఇంచార్జీ మేనేజర్ పి. శ్రీనివాసరావు, కె.వి.రామారావు, సర్వే ఆఫీసర్ యానాది శెట్టి, ఎస్టేట్స్ అధికారి కె.ఐలయ్య, అడిషనల్ మేనేజర్ కోల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## అతివేగం ప్రమాదకరం

**- డ్రైవర్లు బాధ్యతగా మెలగాలి**

**- హుజురాబాద్ ఎంవిఐ కంచి వేణు**

**సూర్య, హుజురాబాద్**




వాహనాలను అతివేగంగా నడపరాదని, అది ప్రమాదకరమని, డ్రైవర్లు బాధ్యతగా మెలగాలని హుజురాబాద్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ కంచి వేణు అన్నారు. మంగళవారం హుజురాబాద్ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల సందర్భంగా పట్టణంలో గల ప్రైవేట్ పాఠశాల స్కూల్ బస్సులను ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వాహనాల ఫిట్ నెస్, ఫస్ట్ ఎయిడ్ బాక్స్, ధ్రువపత్రాలను ఆయన పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ డ్రైవర్ ఒక వ్యక్తిగత అనుభవం కాకుండా సామాజిక బాధ్యతగా వాహనం నడిపే వారందరూగా గుర్తించబడాలని, రహదారి భద్రత నియమాలను సక్రమంగా పాటించడమే రహదారి ప్రమాదాల నివారణకు ముఖ్యమైన మార్గం అని అన్నారు. డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా మోటార్ వాహనాలు నడపడం, సెల్ ఫోన్ తో మాట్లాడుతూ నడపకూడదని అన్నారు. రాత్రి సమయంలో ఎదురుగా వాహనములు వచ్చినప్పుడు హెడ్ లైట్ డిమ్ చేయాలని, ఇరుకు వంతెన వద్ద ట్రాఫిక్ ను గమనించి సహనముతో దాటాలని అన్నారు. రోడ్డు నియమ, నిబంధనలు డ్రైవర్లతో పాటు పాదచారులు కూడా పాటించాలన్నారు. పరిమితిని మించి విద్యార్థులను బస్సుల్లో అనుమతించరాదని, బస్సు సరైన కండిషన్ లో ఉన్నప్పుడు మాత్రమే దాన్ని విద్యార్థులకు ప్రయాణానికి ఉపయోగించాలని, మంచి నైపుణ్యం గల డ్రైవర్‌ను మాత్రమే స్కూల్ బస్సు నడపడానికి విధుల్లోకి తీసుకోవాలని పాఠశాల యాజమాన్యలకు సూచించారు. పాఠశాల బస్సులకు పసుపు రంగు ఉండటం వల్ల సులభంగా గుర్తించవచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో ట్రస్మా అధ్యక్షులు వెంకటేశ్వర్లు, వెంకన్న, రాజ్ కుమార్, కోటేశ్వర్, పి. సతీష్, కానిస్టేబుల్ నాగరాజు, హోంగార్డ్ గుర్రం శ్రీకాంత్ గౌడ్, డ్రైవర్లు, క్లీనర్లు పాల్గొన్నారు.

## షన్ కార్డుల జారి, ఇందిరమ్మ ఇండ్ల కేటాయింపు నిరంతర ప్రక్రియ

**- కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**

**సూర్య తంగళ్లపల్లి**

తంగళ్ళపల్లి మండలం గండి లచ్చపేట గ్రామంలో నిర్వహించిన గ్రామ సభకు హాజరైన కలెక్టర్ సందీప్ కుమార్ ఝా.

# గత ప్రభుత్వ దోపిడీని ఎండగడుతున్నాం

## - మండల కాంగ్రెస్ అధ్యక్షుడు జె ప్రవీణ్ కుమార్

**సూర్య తంగళ్లపల్లి**



తంగళ్ళపల్లి మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మండల అధ్యక్షుడు జె ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ కేకే,ఆది ఆధ్వర్యంలో ప్రజాపాలన జరుగుతుందని, దేశాయిపల్లిలో ప్రజాధనాన్ని దోపిడీ చేశారు,150 ఎకరాలలో పట్టాలు పొంది చెట్లు పుట్టలకు రైతుబంధు పొందారు. అసలైన అర్హులకు భూములు ఇచ్చి అక్రమంగా రైతుబంధు పొందిన వారిని శిక్షించాలి, బిఆర్ఎస్ నాయకులు పదేళ్ల కాలంలో రైతుబంధు కొరకు ప్రభుత్వ భూములను పట్టాలు చేసుకున్నారు.నిజమైన రైతులకు అన్యాయం జరిగింది.కేకే కేసుల కొరకు అంటూ కొంతమంది తప్పుడు రాతలు రాస్తున్నారు, పెద్దూరుకు చెందిన బాలరాజు,దేవయ్యల పై కక్షపూరితంగా కేసులు పెట్టారని ఆరోపణ చేయడం సరికాదన్నారు.వారి కులస్తులే వారిపై కలెక్టర్ కు ఫిర్యాదు చేశారని వారిలో బిఆర్ఎస్,బిజెపి నాయకులు కూడా ఉన్నారని ఇందులో కేకేకు సంబంధం ఉందనడం సిగ్గుచేటు అన్నారు.బిఆర్ఎస్ గల్లి నాయకులు తప్పుడు కూతలు కూస్తూ కేటీఆర్ కు వత్తాసు పలుకుతున్నారు.స్వయంగా ఆ పార్టీ నాయకులే తప్పు చేశామని పట్టాలు వెనక్కి ఇస్తున్నారని గుర్తు చేశారు.కాంగ్రెస్ పార్టీ,కేకే పై తప్పుడు ఆరోపణలు చేస్తే చూస్తూ ఊరుకోమని మీరు చేసిన తప్పులు,కుంభకోణాలు అన్ని బయట పెడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ వైస్ చైర్మన్ నేరెళ్ల నర్సింగం గౌడ్,లింగాల భూపతి, శ్రీకాంత్ గౌడ్,జూపల్లి రాజేశ్వరరావు, ఆరెపల్లి బాలు,మిరాల శ్రీనివాస్ యాదవ్,చెన్నవేణి ప్రశాంత్,శ్యామ్, లింగారెడ్డి పాల్గొన్నారు.

# ఎక్లాస్ పూర్ ప్రభుత్వ హైస్కూల్లో సైన్స్ ల్యాబ్ ప్రారంభం

**సూర్య మంథని రూరల్**



మంథని మండలంలోని ఏక్లాస్ పూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సైన్స్ ల్యాబ్ ను మంగళవారం జిల్లా విద్యాధికారి రమాదేవి, శ్రీ సీతారామ వ్యవస్థాపక అధ్యక్షులు గట్టు నారాయణలు ప్రారంభించారు. శ్రీ సీతారామ సేవా సదన్ మంథని సహకారంతో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఎక్లా పూర్ నందు ప్రారంభించబడిన సైన్స్ ల్యాబ్ కొరకు సీతారామ సేవా సదన్ మంథని 2 లక్షల రూపాయలతో ఏర్పాటు చేశారు.జిల్లా విద్యాధికారి డి మాధవి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో ప్రభుత్వం అన్ని వసతులు కల్పిస్తుందని,గవర్నమెంట్ పాఠశాలలో చదువుకున్నటువంటి విద్యార్థులు గొప్ప,గొప్ప వాళ్ళు అయినారన్నారు. మీరు అందరు కూడా సేవాసదన్ వారు చేస్తున్నటువంటి ఈ మంచి కార్యక్రమాన్ని ఉపయోగించుకొని సృజనాత్మకతను పెంపొందించుకుంటూ పిల్లల్లో దాగి ఉన్నటువంటి అభిరుచులను ఆచరణాత్మకంగా ఉపయోగిస్తూ, అనుభవాల ద్వారా నేర్చుకోవాలన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన శ్రీ సీతారామ సేవా సదన్ వ్యవస్థాపక అధ్యక్షులు గట్టు నారాయణ గురుజి మాట్లాడుతూ విద్యార్థులందరూ,పాజిటివ్ దృక్పథంతో చదివి మంచి స్థానంలో ఉండి ప్రజలకు సేవ చేసి మంచి కీర్తిని గడించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి. జ్యోతి,సీతారామ సేవా సదన్ ఉపాధ్యక్షులు హరీష్ , సీతారామ సేవ సదన్ కార్యదర్శులు దుద్దుల గణపతి,మండల విద్యాధికారి శ్లక్ష్మీ,జిల్లా సైన్స్ అధికారి రవినంద,ఏప పిసిచైర్మన్ స్వరూప,స్కూల్ కాంప్లెక్స్ హెచ్ఎం సురేష్ ,బోనాల రవీందర్,శ్రీ సీతారామ సేవా సదన్ సిబ్బంది మరియు పాఠశాల ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

# సొసైటీ ఏర్పాటు కోసం

# తుంగూరు గ్రామ రైతుల వినతి

**సూర్య బీర్పూర్**

జగిత్యాల జిల్లా బీర్పూర్ మండలం లో తుంగూరు గ్రామాన్ని ప్రత్యేక సొసైటీగా ఏర్పాటు చేయాలని తుంగూరు గ్రామ రైతులంతా గ్రామ సభలో ఏకగ్రీవంగా తీర్మానం చేసుకొని స్పెషల్ ఆఫీసర్ దేవప్రసాద్ కి వినతిపత్రం అందించారు. మండలంలో ఇప్పటికే రెండు సొసైటీలు ఉండగా గతంలో తుంగూరు గ్రామం కూడా సొసైటీ గా ఉండేది తర్వాత రోజులలో మండలంలో కొల్వాయి, బీర్పూర్ లలో రెండు సొసైటీలు మాత్రమే ఏర్పాటు అయినాయి. జనాభా పెరుగుదలతో మండలంలోని మేజర్ గ్రామపంచ యతీ గా తుంగూరు గ్రామం ఉండగా అత్యధిక జనాభా కలిగి ఉన్న గ్రామం ఇప్పుడు రైతులంతా తమ దగ్గరలో ఉందా? మరో నాలుగు గ్రామాలను కలిపి ప్రత్యేక సొసైటీ ఏర్పాటు చేస్తే రైతులందరికీ గొప్ప మేలు చేసిన వారవుతారని ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం రైతులకు అన్ని రకాలుగా సౌకర్యంగా ఉంటుందని తుంగూరు గ్రామ రైతులు తెలుపుతున్నారు. ప్రభుత్వం జగిత్యాల జిల్లాలో నూతనంగా 10 సొసైటీల ఏర్పాటుకు ప్రతిపాదనలు ఇచ్చినరని ప్రతిపాదించిన ప్రకారం తుంగూరు గ్రామంలో చుట్టూ ఉన్న గ్రామాలను కలుపుకొని ప్రత్యేక సొసైటీగా ఏర్పటు చేయాలని మండల స్పెషల్ ఆఫీసర్ ద్వారా తమ గ్రామానికి ప్రతిపాదించిన సొసైటీని కచ్చితంగా ఏర్పాటు చేసేందుకు కలెక్టర్, ఎమ్మెల్యే , ఎమ్మెల్సీ దృష్టికి తీసుకెళ్లి సొసైటీ ఏర్పడకు ఖచ్చితమైన చర్యలు తీసుకొని కచ్చితంగా ఏర్పాటు చేయాలని గ్రామ రైతులు విజ్ఞప్తి చేశారు. తుంగూరు చుట్టూ ప్రక్క గ్రామాల రైతులు ఎన్నో రోజులుగా ఎదురు చూస్తున్న కళ సొసైటీ ఏర్పాటు అని అటువంటి సొసైటీ ఏర్పాటుకు ఇప్పుడు అవకాశం వచ్చిందని కచ్చితంగా తుంగూరులో సొసైటీ ఏర్పాటు చేయాల్సిందేనని రైతులు తెలుపుతున్నారు. సొసైటీ ఏర్పాటుకు సంబంధించి వినతిపత్రం అందించిన వారిలో తుంగూరు గ్రామ రైతులు మాజీ సర్పంచులు మాజీ ఎంపీటీసీలు, సొసైటీ డైరెక్టర్ లు తదితరులు పాల్గొన్నారు.

# వేగురుపల్లిలో రసభసగా గ్రామసభ

## - అధికారులతో వాగ్వాదానికి దిగిన ప్రజలు

## - తిరిగి మరోసారి సర్వే చేస్తామన్న అధికారులు

## - సద్దుమణిగిన ఉద్రిక్తత

**సూర్య - మానకొండూర్ :**

మానకొండూర్ మండలం వేగురుపల్లిలో నిర్వహించిన గ్రామ సభ తీవ్ర ఉద్రిక్తతకు దారితీసింది. అర్హులైన వారికి కాకుండా ఇష్టానుసారంగా ఇతరుల పేర్లు రాసినట్లు గ్రామస్తులు అధికారులతో వాగ్వాదానికి దిగారు. పేదలకు ఇవ్వకుండా భూములు ఉన్న వారికి పథకాలు ఎలా వరిస్తాయంటు ఆందోళన చేపట్టారు. గ్రామంలో మరోక సారి సర్వే చేసి కొత్త లిస్ట్ వచ్చేలా చేయాలని డిమాండ్ చేశారు. గ్రామానికి చెందిన లీడర్లు చెప్పినట్లుగా అధికారులు లిస్ట్ ను తయారు చేసినట్లు గ్రామస్థులు ఆగ్రహం వ్యక్తం చేశారు.దీంతో లిస్ట్ ను క్యాన్సల్ చేసి గ్రామంలో మరొక సారి సర్వే చేపడతామని అధికారులు చెప్పడం తో గొడవ సద్దుమణిగింది.

# తాటిపల్లి గురుకుల బాలికల కళాశాలలో వ్యాస రచన పోటీలు

**సూర్య మల్యాల..**

మల్యాల మండలం తాటిపల్లి రెసిడెన్షియల్ కళాశాలలో మంగళవారం నెహ్రూ యువ కేంద్రం ఆధ్వర్యంలోజాతీయ యువజన వార్షికోత్సవాల్లో భాగంగా విద్యార్థులకు స్వామి వివేకానంద జీవిత చరిత్ర స్వామి వివేకానంద సూక్తులు వారి యొక్క గొప్పతనంపై వ్యాస రచన పోటీలు ఎకోలేషన్ పెయింటింగ్ కాంపిటేషన్ నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డిస్టిక్ చైల్డ్ మ్యారేజ్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ భూమేష్ హాజరయ్యారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వివేకానంద స్వామి గురించి వివరించారు అనంతరం వ్యాసరచన పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారుఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ మానస ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ భూమేష్ మారం గణేష్ టీమ్ మెంబర్ లహరి ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

### రాత్రి వేళల్లో రోడ్లపై అనవసరంగా

# తిరిగే వారిపై కఠినచర్యలు

## - పట్టణ సీఐ వీరప్రసాద్

## - వ్యక్తి మృతికి కారణమైన నలుగురి రిమాండ్

**సూర్య వేములవాడ**



వ్యక్తి మృతికి కారణమైన నలుగురి నిందితులను అరెస్టు చేసి, మంగళవారం రిమాండ్ తరలించి నట్లు వేములవాడ సీఐ వీరప్రసాద్ వెల్లడించారు. ఈ సందర్భంగా సీఐ తెలిపిన వివరాల ప్రకారం వేములవాడ పట్టణంలో జనవరి 14వ తేదీ సంక్రాంతి పండుగ రోజున భగవంతు రావు నగర్ లో ఎస్కూరి రాజేందర్, దుర్గం శంకరయ్యలను మద్యం మత్తులో వేములవాడ పట్టణానికి చెందిన కోగిల నగేష్, గుగులోతు రాకేష్, ఎడెల్లి హర్షక్, వంగల మంజునాథ్ విచక్షణారహితంగా దాడి చేసినట్లు తెలిపారు. ఈ దాడిలో గాయపడ్డ ఏస్కూరి రాజేందర్ వరంగల్ ఎంజీఎం ఆస్పత్రిలో చికిత్స పొందుతూ 18వ తేదీన మృతి చెందినట్లు పేర్కొన్నారు. ఈ కేసులో నిందితులను పట్టుకొని రిమాండ్ కు తరలించడం జరిగిందన్నారు. వేములవాడ పట్టణంలో రాత్రి సమయంలో అనవసరంగా రోడ్లపై తిరిగే వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకుంటామని సిఐ వీరప్రసాద్ హెచ్చరించారు.



# ఎస్ఆర్ఆర్ అటానమస్ కళాశాల యూజీ మూడవ, ఐదవ సెమిస్టర్ ఫలితాలు విడుదల బీ

**సూర్య కొత్తపల్లి**

స్థానిక శ్రీ రాజరాజేశ్వర ప్రభుత్వ ఆర్ట్స్ సైన్స్ అటానమస్ కళాశాల యూజీ మూడవ, ఐదవ సెమిస్టర్ ఫలితాలను కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య కల్వకుంట రామకృష్ణ, కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ డాక్టర్ తిరుకోవెల శ్రీనివాస్ మరియు అధ్యాపకుల బృందంతో కలిసి విడుదల చేశారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య కల్వకుంట రామకృష్ణ మాట్లాడుతూ కళాశాలలో బీఏ, బీకాం, బీఎస్సీ లైఫ్ సైన్సెస్ బీఎస్సీ ఫిజికల్ సైన్సెస్ బీఎస్సీ హానర్స్ బీసీఏ బీబీఏ మొదలైన కోర్సులను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ డాక్టర్ తిరుకోవెల శ్రీనివాస్ మాట్లాడుతూ మూడవ సెమిస్టర్ లో 1215 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 646 మంది విద్యార్థులు అనగా 53.17 శాతం ఉత్తీర్ణత సాధించారు. అదేవిధంగా ఐదవ సెమిస్టర్లో 1197 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 768 మంది విద్యార్థులు అనగా 64.16 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు తెలియజేశారు. విద్యార్థులు %వఇఖుఎఎతీఖుఅఎష్ట్ర.ఎశీఎ% వెబ్సైట్లో తమ ఫలితాలను చూసుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య కల్వకుంట రామకృష్ణ, వైస్ ప్రిన్సిపాల్ నితిన్ పాఠక్ కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ డాక్టర్ తిరుకోవెల శ్రీనివాస్ అదనపు పరీక్షల నియంత్రణ అధికారులు శ్రీ టి కరుణాకర్ డాక్టర్ ఎం మల్లారెడ్డి టీజీసిటీఏ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ కడారు సురేందర్ రెడ్డి అకాడమిక్ సమన్వయకర్తలు శ్రీ టీ రాజయ్య, ఏ శంకరయ్య డాక్టర్ కట్ట వేణు అటానమస్ సమన్వయకర్త డాక్టర్ వంగల శ్రీనివాస్ ఐక్యూఏసి సమన్వయకర్త డాక్టర్ హర్జ్యోత్ కౌర్ మరియు స్టాఫ్ క్లబ్ సెక్రటరీ డాక్టర్ మల్లారం శ్రీనివాస్ రెడ్డి మరియు వివిధ విభాగాల అధిపతులు పాల్గొన్నారు.

# నేత కార్మికుల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

## - జిల్లా మహిళా అధ్యక్షురాలు కాముని వనిత

**సూర్య సిరిసిల్ల టౌన్**



సిరిసిల్ల నేత కార్మికుల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉంటుందని వారి సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తుందని రాజన్న సిరిసిల్ల జిల్లా కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు కాముని వనిత తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేనేత కార్మికుల సంక్షేమం కోసం స్వయం సహకార సంఘాల మహిళలకు ఇందిరా మహిళా శక్తి పథకంలో భాగంగా నేత కార్మికులకు యూనిఫామ్, చీరలకు 4 కోట్ల 24 లక్షల మీటర్ల ఆర్డర్ ను అందజేసిందని అన్నారు.ఈ ఆర్డర్ ను ఏప్రిల్ 30 తేదీ లోపు సిద్ధం కానున్నాయని తెలిపారు. నేతన్నల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉంటుందని,సిరిసిల్ల నేతన్నలకు ఆర్డర్ ఇచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు,శ్రీధర్ బాబు,పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ విప్ ఆది శీనన్న,సిరిసిల్ల నియోజకవర్గం ఇంచార్జ్ కేకే.మహేందర్ రెడ్డిలకు నేత కార్మికుల తరఫున జిల్లా మహిళా కాంగ్రెస్,పట్టణ పద్మశాలి మహిళా అధ్యక్షురాలు కాముని వనిత కృతజ్ఞతలు తెలియజేశారు.